# ఇస్లామ్ ను

## అర్థం చేసుకుందాం!



శాంతి మార్గం పబ్లికేషన్స్ ట్రస్ట్, హైదరాబాద్

https://teluguislam.net

Introducing Islam

# ఇస్లాంను అర్థం చేసుకుందాం!


రచయిత
**హుస్సైన్ ఖాలిద్ అల్ హుస్సైన్**
మరియు
**అహ్మద్ హుస్సైన్ సక్ర్**

తెలుగు అనువాదకులు
**ముహమ్మద్ అహ్మద్ అలి**
ఇస్లాం సేవకుడు, గుంటూరు



ప్రకాశకులు:
**శాంతి మార్గం పబ్లికేషన్స్ ట్రస్ట్**
అక్బర్ బాగ్, సయీదాబాద్, హైదరాబాద్ - 500 059


https://teluguislam.net

# Introducing Islam
## (Telugu)

Writers : Hussain Khalid Al Hussain &
Ahmed Hussain Sakr

Translated by : **Muhammad Ahmed Ali**
Servent of Islam, Guntur

Edited by : **S.M Rasool sharfi**

**Manzoor Ahmed Omari**

*© All Rights Reserved with Publishers*

First Edition : September 2012

Copies : 2000

**Hadya** (వెల) : **Fee Sabeelillah** (ఉచితం)

Published by : **Shanti Margam Publication Trust**
Jah Manzil, Beside Quadria Masjid
Sayeedabad Colony, Hyderabad.
**Cell : 9676144697, 7386785012**
E-mail: shantimargam@gmail.com
website: www.islamintelugu.com



## విషయ సూచిక


| | | |
|---|---|---|
| తొలిపలుకులు | | 8 |
| అంకితం | | 9 |
| ముందుమాట | | 10 |
| **అధ్యాయం-1 : ఇస్లాం ధర్మ ప్రాథమిక అంశాలు** | | 12 |
| 1 : 1. | ఇస్లాం-ముస్లింలు | 13 |
| 1 : 2. | ముస్లిములు - అరబ్బులు | 15 |
| 1 : 3. | అల్లాహ్ ఒకే ఒక్క దేవుడు | 16 |
| 1 : 4. | ముహమ్మద్ - సల్లల్లాహు అలైహి వ సల్లం | 17 |
| 1 : 5. | ఇస్లాం ధర్మ గ్రంథాలు | 18 |
| 1 : 6. | కొన్ని ధర్మ సూత్రాలు | 20 |
| 1:6:1. | ఏక దైవ భావన | 20 |
| 1:6:2. | విశ్వమానవులంతా ఒకటే | 21 |
| 1:6:3. | అల్లాహ్ పంపిన సందేశం, వివిధ సందేశహరులు ఇచ్చిన సందేశం ఒక్కటే | 21 |
| 1:6:4. | దైవదూతలు, తీర్పుదినము | 23 |
| 1:6:5. | మానవుడు జన్మతః 'పాపి'కాడు | 23 |
| 1:6:6. | ముక్తి | 24 |
| 1:6:7. | దేశము మరియు మతము | 25 |
| 1:7. | ఇస్లాం ఆచరణలు | 26 |
| 1:7:1. | విశ్వాస సాక్ష్యం | 26 |
| 1:7:2. | నమాజు | 26 |
| 1:7:3. | ఉపవాసం | 28 |


https://teluguislam.net

1:7:4. జకాత్ 29
1:7:5. హజ్ యాత్ర 29
1:8. మరికొన్ని ముఖ్య విషయములు 30
1:8:1 క్యాలెండర్ 30
1:8:2. ముస్లిముల పండుగలు 30
1:8:3. పరిశుభ్రమైన ఆహారం 31
1:8:4. ప్రార్థనా స్థలము - మస్జిద్ 32
1:8:5. సెలవు రోజు 32
1:9 ముస్లిములు 33
1:9:1. ప్రపంచవ్యాప్త ముస్లిం జనాభా 33
1:9:2. ఇస్లాం అందించిన విజ్ఞానం 34
1:10. ముస్లిమేతరులు 36

**అధ్యాయం-2 : ఇస్లామీ పదకోశం** 39

2 :1. అల్లాహ్ 41
2:2. ముహమ్మద్ (సఅసం) 41
2:3. ఇస్లాం 43
2:4. ముస్లిములు 44
2:5. దివ్య ఖుర్ఆన్ 45
2:6. హదీసు 49
2:7. సున్నత్ 50
2:8. సీరత్ 51
2:9. "ఫిక్హ్" 51
(1) ఫర్జ్ (విధిగా చేయవలసినది) 52



(2) సిఫారసు చేయబడింది-లేక సూచించబడింది 52
(3) అనుమతించబడినవి 53
(4) అసహ్యం కలుగచేసేది 53
(5) నిషేధితాలు - నిషేధించబడ్డ పనులు 54
2:10. షరీయత్ - ఇస్లామీయ శాసనాంగం 54
2:11. నబి-ప్రవక్త 55
2:12. రసూల్ - సందేశహరుడు 55
2:13. ఖలీఫా - ప్రతినిధి 56
2.14. ఇమామ్ - నాయకుడు 57
2:15. షేక్ 57
2:16. సలాహ్ - నమాజు 58
2:17. ఉపవాసం 59
2:18. జకాత్ - బీదల హక్కు 60
2:19. పవిత్రమైన 'హజ్' యాత్ర 61
2:20. జిహాద్ - సంఘర్షణ 62
2:21. ధర్మ సమ్మతమైనవి, నిషిద్ధమైనవి 64
2:22. పండుగ 65
2:23. ఇతర పండుగలు, శుభ సందర్భములు 66
1. అకీఖా 66
2. వలీమా (పెండ్లి విందు) 67
2:24. చంద్రకళల ఆధారంగా తయారుచేయబడ్డ క్యాలెండర్ 67
2:25. మస్జిద్ 68
2:26. అజాన్ (నమాజు కొరకు పిలుపు) 69
2:27. ఇఖామా 70

https://teluguislam.net

2:28. రుకూ (మోకాళ్ళమీద వంగటం) 70
2:29. సజ్దాలు (ప్రణామం చేయటం) 71
2:30. సూరా (అధ్యాయము) 71
2:31. ఆయత్ (వాక్యము) 72
2:32. హిఫ్జ్ 72
2:33. సల్లల్లాహు అలైహి వ సల్లమ్ - (స.అ.సం) 73
2:34. అలైహిస్సలామ్ - (అ) లేక (అలైహి) 73
2:35. సుబ్హానహు వతాలా .... 74
2:36. మలాయిక (దైవదూతలు) 75
2:37. జిన్నులు లేక అదృశ్య ప్రాణులు 75
2:38. షైతాన్ లేక సాతాను 75
2:39. యవ్వన దశ 76
2:40. తమీజ్ - సంస్కారం 77
2:41. నిషిద్ధ బాంధవ్యాలు 78

**అధ్యాయం-3 : ఇస్లామీయ భావ వ్యక్తీకరణ పదాలు.....** 79

3:1. అవూజుబిల్లాహి మినష్షయితా నిర్రజీమ్ .... 82
3:2. బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ ......... 82
3:3. అల్హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ 83
(స్తోత్రాలన్నీ సకల లోక ప్రభువైన అల్లాహ్‌కే)
3:4. "లా ఇలాహ ఇల్లల్లాహ్" 84
(అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యుడు లేడు)
3:5. ముహమ్మదుర్ రసూలుల్లాహ్ 84
(ముహమ్మద్-స-అల్లాహ్ యొక్క సందేశహరులు)
3:6. అల్లాహు అక్బర్ (అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు) 85





3:7. అల్లాహ్ సుబ్హానహు వ తాలా 86
(పరమ పవిత్రుడు, పరమోన్నతుడైన అల్లాహ్)
3:8. సదఖల్లాహుల్ అజీం 87
(మహోన్నతుడైన అల్లాహ్ సత్యం తెలిపాడు)
3:9. సల్లల్లాహు అలైహి వ సల్లమ్ 88
(ఆయనపై శాంతికారుణ్యాలు వర్షించు గాక)
3:9:1. అలైహిస్సలాం (ఆయనపై అల్లాహ్‌శాంతి కలుగుగాక) 88
3:10. రజియల్లాహు అన్హు 89
(అల్లాహ్ ఆయన పట్ల ప్రసన్నుడగుగాక!)
3:11. అస్సలాము అలైకుం 90
(మీపై అల్లాహ్‌శాంతి కలుగుగాక!)
3:12. వ అలైకుముస్సలామ్ 90
(మీపై కూడా శాంతికలుగు గాక!)
3:13. జజాకల్లాహు ఖైరన్ 91
(అల్లాహ్ నీకు మంచి ప్రతిఫలం ఇవ్వాలి!)
3:14. ఇన్షాఅల్లాహ్ (అల్లాహ్ తలిస్తే) 92
3:15. మాషాఅల్లాహ్ (అల్లాహ్ కోరినది) 92
3:16. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ ... 93
3:17. లా హౌలా వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్ 94
3:18. అస్తగ్ఫిరుల్లాహ్ (క్షమాపణకై అల్లాహ్‌నువేడుకుంటున్నాను) 95
3:19. బారకల్లాహ్(శుభం కలుగుగాక!) 96
3:20. ఆమీన్ (తథాస్తు) 96
3:2. అల్లా హాఫిజ్ (అల్లాహ్ నీ రక్షకుడు) 96


https://teluguislam.net

# తొలి పలుకులు

ఈనాడు ప్రపంచంలో అత్యధిక మంది ప్రజలకు ఏ విషయంలో అతి ఎక్కువగా అపోహలు ఉన్నాయి? అని అడిగితే, ఇస్లాం మరియు ముస్లింల గురించి" అని సమాధానం వస్తుంది. మరి ఆ అపోహలు, అపార్థాలు కూడా చాలా చిన్నవి. వాటిని దూరం చేయటానికి పెద్ద పెద్ద గ్రంథాలు రాయవలసిన అవసరం లేదు. వందల కొద్ది పేజీలు నింపుతూ పుస్తకాలు రాయవలసిన అవసరం లేదు. గంటల తరబడి ఉపన్యాసాలూ దంచవలసిన అవసరం లేదు. వీటికి ఒక చిన్న పని చేస్తే చాలు, ముస్లింలు తరచూ తమ సంభాషణల్లో వ్యవహరించే భావ వ్యక్తీకరణ పదాల, వాక్యాల, అర్థాన్ని, పరమార్థాన్ని కుణ్ణంగా వివరిస్తే చాలు, వారి అపోహలు, అపార్థాలు వాటంతట అవే తొలగిపోతాయి. అంతేకాదు, ఇస్లాం ధర్మ గొప్పదనం వారికి బోధపడుతుంది. అపార్థాల స్థానంలో ముస్లింల పట్ల ఇప్పుడు వారిలో సానుకూల వైఖరి పెంపొందు తుంది. ఇస్లాం ధర్మం పట్ల అభిమానమూ జనిస్తుంది.

ఆ విధంగా ముస్లింలకు - ముస్లిమేతరులకు మధ్య పరస్పర అవగాహనాపూరిత వాతావరణాన్ని ఏర్పరచటానికి, ముస్లిమేతర సోదరు లకు ఇస్లాం ధర్మ సత్యతను బోధించటానికి రూపొందించినదే ఈ చిరు పుస్తకం.

ఈ పుస్తకం రూపకల్పనలో సహాయ సహకారాల అందించిన శ్రేయోభిలాషులందరికి అల్లాహ్ ఇహపర లోకాల్లో ఉత్తమ ప్రతిఫలాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ....

**- ఎస్.ఎమ్.రసూల్ షర్ఫీ**



బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

# అంకితం

ఈ పుస్తకం అల్లాహ్ సుబ్‌హానహు వతాలా యొక్క అనుగ్రహం కొరకు, మరియు దైవప్రవక్త, చిట్టచివరి సందేశహరుడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ప్రేమ కొరకు అంకితం చేయబడింది.

## ప్రత్యేక ప్రార్థన (దుఆ)

సర్వశక్తిమంతుడవూ, సర్వోన్నతుడవూ, సకల లోకాల పాలకుడవూ, అనంత కరుణామయుడవూ అయిన ఓ అల్లాహ్ సుబ్‌హానహు వతాలా! మేము నిన్ను ప్రార్థిస్తున్నాము. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కుటుంబ సభ్యులందరిపైనా నీ అపార కరుణాకటాక్షాలు ప్రసాదించి ఆశీర్వదించు! ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి సహబీలు (అనుచరులు), ముఖ్యముగా ఖులఫాయె రాషిదూన్ (ఆదర్శ ఖలీఫాలు)గా మహోన్నతమైన బాధ్యతలు నిర్వర్తించిన వారిపై నీ అపార కరుణా కటాక్షాలు వర్షింపచేయి. మేము నిన్ను అర్థిస్తున్నాము. అల్లాహ్ యొక్క సందేశములను వ్యాపింపచేసిన అనేకమంది మహా రచయితలకు దిశానిర్దేశం చేసిన ఉలమాల (పండితుల)కు వారి తల్లిదండ్రులకు నీ అపార కృపా శ్రేయోశుభాలను అందించు! ఆమీన్!

https://teluguislam.net

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన
అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

# ముందుమాట

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ధర్మప్రచారకులకు ఇలా ఆజ్ఞాపిస్తున్నాడు:
**"నీ ప్రభువు మార్గం వైపు జనులను వివేకంతోనూ, చక్కని ఉపదేశంతోనూ పిలువు. అత్యుత్తమ రీతిలో వారితో సంభాషణ జరుపు. నిశ్చయంగా తన మార్గం నుండి తప్పిన వారెవరో నీ ప్రభువుకు బాగా తెలుసు. సన్మార్గాన ఉన్నవారెవరో కూడా ఆయనకు బాగా తెలుసు."** ***(ఖుర్‌ఆన్ - 16 : 125)***

పాఠకులకు ఇస్లాం ధర్మ ప్రాథమిక అంశాలు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిములు ఉపయోగించే కొన్ని ముఖ్యమైన పదాలు, భావవ్యక్తీకరణకు వాడే కొన్ని మాటలు - వాటి అర్థాలు క్షుణ్ణముగా తెలియచెప్పటానికి ఈ పుస్తకం వ్రాయబడింది. మరీ ముఖ్యముగా ముస్లిమేతర సోదరులకు ఇస్లాం ధర్మ విశ్వాసం, ప్రాథమిక అంశాలు, ఇస్లామీయ సాంకేతిక పదాలు - వాటి అర్థాలు తెలియపర్చటానికి ఉద్దేశించబడింది. ఇది ముస్లిమేతరులకే కాకుండా ముస్లిములకు కూడా ఎంతో ఉపకరిస్తుంది.

ఇస్లాంను పూర్తిగా ఒక పుస్తకంలో వివరించగలగటం చాలా కష్టం. పెద్ద పెద్ద పుస్తకాలు చదవటానికి సమయం దొరకనివారు చదవటానికి వీలుగా ఇస్లాంను పరిచయం చేస్తూ వ్రాసిన చిన్న పుస్తకాల అవసరం ఈనాడు ఎంతో ఉంది. ఇస్లాంను సంపూర్ణంగా అధ్యయనం చేసేందుకు ఆసక్తి ఉన్నవారికి ఇస్లాం గురించి వ్రాసిన తెలుగు భాషా పుస్తకములు చాలా ఉన్నాయి.



వాటిలో ఈ పుస్తకం ముస్లిములు-ముస్లిమేతరుల మధ్య ఒక చక్కటి అవగాహన ఏర్పర్చడానికి వారధిలాగా పనిచేసే విధంగా తీర్చిదిద్దబడింది. అది-వీరిరువురూ ఒకరినొకరు గౌరవించుకొంటూ, సక్రమమైన పద్ధతిలో తమ సంస్కృతి, తమ విశ్వాసం, తమ ధర్మాలను అర్థం చేసుకొని, తమ భావాలను, అభిప్రాయాలను పరస్పరం మార్పిడి చేసుకోవటం ద్వారానే సాధ్యమవుతుంది. ముస్లిములకు - ముస్లిమేతరులకు కనువిప్పు కలిగే విధంగా, వివరంగా, సరళంగా ఈ పుస్తకం వ్రాయబడింది. ఈ పుస్తకాన్ని మూడు భాగాలుగా విభజించడమైనది. అవి :

1. ఇస్లామ్ ధర్మ ప్రాథమిక అంశాలు (ABC of Islam)
2. ఇస్లామీయ పారిభాషిక పదాలు (Islamic Glossaries)
3. ఇస్లామీయ భావవ్యక్తీకరణ పదాలు / వాక్యములు (Islamic Expressions)

మంచి ఉద్దేశంతో మేము చేసిన ఈ చిరు ప్రయత్నాన్ని ఆమోదించమని, ఏవైనా లోటుపాట్లు, తప్పులు దొర్లి ఉంటే మమ్ములను క్షమించమని సర్వోన్నతుడు, దయామయుడైన అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నాము.

**"మా ప్రభూ! మేము మర్చిపోయినా లేక మేము పొరబడినా మమ్మల్ని నిలదీయకు."** ***(ఖుర్‌ఆన్ 2 : 286)***

**"మా ప్రభూ! మా సేవను స్వీకరించు. నీవు మాత్రమే సర్వం వినేవాడవు. సర్వం తెలిసినవాడవు."** ***(ఖుర్‌ఆన్ 2 : 127)***

**హుసైన్ ఖాలిద్ అల్ హుసైన్**
మరియు
**డాక్టర్ అహ్మద్ సక్ర్**

https://teluguislam.net

# CHAPTER- 1

# ఇస్లాం ధర్మ ప్రాథమిక అంశాలు

## (A B C 's of Islam)



## 1 : 1. ఇస్లాం - ముస్లింలు (Islam and Muslims)

ముస్లింలు విశ్వసించే ధర్మమే 'ఇస్లాం'. "సిల్మ్" మరియు "సలామ్" (ఆత్మ సమర్పణ, శాంతి) అనే రెండు మహత్తరమైన పద మూలాల నుండి ఉద్భవించిన పదమే ఇస్లాం. 'సలాం' అంటే శాంతి. ఈ పదాన్ని ముస్లింలు తరుచుగా ఎదుటి వ్యక్తిని గౌరవించటానికి, శుభా కాంక్షలు

### 'ముహమ్మదీయ మతం' అనటం సరికాదు!

ప్రపంచంలో కొన్ని ప్రాంతాలలో ఇస్లాంను "ముహమ్మదీయ మతం" అని లేక "మహమ్మదనిజం" (Mohammadanism) అనీ, ముస్లి ములను "మహమ్మదీయులు" అని లేక "ముహమ్మదన్స్" (Moham madans) అని పేర్కొంటూ ఉంటారు. కాని పైన పేర్కొన్న రెండు పేర్లు కూడా వాస్తవానికి సరియైనవి కావు. ఈ రెండూ తప్పుడు అర్థాన్ని స్ఫురింపచేసే పదాలు. ఈ పదాలు ఇస్లాం మరియు ముస్లిము లపై దురభిప్రాయాన్ని కలుగజేస్తాయి. 'ఇస్లాం' మత స్థాపకుడు ప్రవక్త ముహమ్మద్ (సఅసం) అని కొంతమంది భావిస్తారు. కాని వాస్తవంగా సర్వోన్నతుడైన, సర్వ సృష్టికర్త, విశ్వ ప్రభువూ అయిన అల్లాహ్‌యే ఇస్లాం మత స్థాపకుడు.

తెలుపటానికి వాడ్తారు. ఎందుకంటే అల్లాహ్‌కు గల అనేక అందమైన పేర్లలో "అస్సలాం" కూడా ఒకటి. "అస్సలాము అలైకుం", అంటే నీపై శాంతి కలుగుగాక అని అర్థం.

'ఇస్లాం' అంటే అర్థం – స్వచ్ఛమైన మనసుతో తనను తాను పూర్తిగా ఏకైక దేవుడైన అల్లాహ్‌కు సమర్పించుకొని, అల్లాహ్ సృష్టించిన విశ్వంలో

https://teluguislam.net

శాంతిమయంగా, సకలలోక ప్రాణులతో కలసి సహజీవనం చేస్తూ, ప్రకృతి వనరుల్ని కాపాడుతూ, విశ్వ సామ్రాజ్యంలో నివసించటం అని అర్థం.

ఈ విధంగా 'ఇస్లాం' మనిషి జీవన విధానాన్ని నిర్దేశిస్తున్నది. విశ్వంలోని ఏ ప్రాంతములోనైనా సరే, పై ఆదేశాలకు లోబడి ప్రతి

**ముస్లిములు ముహమ్మద్ (స)ను పూజించరు**

**'ఇస్లాం' అనేది ప్రవక్త ముహమ్మద్ (సఅసం) నిర్యాణం తరువాత వారి పేరు మీద ప్రారంభించబడిన ఒక మతం అని కొంతమంది అపోహ పడ్డారు. 'జుడాయిజం', 'హిందూయిజం', 'మార్క్సిజం', 'సోషలిజం', 'అరబ్బిజం', 'నేషనలిజం' లాగా ఇస్లాం కూడా ఒక 'ఇజమ్'(Ism)మే తప్ప మరొకటి కాదని పొరబడ తారు. ఏ విధంగానైతే క్రైస్తవులు యేసును విశ్వసిస్తారో, మరే విధంగా అయితే యేసును దేవునిగా, దైవకుమారునిగా ఆరాధి స్తున్నారో, అదేవిధంగా మహమ్మదీయులు వారి ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారిని ఆరాధిస్తున్నారేమో అనుకుంటారు. అందుకే ముస్లింలను "మహమ్మదీయులు" అని పిలుస్తారు. కాని ఈ మాటలన్నీ వాస్తవాలను మరుగుపర్చి, అపార్థాలు పెరగటానికి ఉద్దేశించబడి వాడబడుతున్నాయి. మహమ్మదనిజం, ముహమ్మడన్స్ లాంటి పదాలన్నీ అపోహలతో సృష్టించబడిన పదాలు. ఇస్లాంకుగాని, ముస్లింలకుగాని ఏమాత్రం తగని అర్థాలు.**

ముస్లిం శాంతి సౌభాగ్యాలతో ఇస్లాం నిర్దేశించిన కట్టుబాట్లతోనే మనుగడ సాగించాలి. ప్రపంచంలోని ఏ ప్రాంతంలో నివశించే ఏ వ్యక్తులైనా



విధేయతతో, విశ్వాసంతో, నీతితో, ఏకైక దేవుడైన అల్లాహ్‌ను ఆరాధిస్తూ, మనుగడ సాగిస్తుంటే వారినే ముస్లిములంటారు. అంటే అల్లాహ్‌కు, తమను తాము వినమ్రతతో సమర్పించుకొని, ఇస్లాం సూచించిన సన్మార్గంలో నడిచే వారెవరైనా సరే 'ముస్లిములే' అన్నమాట.

## 1 : 2. ముస్లిములు - అరబ్బులు (Muslims and Arabs)

ముస్లిములు అంటే 'అరబ్బులు' అని చాలామంది భావిస్తారు.

**ముస్లింలను అరబ్బులుగా భావించటం పొరపాటు**

**ఒక అరబ్బుడు ముస్లిమూ కావచ్చు లేక యూదుడు, క్రైస్తవుడు లేక ఇతర మతాలకు చెందినవాడు కూడా కావచ్చు. అరబ్బీ భాష మాట్లాడే వారిని అరబ్బులంటారు. అంతేకాని అరబ్బు లందరూ ముస్లిములు కాకపోవచ్చు.**

నిజానికి 'ఇస్లాం'ను ఆచరించేవారెవరైనా 'ముస్లిములు' అనబడతారు. ముస్లిములు - అరబ్బులు కావచ్చు, టర్కీయులు, పర్షియన్లు, భారతీ యులు, పాకిస్థానీయులు, మలేషియన్స్, ఇండోనేషియన్స్, యూరో పియన్స్, ఆఫ్రికన్స్, అమెరికన్స్ లేక ప్రపంచంలోని ఏ దేశానికి చెందిన వారైనా, ఏ ప్రాంతానికి చెందినవారైనా కావచ్చు.

**ముస్లిముల్లో 20 శాతం మాత్రమే అరబ్బులు**

**ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 170 కోట్ల మంది ముస్లిములున్నారు. అందులో దాదాపు 36 కోట్లమంది అరబ్బులున్నారు. అరబ్బులలో దాదాపు 10 శాతం మంది ముస్లిమేతరులు ఉన్నారు. ఆ విధంగా ప్రపంచ ముస్లిముల జనాభాతో పోలిస్తే అరబ్బు ముస్లిములు 20 శాతం మంది మాత్రమే.**

https://teluguislam.net

ఇస్లాం ధర్మ పవిత్ర గ్రంథం 'ఖుర్ఆన్' అరబీ భాషలో అవతరింప చేయబడింది. కాబట్టి ప్రపంచంలోని ముస్లిములందరూ ఖుర్ఆన్ భావాలను అర్థం చేసుకోవటానికి 'అరబీ భాష' నేర్చుకుంటారు. వారు ఖుర్ఆన్ భాష (అనగా అరబ్బీ భాష)లోనే అల్లాహ్‌ను ప్రార్థిస్తుంటారు. సాధారణ పరిస్థితుల్లో మనిషి అల్లాహ్‌ను ఏ భాషలోనైనా ప్రార్థించవచ్చు.

## 1 : 3. అల్లాహ్ ఒకే ఒక్క దేవుడు (Allah the One and Only God)

ఒకే ఒక్కడైన ఆరాధ్యుడే అల్లాహ్. పవిత్ర గ్రంథం ఖుర్ఆన్‌లో అల్లాహ్‌కు గల 99 చక్కని పేర్ల ప్రస్తావన ఉన్నది. అందులో కొన్ని: అర్రహీం (దయామయుడు), అల్ ఖాలిఖ్ (సృష్టికర్త), అల్ అజీజ్

**అందరి దేవుడే అల్లాహ్**

**సర్వ సృష్టిని, సకల జీవరాసులనూ సృష్టించినది అల్లాహ్‌యే. ఆయన క్రైస్తవులకు, యూదులకు, ముస్లిములకు, బౌద్ధులకు, హిందువులకు, ఇతర మతస్థులకు, సర్వమానవాళికి కూడా దేవుడే. వారందరూ ఆయనను విశ్వసించినా, విశ్వసించకపోయినా వారందరికి ఒకే ఒక్కడైన దేవుడు అల్లాహ్‌యే. ముస్లిములు అల్లాహ్‌నే విశ్వసించి ప్రార్థిస్తారు. అల్లాహ్ సహాయాన్ని, అల్లాహ్ మార్గదర్శకత్వాన్ని మాత్రమే కోరుకుంటారు.**

(అత్యంత శక్తిమంతుడు), అల్ మజీద్ (ఘనత కలవాడు), అల్ అలీ (అత్యున్నతుడు), అల్ గఫూర్(క్షమించేవాడూ), అల్ హాఫిజ్ (సంరక్షకుడూ);

అల్ అలీమ్ (సర్వం తెలిసినవాడూ), అల్ ఖబీర్ (మహాజ్ఞాని), అల్ మాలిక్ (సర్వలోక యజమాని), అల్ అవ్వల్ (మొట్టమొదటివాడు),



అల్ ఆఖిర్ (సృష్టి వినాశనం తరువాత కూడా మిగిలి ఉండే చిట్టచివరివాడు), అజ్జాహిర్ (సృష్టిలోని ప్రతి పరమాణువు ద్వారా కూడా దైవత్వాన్ని వ్యక్తపరిచేవాడూ), అల్ బాతిన్ (అగోచరుడు) మొదలగునవి. ఇవన్నీ అల్లాహ్ యొక్క గుణగణాలు.

అల్లాహ్ యొక్క గుణగణాల పట్ల సంపూర్ణంగా విశ్వాసం కలిగి ఉండటం అంటే అర్థం, పైన పేర్కొన్న అల్లాహ్ గుణగణాల విషయంలో ఎటువంటి సందేహం వ్యక్తపర్చకుండా ఉండటం, ఆయన రూపాన్ని సృష్టిలోని ఏ జాతి రూపంతోనూ పోల్చకుండా ఉండటం, ఆయన వంటి వారు అసలు ఎవరు లేరు అని దృఢంగా విశ్వసించడం అన్నమాట.

మానవులు అల్లాహ్‌ను పోలి ఉంటారు అనే తప్పుడు అభిప్రాయాన్ని ముస్లిములు అంగీకరించరు, విశ్వసించరు.

**"ఆయనను పోలిన వస్తువేదీ లేదు."** *(ఖుర్ఆన్ 42 :11)*

## 1:4. ముహమ్మద్ -సల్లల్లాహు అలైహి వ సల్లం- (Muhammad - S.A.W - )

ఇస్లాం ధర్మ శాంతి సందేశాన్ని విశ్వమానవాళికి అందించటానికి

**ప్రపంచ ప్రజలందరికీ ఆయన ప్రవక్త**

**అల్లాహ్ - మానవాళి కొరకు పంపిన ప్రవక్తల్లో ముహమ్మద్ (స) చిట్టచివరి వారు. ఈయన సందేశం, బోధనలు కేవలము ముస్లిములకే పరిమితం కావు. క్రైస్తవులు, యూదులు, ఇంకా మిగిలిన మతాలవారందరిని కూడా అవి సంబోధిస్తాయి. గతకాలపు ప్రవక్తలు అనగా యేసు (జీసస్), మోషే (మోజెస్), దావీదు (డేవిడ్), యాకోబు(జాకబ్), ఇస్సాకు(ఇషాఖ్) మరియు ఇబ్రాహీమ్ (అబ్రహాము) మొదలగు వారి బోధనల నిజమైన సారాంశాన్ని ముహమ్మద్ ప్రవక్త (స) లోకానికి అందించారు.**

https://teluguislam.net

అల్లాహ్ ముహమ్మద్ ప్రవక్త (స)ను ఎన్నుకున్నాడు. ముహమ్మద్ (స) క్రీ.శ. 570 వ యేట అరేబియాలోని మక్కా నగరంలో జన్మించారు. ఈయన 40 సంవత్సరాల వయస్సులో ఇస్లాం శాంతి సందేశ వ్యాప్తి కొరకు ప్రవక్తగా ఎన్నుకోబడ్డారు. ఈయనపై అల్లాహ్ అవతరింపజేసిన దివ్య గ్రంథమే "దివ్య ఖుర్ఆన్". ఈయనకు అందజేసిన శాంతి సందేశమే "ఇస్లాం".

ముహమ్మద్ (సఅసం) తనకంటే ముందు వచ్చిన ప్రవక్తల, సందేశహరుల బోధనలు, సందేశములు, సూచనలు, ఆజ్ఞలు మొదలగు వాటినన్నిటినీ సత్యమని ధ్రువపరచటానికి ఈ లోకానికి వచ్చారు. కలుషితమై పోయిన, మార్చివేయబడిన గత ప్రవక్తల బోధనలను పవిత్రం చేయటానికి, అసంపూర్తిగా మిగిలిపోయిన వారి సందేశములను పూర్తి చేయటానికి, అల్లాహ్ ద్వారా సూచించబడిన మార్గదర్శకములను విశ్వ మానవులకు అందించడానికే ఆయన (స) పంపబడ్డారు. మానవులకు ఖుర్ఆన్ బోధనలను విశదీకరించి అర్థమయ్యే విధంగా చెప్పటానికి, వాటిని ఆచరింపజేయటానికి అల్లాహ్ ద్వారా వారికి అధికారం ఇవ్వబడింది.

## 1: 5. ఇస్లాం ధర్మ గ్రంథాలు (Sources of Islam)

ఇస్లాం ధర్మ మూలాలు ఖుర్ఆన్ మరియు సున్నత్. ఖుర్ఆన్‌లోని ప్రతీ అక్షరము కూడా నిస్సందేహంగా అల్లాహ్ పలికినదే. ఖుర్ఆన్‌లోని ప్రతి మాటా సమ్మతమైనది, స్వచ్ఛమైనది, సహజత్వం కలిగినదీ. 1400 యేండ్ల నుంచి ఇందులో ఎటువంటి మార్పూ జరగలేదు. ఈనాటికీ అది చెక్కు చెదరకుండా నిలిచివుంది. తమ గ్రంథాల పవిత్రతను, వాస్తవికతను తెలుసుకోవాలనే జిజ్ఞాస ఉన్న యూదులకు, క్రైస్తవులకు, ఇంకా ఇతర మతాలవారికి ఖుర్ఆన్‌లో స్పష్టమైన నిదర్శనాలు ఉన్నాయి.

ఖుర్ఆన్‌ను అనువదించే క్రమంలో చాలా మాటలకు, భావ ప్రకటనలకు, సరియైన అనువాద పదం లభించదు. ముఖ్యముగా ఇది



ఒకటికంటే ఎక్కువ అర్థాలు కలిగిన అరబ్బీ పదాల విషయములో జరుగుతుంది. కొన్ని శాస్త్రీయ, సాంప్రదాయక ఖుర్ఆన్ మాటలకు ఇతర భాషలలో అనువాద పదమే దొరకదు.

ఖుర్ఆన్ గ్రంథం ప్రతి రోజూ కోట్లాదిమంది ముస్లిములచే పఠించ బడుతుంది. స్మరించబడుతుంది. ఖుర్ఆన్ గ్రంథం పఠిస్తున్న ప్రతిసారి,

### ఖుర్ఆన్ గ్రంథం మహిమ

**ఖుర్ఆన్ అరబీ భాషలో ఉంది. దీనిని వేరే ఏ భాషలోనికి కూడా అనువాదం చేయకూడదు. ఒకవేళ అనువాదం చేయబడిందా అది ఖుర్ఆన్ కానే కాదు. అరబిక్ భాష నుండి ఇతర భాషలోనికి అనువాదం చేయబడగానే ఆ భాష దాని సహజ సౌందర్యాన్ని, భక్తి పరాయణతను కోల్పోతుంది. ఇక ఆ అనువాదం అల్లాహ్ మాటలుగా భావించబడవు. అనువాదం కేవలము అరబ్బీ మాటల యొక్క అర్థాన్ని మాత్రమే వివరించగలుగుతుంది. ఖుర్ఆన్ గ్రంథ వాస్తవికతను, భావగాంభీర్యతను అది ప్రదర్శించలేదు.**

దానిలోని భావ గాంభీర్యతను, ధారాళమైన వాక్చాతుర్యమును, పదాల పొందికను మరియు దాని మాధుర్యమును పఠిస్తున్నవారు, విన్నవారు కూడా ఆస్వాదించి తీరుతారు.

**సున్నత్** (Sunnah) : ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి మాటలు, బోధనలు లేక సూచనలు, ఆయన ఆచరణలు, ఆయన అంగీకారము తెల్పిన లేక ఆదేశించిన పనులు మొదలగు వాటిని సున్నత్ (Sunnah) అంటారు.

**సీరత్** (Seerah):ఇస్లాం భాష్యకారులు ప్రవక్త ముహమ్మద్(సఅసం) గారి ఆదర్శ జీవితం గురించి, అసాధారణమైన ఆయన గుణగణాల గురించి వ్రాసిన గ్రంథాలనే సీరత్ (Seerah) అంటారు. ప్రవక్త

https://teluguislam.net

ముహమ్మద్ (సఅసం) ఆదర్శ జీవితచరిత్ర, ఆయన ఆచరణలు, ఆయన గుణగణములు మొదలగునవి అన్నమాట. ఇవి ముస్లిముల జీవన సరళికి, జీవన విధానానికి మార్గదర్శకాలుగా ఉపయోగపడతాయి.

### 1 : 6. కొన్ని ధర్మ సూత్రాలు (Source of Islamic Principles)

కొన్ని ముఖ్యమైన ధర్మ సూత్రములు పాటించవలసినదిగా ముస్లింలను అల్లాహ్ ఆదేశిస్తున్నాడు. రంగు, జాతి, తెగ, లింగ భేదము, సంస్కృతి, పదవి మొదలగు వాటికి అతీతంగా, అంతర్జాతీయ స్థాయిలో మానవులందరికీ ఈ ధర్మ సూత్రములు వర్తిస్తాయి. వీటి గురించి మునుముందు ఇంకా వివరంగా తెలుపబడింది.

### 1:6:1. ఏక దైవ భావన (Oneness of God)

దివ్యగ్రంథం ఖుర్ఆన్ ఒకే ఒక్కడైన అల్లాహ్‌కు గల అనేక చక్కని పేర్లు, మరియు వాటి గుణగణములను వివరంగా ప్రస్తావించింది. మహిమగల ఆ పేర్ల ద్వారా మాత్రమే ముస్లిములు అల్లాహ్‌ను సంబోధిస్తారు, గుర్తిస్తారు, ఆరాధిస్తారు. అల్లాహ్ ప్రసాదించిన మేళ్ళను గుర్తించి, అల్లాహ్ యెడల తాము నిర్వహించవలసిన కర్తవ్యాన్ని, ఆజ్ఞాపాలనలను జ్ఞప్తికి తెచ్చుకుంటారు.

**ఒక్కడంటే ఒక్కడే**

**"అల్లాహ్" ఏకైక దేవుడు. సర్వసృష్టికి మూల కారకుడు, సర్వ సృష్టికర్త. ముస్లిములు ఆ సర్వోన్నతుడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తారు. ఆయన ఒకడిలో ఇద్దరు లేరు, ఆయన ఒకడిలో ముగ్గురులేరు. అలాగే ఆయన ముగ్గురిలో ఒకడు (అనగా త్రియేక దేవుడూ) కాదు. దీనర్థం ఏమిటంటే ఇస్లాం "త్రిత్వం" (Trinity) అనే సిద్ధాంతాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. ఒక దేవుడిలో ముగ్గురు దేవుళ్ళు అనిగాని, ముగ్గురు దేవుళ్ళలో ఒక దేవుడు అనే అసత్య సిద్ధాంతాన్ని ఇస్లాం ఖండిస్తుంది.**



### 1:6:2. విశ్వమానవులంతా ఒకటే (Oneness of Man kind)

అల్లాహ్ దృష్టిలో ఆయన సృష్టించిన విశ్వమానవులంతా ఒకటే. అందరూ సమానమే. ఎవ్వరు కూడా మరొకరి కంటే అధికులు కారు. స్త్రీ పురుష భేదం లేకుండా అందరూ అల్లాహ్ యెడల సమాన బాధ్యత కలిగియున్నారు. సర్వోన్నతుడైన అల్లాహ్ మనలను వివిధ రకాల రంగుల్లో, వివిధ జాతులుగా, వివిధ భాషలు మాట్లాడేవారుగా, వివిధ తెగలుగా, వివిధ మత విశ్వాసాల్లో పెరిగినవారిగా సృష్టించి, ఎవరు అల్లాహ్‌కు అత్యంత విధేయుడిగా, అల్లాహ్ ఆజ్ఞాపాలకుడిగా మనుగడ సాగిస్తారో పరీక్షిస్తున్నాడు. అన్నిటికంటే శ్రేష్ఠమైనదేదో, అందరికంటే

**మానవులంతా ఒకే తల్లిదండ్రుల సంతానం**

**"ఓ మానవులారా! మేము మిమ్మల్ని ఒకే పురుషుడు, ఒకే స్త్రీ ద్వారా సృష్టించాము. మరి మీ పరస్పర పరిచయంకోసం మిమ్మల్ని వివిధ వర్గాలుగా, తెగలుగా చేసాము. యదార్థానికి మీలో అందరి కన్నా ఎక్కువగా భయభక్తులు గలవాడే అల్లాహ్ సమక్షంలో ఎక్కువగా ఆదరణీయుడు. నిశ్చయంగా అల్లాహ్ అన్నీ తెలిసిన వాడు, అప్రమత్తుడు."** ***(ఖుర్ఆన్-49. అల్ హుజురాత్ : 13)***

శ్రేష్ఠులెవరో కేవలం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. నీతి, ధర్మవర్తన, భక్తిప్రపత్తులపై ఈ విషయం నిర్ణయించబడుతుంది. అల్లాహ్ సూచించిన రుజుమార్గంలో నడిచేవారే ఆయన దృష్టిలో శ్రేష్ఠులు. తెగ, జాతి, రంగు, రూపం, ఆరోగ్యం ఇవేవీ అల్లాహ్ దృష్టిలో శ్రేష్ఠతకు ప్రమాణాలు కావు.

### 1:6:3. అల్లాహ్ పంపిన సందేశం, వివిధ సందేశహరులు ఇచ్చిన సందేశం ఒక్కటే (Oneness of the Message and Messengers)

విశ్వమానవులకు అల్లాహ్ సందేశము అందజేయటానికి అనేకమంది

https://teluguislam.net

ప్రవక్తలను, సందేశహరులను అల్లాహ్ పంపాడు. సందేశహరులు తెచ్చిన సందేశమొక్కటే. వారు బోధించిన బోధనలు ఒక్కటే. ప్రజలే సరిగ్గా అర్థం చేసుకోలేక తమ మధ్య అపార్థాలు సృష్టించుకున్నారు.

ముస్లిములు దైవ ప్రవక్తలైన నూహ్ అలైహిస్సలాం (నోవహూ), ఇబ్రాహీమ్ అలైహిస్సలాం (అబ్రహాము), ఇస్హాఖ్ అలైహిస్సలాం (ఇస్సాకు), ఇస్మాయీల్ అలైహిస్సలాం (ఇష్మాయేలు), యాఖూబ్ అలైహిస్సలాం (యాకోబు), ఇస్మాయీల్ అలైహిస్సలాం (ఇష్మాయేలు), యాఖూబ్ అలైహిస్సలాం (యాకోబు), మూసా అలైహిస్సలాం (మోషే), దావూద్ అలైహిస్సలాం (దావీదు), ఈసా అలైహిస్సలాం (యేసు) మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) మొదలగు వారినందరినీ విశ్వసిస్తారు. యూదుల మరియు క్రైస్తవ గ్రంథాల్లోని ప్రవక్తలు

### యేసు ఒక మహా ప్రవక్త

**ఇస్లాం ధర్మం ఈసా అలైహిస్సలాం (యేసు)ను అల్లాహ్‌కు ప్రియమైన ప్రవక్తగా, అల్లాహ్ ఈ లోకానికి పంపిన గొప్ప సందేశహరుడిగా గుర్తిస్తుంది. గౌరవిస్తుంది. కాని క్రైస్తవులు భావిస్తున్నట్లుగా ఈసా (అలైహి) దేవుని కుమారుడూ కాదు, దేవుడూకాదు, ఎందుకంటే అల్లాహ్ మానవజాతికి చెందినవాడు కాదు. పైగా ఆయనకు భార్యగాని, సంతానంగానీ లేనే లేదు. ఈసా (అలైహి) తండ్రి లేకుండా పుట్టిన మాట వాస్తవమే. కాని ఆయన జన్మ తల్లీ-తండ్రి ఇరువురూ లేకుండా మట్టితో సృష్టించబడ్డ ఆదం జన్మ కంటే వైవిధ్యం కలదీకాదు, ఉన్నతమైనదీ కాదు. ఇవన్నీ సర్వోన్నత సృష్టికర్త అల్లాహ్ శక్తికి నిదర్శనాలు మాత్రమే.**



కూడా వాస్తవానికి ఇస్లాం బోధించటానికి వచ్చిన ప్రవక్తలే.

## 1:6:4. దైవదూతలు, తీర్పుదినము ( Angels and the Day of Judgement )

అల్లాహ్ – తన సర్వ సృష్టిలో ప్రాణికోటికి కనబడని అగోచరమైన జీవరాసులను అనగా అనేకమంది దైవదూతలను తనచే నిర్ణయించబడిన ప్రత్యేక కార్యక్రమములు చేయుటకు సృష్టించాడు. అవిశ్వాసులు భావిస్తున్నట్లుగా వారు ఎటువంటి ఆహారము తీసుకోరు మరియు స్త్రీలు కూడా కారు.

'తీర్పుదినం' ఉన్నమాట వాస్తవం. ఆ తీర్పుదినాన, భూలోకంలో జన్మించిన మొట్టమొదటి వ్యక్తి నుండి, చిట్టచివరి వ్యక్తి వరకు అందరూ విచారించబడతారు. ప్రతి వ్యక్తి తన పాపపుణ్యములకు లెక్క చెప్పవలసి ఉంటుంది. వారి రుజువర్తన, జీవిత విధానం ప్రకారం సత్కరించబడతారు లేక శిక్షించబడతారు.

## 1:6:5. మానవుడు జన్మతః 'పాపి'కాడు (Innocence of Man at Birth)

పుట్టిన ప్రతి మానవుడూ స్వచ్ఛంగా, పాపరహితుడుగా పుడ్తాడు. మనుషులు పెరిగి పెద్దవారైన తరువాత వారు చేసిన 'పాపాల'

### జన్మతః ఎవరూ పాపులు కారు

**కాబట్టి మానవులు పుట్టుకతోనే పాపులు అనే సిద్ధాంతాన్ని ఇస్లాం అంగీకరించదు. పూర్తిగా నిరాకరిస్తుంది. ఆది దంపతులైన ఆదం (అలైహి), హవ్వా (అలైహి)లు తాము చేసిన తప్పుకు అల్లాహ్‌ను నిండు మనస్సుతో క్షమాపణ కోరుకున్నారు. అల్లాహ్ వారి నిజమైన పశ్చాత్తాపాన్ని అంగీకరించి, వారిరువురినీ క్షమించాడు. ఈ విషయం దివ్య ఖుర్‌ఆన్ గ్రంథంలో స్పష్టంగా తెలుపబడింది.**

https://teluguislam.net

మూలంగానే 'పాపులు'గా మారతారు. తెలియక చేసిన అపరాధములకు వారిని బాధ్యులుగా చేయటం జరుగదు. ఎవరి ఆత్మ కూడా వేరే ఆత్మలు చేసిన పాపాలకు బాధ్యులు కారు. తాము చేసిన పాపాలకు మనస్ఫూర్తిగా పశ్చాత్తాపబడి అల్లాహ్‌ను క్షమాపణ వేడుకోవటానికి అన్ని మార్గాలు తెరిచే ఉంటాయి.

### 1:6:6. ముక్తి (Salvation)

అల్లాహ్ సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా మనుగడ సాగించిన వారికే ముక్తి లభిస్తుంది. కాబట్టి ఒక ముస్లిమ్ తన విశ్వాసాన్ని అల్లాహ్ చూపిన రుజుమార్గానికి అనుగుణంగా తన నిత్య జీవిత విధానంతో కలిపి ఆచరించాలి. అంటే అతని జీవన విధానం అల్లాహ్ సూచించిన విధంగానే ఉండాలి.

**మధ్యవర్తులు అవసరం లేదు**

**ఇస్లాంలో అల్లాహ్‌కు - దాసులకు మధ్య మధ్యవర్తి ప్రమేయం లేదు. ఇతర మతాలలో లాగా మతాధికారులు గాని, ట్రస్టులు లేక పాస్టర్లు గాని మరెవ్వరైనా కాని అల్లాహ్‌కు-దాసులకు మధ్య ఉండరు. అల్లాహ్‌ను చేరుకోవటానికి మధ్యవర్తుల అవసరం లేదు.**

ఎవరో చెప్పారనో లేక ఎవరో ప్రోత్సహించారనో, ఏ వ్యక్తి కూడా స్వతంత్రంగా అల్లాహ్ నియమానికి విరుద్ధమైన ఏ కార్యంగానీ, ఏ పని గానీ చేయకూడదు. ఏ పని చేసినా అల్లాహ్ సూచించిన విధంగానే, అల్లాహ్ ప్రసన్నత కొరకు మాత్రమే చేయాలి. ఇతరులను మెప్పించటానికి చేయకూడదు. కేవలము మాటలతోనే విశ్వాసము వెలిబుచ్చుతూ, భౌతికంగా వ్యతిరేకముగా ప్రవర్తించేవారి ఆచరణల్ని అల్లాహ్ స్వీకరించదు.



### 1:6:7. దేశము మరియు మతము (State and Religion)

'ఇస్లాం' ఒక సంపూర్ణమైన, నీతివంతమైన జీవన విధానాన్ని అందిస్తున్నది. కాబట్టి ఇస్లాం బోధనలు మతాన్ని, రాజకీయాన్ని విడదీసి చూపవు. నిజానికి రాజ్యం మరియు మతం అల్లాహ్‌కు విధేయతతో ఆయన అదుపాజ్ఞలతో ఉండాలి అని ఇస్లాం బోధనల ద్వారా తెలుస్తుంది. ఒక ఇస్లామీయ రాజ్యము అంటే, ఖుర్ఆన్ మరియు సున్నత్‌లలో పేర్కొనబడ్డ ఇస్లామీయ చట్ట ప్రకారం నడిచే దేశం అని అర్థం.

**అవి ఇస్లామిక్ దేశాలు కావు**

**ప్రస్తుత కాలంలో చాలామంది ప్రజలు, ముస్లిము జనాభా ఎక్కువగా గల దేశాలను "ఇస్లామిక్ దేశాలు" అని పేర్కొంటున్నారు. ముస్లిములు ఎక్కువగా ఉన్నంత మాత్రాన అవి ఇస్లామిక్ దేశములు కావు. ఎందుకంటే వాటిలోని చాలా దేశాలలో (ఇస్లాం -ఖుర్ఆన్-సున్నత్) చట్టం అమలు కావటంలేదు.**

ఇస్లామీయ చట్టం నియంతృత్వాన్ని ప్రోత్సహించదు. ఖుర్ఆన్‌లో, సున్నత్‌లో పేర్కొనబడని ఇతర అంశాల విషయంలో, ఇస్లామీయ రాజ్యాధినేత తన ప్రజలతో సంప్రదించిన తరువాత మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని ఇస్లాం స్పష్టంగా చెబుతుంది. అయితే ఎక్కువమంది అభిప్రాయం వెలిబుచ్చినంత మాత్రాన అది అల్లాహ్ ఆజ్ఞలకు విరుద్ధంగా ఉంటే, రాజ్యాధినేత దానిని ఆమోదించవలసిన అవసరము లేదు. ఉదాహరణకు, ఆ దేశంలో గల 100% ప్రజలు మద్య సేవనాన్ని చట్టబద్ధం చేయమని గాని, లేక ముస్లిములు ప్రతి రోజూ 5 పూటల నమాజు స్థానంలో 4 పూటలే చేయాలని గానీ ఏకగ్రీవంగా నిర్ణయించారనుకుందాం. అపుడు ఇస్లామీయ రాజ్యాధినేత అల్లాహ్ ఆదేశాలకు విరుద్ధంగా ప్రజలు చేసిన తీర్మానం ఆమోదించవలసిన పని లేదు. ఖుర్ఆన్,

https://teluguislam.net

సున్నత్‌లలో పేర్కొన్నబడని  విషయాలలో మాత్రమే ప్రజల అభీష్టం ప్రకారము నిర్ణయం తీసుకోవటానికి వీలుంటుంది.

## 1:7. ఇస్లాం ఆచరణలు (Practices of Islam)

ముస్లిముల విశ్వాసాలకు అనుగుణంగానే వారి ఆచరణలు కూడా ఉండాలని అల్లాహ్ ఆదేశిస్తున్నాడు. ఇస్లాం ధర్మానికి 5 మూల స్థంభాలున్నాయి. అవి ఏమిటంటే:

### 1:7:1. విశ్వాస సాక్ష్యం (Testimony of Faith -Shahadah-)

అల్లాహ్ తప్ప వేరే దేవుడు లేడని,  అల్లాహ్‌యే ఏకైక దేవుడనీ, ఆయన మాత్రమే ప్రార్థనలకు అర్హుడు అనీ,  ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ఆయన సందేశహరుడని మనస్ఫూర్తిగా విశ్వసించడమే గాక, ఆ మేరకు ప్రకటించటమే ఇస్లాం విశ్వాస సాక్ష్యం. ఇస్లాం మూల స్తంభాలలో ఇది ప్రథమమైనది.

### 1:7:2. నమాజు (Salah)

ముస్లిములు ప్రతీ రోజూ 5 పూటలు నమాజు సల్పటం వారి విధి. ఈ 5 పూటల నమాజులు కొన్ని ప్రత్యేక సమయాలలో, సూర్యోదయము నుండి సూర్యాస్తమయం వరకు, మరియు రాత్రి ప్రథమ భాగంలో నిర్ధారిత సమయాలలో సామూహికంగా నిర్వహిస్తారు. ప్రత్యేకమైన ఈ 5 పూటల నమాజులు ఇవి : 1. ఫజ్ర్ (ఉదయం/Dawn) 2. జుహ్ర్ (మధ్యాహ్నం-Noon) 3. అస్ర్ (సాయంత్రం- After-Noon) 4. మగ్‌రిబ్ (సూర్యాస్తమయం - Sunset) మరియు 5. ఇషా (రాత్రి - Late Night). ఈ  ప్రార్థనను నమాజ్ లేక సలాహ్ అంటారు.

శుక్రవారం మధ్యాహ్నం నాడు జరిగే ప్రత్యేక ప్రార్థన ముస్లిమ్ మగవారందరికీ విధి (ఫర్జ్)గా నిర్ణయించబడింది. స్త్రీలకు మాత్రం ఇది విధిగా ఆచరించవలసిన నమాజు కాదు. ఇది వారి అభీష్టానికి వదలి వేయబడింది. ఈ నమాజులన్నీ సామూహికంగా మసీదులలో నిర్వహిం



చవలసి ఉంటుంది. అయితే పరిసర ప్రాంతములలో మసీదు లేనప్పుడు ఏదైనా మంచి శుభ్రమైన ప్రదేశములో నమాజు నిర్వహించవచ్చు.

విధిగా (ఫర్జ్‌గా) నిర్వహించవలసిన పై నమాజులతో పాటుగా కొన్ని నఫిల్ నమాజులు (విధిగా ఆచరించ నవసరం లేని నమాజులు) కూడా ఉన్నాయి.

**ప్రపంచంలో ఎక్కడైనా నమాజు చేసుకోవచ్చు!**

**ముస్లిములు కేవలము మసీదులలోనే కాకుండా ప్రపంచంలోని ఏ ప్రాంతంలోనైనా, ఏ ప్రదేశములోనైనా - ఇల్లు, ఆఫీసు మొదలగు  ప్రదేశములలోనైనా తమ నమాజులు చేసుకోవచ్చు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలు, ప్రదేశాలు అల్లాహ్‌ను ఆరాధించటానికి, నమాజు ఆచరించటానికి అనువైన ప్రదేశాలే. అయితే జమాత్, అనగా సామూహికంగా ఆచరించే నమాజుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. ప్రత్యేకంగా,  శుక్రవారం నాడు ఆచరించవలసిన నమాజు మసీదులోనే  సామూహికంగా నిర్వహించవలసినదిగా ముస్లిం పురుషులకు ఆజ్ఞ ఇవ్వబడింది. స్త్రీల విషయంలో నిర్బంధం ఏమీ లేదు. ఇది వారి అభీష్టానికి వదలివేయబడింది.**

మరికొన్ని ప్రత్యేక ప్రార్థనలు కూడా ఉన్నాయి. అవి ఏమిటంటే, ముస్లిమ్ ఎవరైనా చనిపోతే అతన్ని ఖననం చేసే ముందు 'జనాజా నమాజ్' చేయాలి. అలాగే ఏదైనా ప్రయాణానికి బయల్దేరే ముందుగా ప్రార్థన (దుఆ) చేసి బయల్దేరుతారు. ఇక  ఈదుల్ ఫిత్ర్ (రమజాన్), ఈదుల్ అజ్‌హా (బక్రీదు) పండుగలప్పుడు ప్రత్యేకంగా పండుగ నమాజు చేయాలి. ఏదైనా విపత్కర పరిస్థితి ఏర్పడినపుడు తమను కాపాడమని,

https://teluguislam.net

అలాగే ఏవైనా రెండు అవకాశములలో ఒకటి ఎన్నుకోవలసి వచ్చినపుడు సరియైన దిశానిర్దేశం చేయమని అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ప్రత్యేకంగా 'నమాజ్' నిర్వహిస్తారు.

### 1:7:3. ఉపవాసం (Fasting)

రమజాన్ మాసంలో ముస్లిములందరూ విధిగా ఉపవాసం పాటిస్తారు. ఈ ఉపవాసం సూర్యోదయానికి ముందుగా ఆరంభించి, ఆహార పదార్థాలు ఏవీ తినకుండా, ఆఖరుకు ద్రవపదార్థాలు (నీరు) కూడా

> **ఉపవాసం పగటి పూట మాత్రమే**
>
> **అయితే ఉపవాస (ఇఫ్తార్) విరమణ అనంతరము రాత్రి సమయంలో వారు ఆహారం తీసుకోవచ్చు. యథాప్రకారం తమ భార్యలతో గడపవచ్చు. సాధారణంగా ఉపవాసం ఆచరించేవారు సూర్యాస్తమయం తరువాత అల్పాహారం తీసుకుంటారు. అలాగే మరుసటి రోజు ఉదయం ఉపవాసం ఆరంభానికి ముందు మితమైన ఆహారం, నీరు తీసుకొని ఉపవాసం ఆచరిస్తారు.**

తీసుకోకుండా, నిరంతరము ప్రార్థనలలో (నమాజ్‌లో/అల్లాహ్ ధ్యానంలో) గడిపి సూర్యాస్తమయం తరువాత ఉపవాస విరమణ చేస్తారు. ఉపవాసం ఆరంభం అనగా సూర్యోదయము ముందు నుండి - సూర్యాస్తమయం వరకు మధ్య సమయంలో వివాహితులైన ముస్లిమ్ పురుషులు, స్త్రీలు లైంగిక కోర్కెలకు (దాంపత్య సంబంధాలకు) కూడా దూరంగా ఉంటారు.

పవిత్రమైన రమజాన్ నెలలో సాధారణ 5 వేళల నమాజుతో పాటు, రాత్రి ఇషా నమాజ్ తరువాత ప్రత్యేకంగా తరావీహ్ అనే నమాజులు ఆచరిస్తారు. ఈ ప్రత్యేకమైన "తరావీహ్" నమాజ్ సామూహికంగా మస్జిదులలోనే ఆచరిస్తారు.



### 1:7:4. జకాత్ (Purifying Alms)

ఖుర్ఆన్‌లో నిర్దేశించిన విధంగా ప్రతి ముస్లిము తన ఆస్తి, బంగారం, డబ్బు మొదలగు వాటిని సంవత్సరములో ఒకసారి లెక్కించి, దానిపై ధర్మబద్ధంగా నిర్ధారించబడిన ప్రకారం జకాత్ సొమ్ము చెల్లించాలి. ఆ జకాత్ పద్దులు కూడా ఖుర్ఆన్‌లో (9:60లో) సూచించబడ్డాయి. ఆ

> **2.5% బీదవారి హక్కు**
>
> **నిర్ణయించిన దానికంటే ఎక్కువ, బంగారం లేక నగలు, డబ్బు కలిగి ఉన్నట్లయితే ఆ నగల విలువపై 2.5% జకాత్ (బీదవారి హక్కు)గా కేటాయించాలన్నమాట. అలాగే, పశుసంపదపై, వ్యవసాయోత్పత్తులపై కూడా జకాత్,ఉష్ర్ (పదోవంతు) ఉంటాయి.**

సొమ్మును బీదవారికి, అవసరంలో ఉన్నవారికి పంచాలి. ఒక సంవత్సరము ఒక ముస్లిము సంపాదించిన ఆస్థి, స్థిరాస్థి మొత్తము షరీఅత్‌లో నిర్ణయించిన దానికంటే ఎక్కువైనపుడు, అందులో నుండి బీదవారికి కేటాయించే సొమ్మునే "జకాత్" అంటారు.

### 1:7:5. హజ్ యాత్ర (Pilgrimage)

తగిన ఆర్థిక స్థోమత కలిగినవారు జీవితంలో ఒక్కసారైనా 'మక్కా' నగరానికి వెళ్ళి హజ్ యాత్ర చేయవలసినదిగా ముస్లిమ్ ప్రజలను

> **ఖుర్బానీ ఉద్దేశం అది కాదు**
>
> **అంతేకాని ఇతర మతస్థులు భావించినట్లు, తమ పాప పరిహారం కోసం జంతు బలులు ఇచ్చి, తమ పాపాలు ఆ బలి ఇచ్చిన జంతువుకు అన్వయిస్తాయనే ఉద్దేశంతో కాదు. ఇస్లాం ఇటువంటి దురభిప్రాయాలను ఖండిస్తుంది.**

https://teluguislam.net

ఆదేశించడం జరిగింది. హజ్ యాత్ర చేసిన సమయంలో అల్లాహ్‌కు ఒంటెలు, ఆవులు, గొర్రెలు లేక మేకలు ఖుర్బానీగా సమర్పించటం ద్వారా, ముస్లిములు తమ పూర్వీకులు మహాప్రవక్త ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం), ఆయన భార్య హాజిరా మరియు ఆయన పెద్ద కుమారుడు అయిన ప్రవక్త ఇస్మాయీల్ (అలైహిస్సలాం)లను స్మరించుకోవటం జరుగుతుంది.

## 1:8. మరికొన్ని ముఖ్య విషయములు (Other Related Aspects)

### 1:8:1 క్యాలెండర్ (Calendar)

చంద్రకళల ఆధారంగా ఇస్లామిక్ క్యాలెండర్‌ను రూపొందించటం జరుగుతుంది. అయితే ముస్లిములు తమ రోజువారీ జీవితంలో సాధారణంగా వాడుకలో ఉన్న గ్రెగరియన్ క్యాలెండర్‌ను కూడా అనుసరిస్తారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో సాధారణ కాల సంవత్సరము (Common Era) మరియు "హిజ్రీ" (వలస లేక Migration) కాల సంవత్సరము. అనగా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళిన సంవత్సరము - 623ను కూడా పరిగణనలోనికి తీసుకుంటారు.

### 1:8:2. ముస్లిముల పండుగలు (Celebrations / Eids)

ముస్లిములకు విధిగా రెండే రెండు పండుగలు. ఒకటి, ఈదుల్ అజ్‌హా (బక్రీద్ పండుగ). రెండవది, ఈదుల్ ఫిత్ర్ (రమజాన్ పండుగ). త్యాగానికీ, స్వయం సమర్పణకూ మరో పేరైన "ఈదుల్ అజ్‌హా' (బక్రీద్ పండుగ) ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) తన పెద్ద కుమారుడైన ప్రవక్త ఇస్మాయీల్ (అలైహిస్సలాం)ను అల్లాహ్‌కు ఖుర్బానీగా సమర్పించిన (బలి ఇవ్వ సంకల్పించిన) అద్భుత సంఘటనను జ్ఞాపకం చేసుకుంటూ జరుపుకుంటారు. రమజాన్ నెల అంతా ఉపవాసములు ఆచరించిన తరువాత ఆ ఉపవాసములు విరమణ చేయవలసిన రోజున "ఈదుల్ ఫిత్ర్" (రమజాన్ పండుగ) జరుపుకుంటారు.



### 1:8:3. పరిశుభ్రమైన ఆహారం (Diets)

ఆరోగ్యానికి మేలుచేసే నిషేధితం కాని ఏ ఆహారాన్నైనా స్వీకరించేందుకు ముస్లిములకు పూర్తి స్వేచ్ఛ ఉన్నది. నిషేధితాలైన పందిమాంసము, పందికి సంబంధించిన అన్ని రకాల ఉత్పత్తులు, సారాయి (Alcohol), మత్తు కలిగించే ఘన లేక ద్రవ పదార్థాలు మొదలగునవి ముస్లిములకు నిషిద్ధము. ఉరివేయబడ్డ, దౌర్జన్యంగా చంపబడ్డ, ఎత్తు ప్రదేశము నుండి పడ్డ ఏ మృత జంతువు మాంసం అయినా కూడా ముస్లిములకు నిషిద్ధము. అల్లాహ్‌గాకుండా ఇతరుల పేరుమీద బలి ఇవ్వబడిన జంతు

**ఆరోగ్యమే మహా భాగ్యము**

**(Prevention is better than Cure) రోగం వచ్చిన తరువాత వైద్యం చేయించుకోవటం కంటే రోగం రాకుండా చూసుకోవటం ఉత్తమము. కాబట్టి మన ఒంటికి సరిపడే, మన ఆరోగ్యానికి హాని కలుగచేయని ఆహారమే మనం తీసుకోవాలి.**

మాంసం, రక్తం కూడా ముస్లిములకు నిషిద్ధము. సక్రమమైన పద్ధతిలో హలాల్ చేయబడిన జంతుమాంసమే ముస్లిములకు స్వీకారయోగ్యము.

తమ గోళ్ళతో, పంజాలతో వేటాడి తమ ఆహారాన్ని సంపాదించుకునే జంతువులు అనగా పులులు, సింహాలు, పిల్లులు మొదలగునవి, ఇంకా పక్షులలో గద్దలు, రాబందులు, కాకులు మొదలగు పక్షులు మొదలగునవి కూడా ముస్లిములకు నిషేధితాలు.

ఒక వ్యక్తి దేహదారుఢ్యము, శారీరక ఆకృతి, ప్రవర్తన, గుణగణములు మొదలగునవి ఆ వ్యక్తి తీసుకునే ఆహారముపై ఆధారపడి ఉంటాయి అని చెప్పటం ఇక్కడ అప్రస్తుతం కాదు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యానికి మేలుచేసే మంచి, పరిశుభ్రమైన ఆహారాన్నే మితంగా తీసుకోవాలి.

https://teluguislam.net

ఆ విధంగా మంచి ఆహారం తీసుకోవటం వల్లనే మన శరీరానికి, మన మేధస్సుకు సరియైన సమన్వయం ఏర్పడుతుంది. ఇక్కడ మీకు ఒక సామెత గుర్తు చేయటం చాలా మంచిది.

"ఒక ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఒక ఆరోగ్యవంతమైన మేధస్సు ఉంటుంది." (A Sound Mind is in a Sound Body)

### 1:8:4. ప్రార్థనా స్థలము - మస్జిద్ - (Place of Worship)

ముస్లిములు తమ ప్రార్థనలు జరుపుకునే ప్రదేశాన్ని "మస్జిద్" (Mosque or Masjid) అంటారు. ముస్లిములు ప్రపంచంలో అత్యంత పుణ్యప్రదమైనవిగా భావించే మస్జిదులు మూడు ఉన్నాయి. అవి : 1. మక్కా నగరంలోని "అల్ మస్జిదుల్ హరామ్" 2. మదీనా నగరంలోని "అల్ మస్జిదున్ నబవీ" 3. జెరుసలేంలో శిఖరాగ్రాన గల "అల్ మస్జిదుల్ అక్సా".

**విశాల ప్రపంచంలో ఎక్కడైనా నమాజ్ చేయవచ్చు**

**ఒక ముస్లిం పురుషుడైనా స్త్రీ అయినా మస్జిద్‌లోగాని, ఇంటిలో గాని, ఆఫీసులోగాని లేక వేరే ఏ శుభ్రమైన ప్రదేశములో గాని తమ నమాజులను ఆచరించవచ్చు. ఈ విశాల ప్రపంచమంతా ఆరాధనా యోగ్యమైన ప్రదేశమే!**

సాధారణంగా అయితే ముస్లిములు తప్పనిసరిగా సామూహిక నమాజు చేయాలి. అది సాధ్యం కానపుడు ఒక్కడైనా, ఎక్కడైనా తన నమాజు చేసుకోవచ్చు.

### 1:8:5. సెలవు రోజు (Holiday)

ముస్లిములకు సెలవు రోజు (Holiday) "శుక్రవారం". అనేక కారణాల వల్ల శుక్రవారం చాలా పుణ్యప్రదమైన రోజుగా భావించబడుతుంది.



శుక్రవారం రోజు మధ్యాహ్నం వేళ, ముస్లిములు తమ దైనందిన కార్యక్రమాలు వదలిపెట్టి మస్జిద్‌లో సామూహిక ప్రార్థనలు (జుమా నమాజ్) జరపటానికి విరివిగా తరలి వస్తారు. మస్జిద్‌లో జుమా నమాజ్ సామూహికంగా ఆచరించటం ప్రతి ముస్లిం పురుషుడికి "విధి" (తప్పక ఆచరించవలసినది)గా నిర్దేశించబడింది. కాని ముస్లిం మహిళలు తమ జుమా నమాజ్ - మస్జిద్‌కు బదులు తమ ఇండ్లలోనే ఆచరించవచ్చు.

**విశ్రాంతి అవసరం మనుషులకే, అల్లాహ్‌కు కాదు**

**ముస్లిములకు శుక్రవారం పూర్తిగా సెలవు దినమైనప్పటికీ, జుమా నమాజ్ జరిగే సమయములో తప్ప, ఇతర ప్రార్థనలు జరిగే సమయాలలో తప్ప, మిగిలిన సమయాలలో తమ పనులు చేసుకోవచ్చు. ఆ రోజు "పని చేయకూడదు" అన్న ఆంక్ష ఏదీ ముస్లిములపై లేదు. అల్లాహ్ ఒకరోజు విశ్రాంతి తీసుకున్నాడని గాని, ఆయన అలసిపోయాడనిగాని ముస్లిములు ఎన్నడూ విశ్వసించరు.**

'ఇమాం'గారు, జుమా నమాజుకు హాజరైన ముస్లిములకు ఖుత్‌బా (ఆధ్యాత్మిక ప్రసంగం) విన్పిస్తారు. ఆ తరువాత ఇమామ్ నాయకత్వంలో ప్రజలు సామూహికంగా జుమా నమాజ్ నిర్వహిస్తారు.

ఇతర మతముల వారితో పోలిస్తే, ముస్లిములకు సెలవు దినమైన శుక్రవారం విలక్షణమైనది.

## 1:9 ముస్లిములు (Muslims)

### 1:9:1. ప్రపంచవ్యాప్త ముస్లిం జనాభా (Distribution of Muslims)

దాదాపు 170 కోట్ల మంది ముస్లిములు ఈ ప్రపంచమంతటా వ్యాపించి ఉన్నారు. ముస్లిం రాజ్యాలైన ఇండోనేషియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, టర్కీ, ఆఫ్ఘనిస్తాన్, కొన్ని ఆఫ్రికా దేశాలు మరియు అన్ని అరబ్ దేశ జనాభాలో, ముస్లిములు 90% నుండి 99% వరకు ఉన్నారు.

https://teluguislam.net

**ముస్లింలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారు**

**మలేషియాలో 55% మించి ముస్లిములు ఉన్నారు. ఇంకా చాలా పాశ్చాత్య దేశాలలో, ఆఫ్రికన్ దేశాలలో చెప్పుకోదగ్గ స్థాయిలో ముస్లిములున్నారు. విభాజిత రష్యాదేశాలలో (దక్షిణాది దేశాలలో) దాదాపు 6 కోట్ల మంది, ఇండియాలో 18 కోట్లకు మించి (అనగా మొత్తం జనాభాలో 15% మంది) ముస్లిములు ఉన్నారు.**

ఉత్తర అమెరికా, ఫ్రాన్స్, మరికొన్ని పాశ్చాత్య దేశాలలో ముస్లిములు అతి పెద్ద మైనారిటీ గ్రూపుగా స్థానం పొందియున్నారు. ఉదాహరణకు దాదాపు 80 లక్షల వరకు ముస్లిములు ఉత్తర అమెరికాలో ఉన్నారు. అమెరికాలోని ప్రధాన నగరాలైన న్యూయార్క్, డెట్రాయిట్, బోస్టన్, టాలేడో, చికాగో, సెయింట్ లూయిస్, లాస్ ఏంజిలిస్, శాన్ ఫ్రాన్సిస్కో, హ్యూస్టన్, మియామి, కేడాల్ రేషిక్స్ (తెవా), కెనడాలోని లిండన్, టోరెంటో, మాంట్రియల్, ఒట్టావా, విండ్సర్, విన్నపెగ్, కాల్గరే, ఎడ్మౌంటన్, వాన్కోపవ్ ఇంకా చాలా నగరాలలో ఎక్కువ సంఖ్యలో ముస్లిములున్నారు.

### 1:9:2. ఇస్లాం అందించిన విజ్ఞానం (Contributions of Islam)

ఇస్లాం ఆరంభ దశలో ముస్లిములు అపార జ్ఞాన సంపత్తి కలిగిన వారు, ప్రపంచ మార్గదర్శకులు. వారు వైద్య శాస్త్రం, రసాయన శాస్త్రం,

**సుసంపన్నమైన భాష**

**ఇప్పటికీ ఇంగ్లీషు భాషలోని దాదాపు 10000 పదాలకు మూలాలు అరబ్బీ భాష నుండి సేకరించినవే. అరబ్బీ భాష విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానముతో నిండియున్న భాష. యునైటెడ్ నేషన్స్ లోని 6 అతి గొప్ప ముఖ్య భాషలలో అరబ్బీ భాష కూడా ఒకటి.**



భౌతిక శాస్త్రం, నౌకా నిర్మాణం, కళలు, సాహిత్యం, వేదాంతం, గణిత శాస్త్రం, అల్‌జీబ్రా, సంవర్గమానము, కలనగణితము, ఖగోళ శాస్త్రము, మరియు సామాజిక శాస్త్రములలో గొప్ప పండితులు. భావి తరాలకు మార్గదర్శకులుగా నిలిచినవారు.

ముస్లిముల విజ్ఞాన శాస్త్రాన్ని లాటిన్‌లోకి అనువాదం చేసి ఆ తరువాత పాశ్చాత్య దేశాలన్నిటికీ అందించడం జరిగింది. 17వ శతాబ్దాంతం వరకు ముస్లిముల విజ్ఞాన శాస్త్ర గ్రంథములను యూరోపియన్ ఉన్నత విశ్వవిద్యాలయాల్లో పాఠ్య గ్రంథములుగా వాడేవారు. ముస్లిముల జ్ఞాన సంపత్తిని దొరకపుచ్చుకొని అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాల నగరాలు- కొర్డువా, టంబక్తూ, సెవిల్లే, ఫెజో, టూనిస్, కైరో, డమాస్కస్, బాగ్దాద్, మక్కా, మదీనా మొదలగునవి ఉన్నాయి. అత్యంత ప్రాచీన మహా విశ్వవిద్యాలయాలు కైరోలోని అల్ అజహర్, ట్యునీషియాలోని అల్ ఖైరవాన్, మొరాకోలేని అల్ ఖరావిలీన్.

**లేకపోతే ఇంత అభివృద్ధి సాధ్యమా!**

**ముస్లిం మేధావులు ఈనాడు వాడుకలో వున్న అరబిక్ సంఖ్యలను (1,2,3......9లను) మరియు సున్న (0) (Zero) ను కనుగొని ప్రపంచానికి మహోపకారం చేశారు. వారు కనుగొన్న '0' సంఖ్య లేనట్లయితే ఆధునిక విజ్ఞానశాస్త్రం ఎన్నటికీ అభివృద్ధి చెంది ఉండేది కాదు.**

ముస్లిములు చాలా కాలం క్రిందటే సమాజం కోసం సంఘ భవనాలు, సంస్థలు, విద్యా సంస్థలు, ప్రార్థనాలయాలు మొదలగునవి అనేక యూరప్ దేశాలలో, మరియు ఉత్తర అమెరికాలో స్థాపించారు. వారు తాము శాంతి, సౌభాగ్యాలతో అక్కడ నివశించటమే కాకుండా, అక్కడి స్థానికులతో కూడా చక్కటి స్నేహసంబంధాలు, సుహృద్భావ

https://teluguislam.net

వాతావరణము నెలకొల్పారు. పాశ్చాత్యులతో పోలిస్తే ముస్లిముల నేర ప్రవృత్తి చాలా తక్కువ. వీరు చట్టాలను అత్యంత గౌరవంతో పాటిస్తూ శాంతి భద్రతలతో జీవించటానికి ఇష్టపడతారు. యూరప్, మరియు ఉత్తర అమెరికాలో నివసించే ముస్లిములు ఉన్నత విద్యావంతులు. వారు ఆ దేశాల విజ్ఞాన శాస్త్రం, ఆధునిక సాంకేతిక రంగాలలో తమ విశేష కృషిని అందచేస్తున్నారు. వారు ఆ దేశాలలో నెలకొని వున్న సామాజిక, ధార్మిక సంఘములకు కూడా తమ సేవా సంపత్తులు అందించి, ఆ సంఘాల విశిష్ఠతను, కీర్తిని ఇనుమడింపజేస్తున్నారు.

## 1:10. ముస్లిమేతరులు (Non-Muslims)

ముస్లిములు సర్వ మానవాళితో సమానంగా, న్యాయబద్ధంగా వ్యవహరిస్తారు. ఇతర మతస్థులను కూడా ముస్లిములు గౌరవిస్తారు. వాస్తవానికి యూద మత ప్రవక్తలు, క్రైస్తవ మత ప్రవక్తలు, మిగిలిన ప్రవక్తలందరు కూడా ముస్లిములకు కూడా ప్రవక్తలే. ప్రవక్తలందరినీ

**స్పెయిన్ చరిత్ర సూపర్**

**స్పెయిన్ దేశానికి చెందిన యూదులు, క్రైస్తవులు తమపై జరుగుతున్న దౌర్జన్యాలు భరించలేక, వలస వచ్చినపుడు ముస్లిములు వారిని సాదరంగా ఆహ్వానించి, రక్షణ కల్పించారు. వారు ఇస్లాం దేశ రాజధాని (మదీనా) లో స్థిరపడ్డారు. వారు ఇస్లాం దేశములో సకల సుఖశాంతులతో, తమ మత స్వేచ్ఛతో నివసించారు.**

ముస్లిములు సమానంగా గౌరవిస్తారు. భేదభావం చూపరు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం), క్రైస్తవులకు, యూదులకు, ఏ మతాన్నీ విశ్వసించని నాస్తికులకు, ఇంకా విశ్వ మానవాళికి అందరికీ ఆయన ప్రవక్త.



ముస్లిములు-క్రైస్తవులను, యూదులను, వారి ప్రవక్తలను గౌరవిస్తారు. అలాగే వారు కూడా తమను, తమ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)ను గౌరవించాలని కోరుకుంటారు. పవిత్ర గ్రంథం ఖుర్‌ఆన్‌లో క్రైస్తవులను, యూదులను "గ్రంథ ప్రజలు" అని గౌరవంగా సంబోధించటం జరిగింది. విభేదాలు ఉన్న విషయాలు ప్రక్కనబెట్టి, యూదులకు, క్రైస్తవులకు, ముస్లిములకు ఉమ్మడిగా వున్న అంశాలు ఉదాహరణకు, "ఏక దైవాన్ని ఆరాధించటం" వంటి ఉమ్మడి నమ్మకాన్ని సుస్థిరం చేద్దాం రండి అని గ్రంథ ప్రజలను ఆహ్వానించమని ఖుర్‌ఆన్ సూచిస్తున్నది. సమాజ శ్రేయస్సుకు దోహదపడే అంశాలు, సమాజానికి మేలుచేసే విషయాలలో వారితో కలసి పనిచేయమని కూడా ముస్లిములకు సూచన ఉన్నది.

దాదాపు 1400 సంవత్సరాల నుండి మధ్యధరా దేశాలు, ఆసియా, ఆఫ్రికా దేశాలలో ముస్లిములు, క్రైస్తవులు, యూదులు సఖ్యతతో, శాంతి సౌభాగ్యాలతో సహజీవనం సాగిస్తున్నారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) క్రైస్తవులను మదీనాకు ఆహ్వానించి వారితో శాశ్వత సంధి ఏర్పాటు పత్రము తయారు చేయించారు. రెండవ ఖలీఫా అయిన ఉమర్ (రజి) జెరూసలేములో క్రైస్తవుల అధీనములో యున్న చర్చిలో ముస్లిముల సామూహిక నమాజుకు అనుమతించలేదు. ఎందుకంటే ముస్లిములు - క్రైస్తవులు పవిత్రంగా భావించే ఆ చర్చిని స్వాధీనపరచుకోకూడదు అనే ఉద్దేశంతో. వారి సత్ప్రవర్తనను గుర్తించిన క్రైస్తవులు, ఆ చర్చి రక్షణ బాధ్యతలు ముస్లిములకు అప్పగించటమే కాకుండా, ఆ చర్చి తాళపు చెవులు కూడా ముస్లిములకు అందజేశారు. జెరూసలేంలోని ఆ "చర్చి" ఇప్పటికి కూడా ముస్లిముల రక్షణలోనే ఉన్నది.

మధ్యధరా దేశాలలో శిలువ యుద్ధాలు (Crusades) సంభవించినపుడు దాదాపు 200 సంవత్సరముల కాలంపాటు ఆ దేశాలు క్రూసెడర్స్ పాలనలోకి వచ్చాయి. వీరు స్థానిక ప్రజలను అనేక విధాలుగా హింసించారు. చిత్రహింసలకు గురిచేశారు. స్థానిక ప్రజలు అభద్రతా భావంతో

https://teluguislam.net

భయకంపితులై మనుగడ సాగించారు. కాని ఆఖరుకు, సుల్తాన్ సలాహుద్దీన్ అయ్యూబీ వారిని ఓడించి, ఆ ప్రాంతమంతటినీ సర్వ స్వతంత్రీకరించాడు. తనకు బందీలుగా దొరికిన లేక అధీనంలోకి వచ్చిన క్రైస్తవులను, యూదులను సలాహుద్దీన్ ఎంతో గౌరవంగా ఆదరించాడు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ముస్లిము దేశాలలో క్రైస్తవుల అనేక గొప్ప చర్చీలు, యూదుల ప్రార్థనాలయాలు, మిషనరీ విద్యాలయాలు మొదలగునవి ముస్లిముల ప్రార్థనాలయాల (మస్జిద్) ప్రక్కనే ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని ప్రదేశాలలో ముస్లిములకు, ముస్లిమేతరులకు కొన్ని అపోహలు, మనస్పర్థలు ఏర్పడిన సందర్భంలో కూడా ముస్లిములు తమ ప్రార్థనాలయాల ప్రక్కనే ఉన్న చర్చీలు, యూదుల ప్రార్థనాలయాలను చెక్కుచెదరకుండా కాపాడారు. వాటి రక్షణ బాధ్యతలు కూడా ముస్లిములే స్వీకరించారు. ముస్లిమేతరులు, ముస్లిమ్ దేశాలలో చాలా ఆనందంగా జీవించి మంచి అభివృద్ధి సాధించారు. ముస్లిం దేశాలలో సంఖ్యాపరంగా కూడా జనవృద్ధి, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి మనుగడ సాగిస్తున్న ముస్లిమేతరుల ఉనికి, ఇస్లాం మరియు ముస్లిముల చట్టసమత్వం, పరమత సహనం మొదలగు వాటికి తార్కాణంగా నిల్చి ఉన్నాయి. అందరికీ సమాన న్యాయం, పరమత సహనం, సమాన హక్కులు, స్వేచ్ఛ మొదలగు ముఖ్యమైన సుగుణాలు కల్గియుండవలసి నదిగా ముస్లిములకు ఇస్లాం బోధిస్తున్నది. ఆ విధంగా ముస్లిములకు ముస్లిమేతరులకు మధ్య మంచి అవగాహనను నెలకొల్పి విశ్వ ప్రజలంతా కలసి వసుధైక కుటుంబంగా మనుగడ సాగించాలని ఇస్లాం బోధిస్తున్నది. తమ విశ్వాసాల్ని, తమ మత ఆచారాల్ని బలవంతంగా ఎవరిపైననూ రుద్దటం, ఇస్లాం అస్సలు అంగీకరించదు. ఖుర్ఆన్‌లో ఈ విషయం స్పష్టంగా పేర్కొనబడింది.

**"ధర్మ స్వీకరణలో ఎలాంటి బలవంతం, బలాత్కారం లేవు."**

***(ఖుర్ఆన్ - 2. అల్ బఖర : 256)***



# CHAPTER - 2

# ఇస్లామీ పదకోశం

## (Islamic Glossaries)

https://teluguislam.net

ముస్లిమేతరులతో సంభాషించినపుడు ముస్లిములు సాధారణముగా కొన్ని పదాలు, పదబంధాలు వాడుతుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిములందరికీ వారి భాషలకు అతీతంగా, ఇస్లామీయ పదాలు, పద బంధాలు సులభంగా అర్థమౌతాయి. ముస్లిములు తరచుగా వాడే ఈ ఇస్లామీయ పదాలు - పవిత్ర గ్రంథం ఖుర్ఆన్ నుండి మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి బోధనలు లేక మాటల నుండి సమకూర్చబడినవి. ముస్లిములు వ్రాయునపుడు తరచుగా వాడే ఇస్లామీయ సంక్షిప్త పదాలు కేవలము, ముస్లిములకే అర్థమవుతాయి.

అయితే ఇవే మాటలు ముస్లిమేతరులతో సంభాషణ జరిపినపుడు గాని, వ్రాతపూర్వకముగా వారికి లభించినపుడుగాని, వారికి ఈ మాటలకు అర్థం తెలియదు. ఇవి పరభాషా పదాలుగా వారికి తోస్తాయి. కాబట్టి ముస్లిమేతరులకు పై మాటలు మాట్లాడవలసి వచ్చినపుడుగాని, చదువుట లేక వ్రాయుట జరుపవలసి వచ్చినపుడుగాని వారికి సులభంగా అర్థమయ్యేటందుకు వారికి ముస్లిములు తరుచుగా ఉపయోగించే పదాలు, పదబంధాలు, సంక్షిప్తపదాలు (Words, Phrases and Abbrevations) మొదలగు వాటి గురించి వివరంగా తెలుపవలసిన అవసరం ఎంతో ఉంది. ఒకరి భాష మరొకరు సంపూర్తిగా అర్థం చేసుకున్న నాడే, ఒకరి భావాలు మరొకరు ఇచ్చిపుచ్చుకున్న నాడే విశ్వమానవాళి అందరూ శాంతి, సౌభాగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించగలరు.

ఈ పుస్తక రచయితలు, తమ ఈ అధ్యాయంలో ముస్లిములు తరుచుగా వాడే కొన్ని ముఖ్యమైన పదాల సముదాయాలకు సులభమైన, సరియైన అర్థం తెలుపటానికి ప్రయత్నించారు. అందులోనివి కొన్ని మాటలు, వాటి అర్థాలు ఇక్కడ వివరించబడ్డాయి.



## 2:1. అల్లాహ్ (Allah)

విశ్వములోని ప్రతి దానిని సృష్టించిన ఆ సృష్టికర్త పేరే అల్లాహ్. ఆయన కరుణామయుడు, కృపాకరుడు, మహాజ్ఞాని, రక్షకుడూ,

### అల్లాహ్‌కు ఎన్నో ఉత్తమమైన, గొప్పవైన పేర్లు

**ఖుర్ఆన్‌లో అల్లాహ్‌కు గల 99 ఉత్తమమైన, గొప్పవైన పేర్లు తెలుపబడ్డాయి. వాటిలో ఏ పేరుతోనైనా ముస్లిములు అల్లాహ్‌ను, ఆయన ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. ఆయన కరుణా కటాక్షాలకు, ఆయన ప్రసాదితాలకు కృతజ్ఞతలు చెల్లించుకుంటారు. ఆయన యెడల తాము నిర్వర్తించవలసిన బాధ్యతలు, పాటించవలసిన ఆజ్ఞలను గుర్తుకు తెచ్చుకుంటారు. విశ్వ మానవాళి పట్ల అల్లాహ్‌కు గల బాధ్యతను గూర్చి తెలుసుకుంటారు.**

సర్వశక్తిమంతుడు. దేవుడూ, క్షమాశీలి, అన్ని సమకూర్చేవాడు, ఉపాధిప్రదాత, పరమ పవిత్రుడు, సర్వలోకపాలకుడూ, యజమాని, అన్నీ తెలిసినవాడూ, అన్నీ వింటున్నవాడూ, అన్నీ చూస్తున్నవాడూ, అత్యంత విశిష్ఠమైనవాడూ, వివేచనాపరుడు, ప్రేమమూర్తి, ఆదిలో ఉన్నవాడూ, సృష్టి నాశనం తరువాత కూడా మిగిలి ఉండేవాడూ, మధ్యలో ఉండేవాడు (ఆదిమధ్యాంతరహితుడు).

## 2:2. - ముహమ్మద్ (సఅసం) - Muhammad (SAS)

అల్లాహ్ ధర్మ శాంతి సందేశములను, ఆజ్ఞలను విశ్వమానవాళికి అందించుటకు, సరియైన దిశా నిర్దేశం చేయుటకు అల్లాహ్‌చే పంపబడ్డ చిట్ట చివరి దైవప్రవక్త, దైవసందేశహరులే ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం). ముహమ్మద్ (స) క్రీ.శ. 570లో అరేబియా దేశంలోని

https://teluguislam.net

'మక్కా' నగరంలో జన్మించారు. 40 సంవత్సరముల వయస్సులో అల్లాహ్ ఈయన్ని ప్రవక్తగా నియమించి, తన దూత జిబ్రయీల్ (గాబ్రియేలు) ద్వారా తన మొదటి సందేశాన్ని అందించాడు.

**విశ్వ మానవ చరిత్రలో అత్యంత ప్రముఖులు**

**ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఒక మహాప్రవక్త, సందేశహరుడు, ఒక మంచి భర్త, ఒక మంచి తండ్రి, మంచి నాయకుడు, మంచి రాజకీయవేత్త, సంస్కారవంతులు. ఎంతో క్రూరులైన అరబ్ జాతిని సమూలంగా సంస్కరించిన మహా సంఘ సంస్కర్త ఆయన. తనకు పూర్వం అవతరించిన ప్రవక్తల, సందేశ హరుల బోధనలు, ఆజ్ఞలు, సూచనలు మొదలగు వాటినన్నింటినీ ధృవపరచటానికీ, ప్రజలకు సరియైన దిశానిర్దేశం చేయటానికి ఆయన పంపబడ్డారు. విశ్వ మానవ చరిత్రలో అత్యంత ప్రాము ఖ్యత, కీర్తి గడించిన వ్యక్తిగా లిఖించబడ్డారు.**

ప్రవక్త ముహమ్మద్ (సఅసం) అరేబియా దేశంలోని మక్కా మరియు మదీనా నగరాలలో నివశించినపుడు, ఆయనకు అల్లాహ్ సందేశములు నిరంతరముగా అందజేయబడ్డాయి. ప్రవక్త ముహమ్మద్ (సఅసం), తన 63వ యేట, మదీనాలోని తన స్వగృహంలో పరమపదించారు. ఆయన పవిత్ర సమాధి మదీనాలోని శుభప్రద మస్జిద్ నబవీకు ఆనుకొని ఉన్నది.

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) జీవితాంతమూ చాలా ఉన్నతంగా, నిజాయితిగా, ఆదర్శవంతముగా జీవించారు. అరేబియా ప్రజలు ఆయన సత్య సంధతను, నిజాయితీను గుర్తించి ఆయనను "సాదిఖ్" (సత్యవంతుడు) అనీ, "అమీన్" (నిజాయితీపరుడు) అని పిలిచేవారు. ఆయన బోధనలను వ్యతిరేకించిన శత్రువులు కూడా



ఆయన వ్యక్తిగత గుణగణములను, నిజాయితీని గురించి గొప్పగా ప్రస్తావించేవారు.

అల్లాహ్ నుండి తనకు అందజేయబడిన సందేశములను ఆయన యధాతథంగా ప్రజలకు బోధించటమే కాకుండా, తాను స్వయముగా వాటిని ఆచరించి చూపేవారు.

## 2:3. ఇస్లాం (Islam)

"ఇస్లాం" అనేది ఒక అరబిక్ పదం. అరబిక్ పదాలైన "సిల్మ్" మరియు "సలాం" (Silm and Salam) అనే మాటల నుండి "ఇస్లాం" అనే మాట పుట్టింది. ఇస్లాం అంటే శాంతి, శుభాకాంక్షలు తెలుపటం, అభివాదం చేయటం, విధేయత, విశ్వాసము కలిగియుండటం, విశ్వ సృష్టికర్తకు స్వయం సమర్పణము అనే అర్థాలున్నాయి.

**ముస్లిములకు నచ్చని పదాలు అవి**

**ఇస్లాం ధర్మాన్ని ముహమ్మదీయ మతం అని అపోహపడరాదు. నిజానికి 'మహమ్మదీయ మతం' అనేది ప్రజల మధ్య ఒక అపార్థం సృష్టించటానికి వాడబడిన పదం. "ఇస్లాం" అంటే 'మహమ్మదీయ మతం' అనే వాదనతో ప్రపంచంలోని ఏ ముస్లిమూ ఏకీభవించడు. ఆ విధంగా ప్రజల్లో అపోహలు, అపార్థాలు జనించటాన్ని ఏ ముస్లిమ్ కూడా ఇష్టపడడు.**

విశ్వ మానవులకు పరిచయం చేయబడ్డ అత్యాధునికమైన, ఆధ్యాత్మికమైన జీవన విధానమే 'ఇస్లాం'. రంగు, రూపురేఖలు, ప్రాంతీయత, లింగ, జాతి, భాష, సామాజిక స్థితిగతులకు అతీతంగా మానవులందరూ ఆచరించదగ్గ ధర్మమే 'ఇస్లాం'.

https://teluguislam.net

వాస్తవానికి మొట్టమొదటి ప్రవక్త ఆదం (అలైహిస్సలాం) నుండి, ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం), ఇస్మాయీల్ (అలైహిస్సలాం), ఇస్హాఖ్ (అలైహిస్సలాం), మూసా (అలైహిస్సలాం), ఈసా (అలైహిస్సలాం) మరియు చిట్టచివరి దైవప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) వరకు ప్రతి ప్రవక్త విశ్వ మానవాళికి పరిచయం చేసిన ఒకే ఒక్క ధర్మం పేరే 'ఇస్లాం.'

## 2:4. ముస్లిములు (Muslims)

ఉత్తర అమెరికాలో 5 నుండి 8 మిలియన్ ముస్లిములు అక్కడి స్థానికులైన ముస్లిమేతర సోదరులతో శాంతి, స్నేహ సంబంధాలతో కలసిపోయి జీవిస్తున్నారు. అక్కడ స్థిరనివాసం ఏర్పరచుకున్న ఉన్నత విద్యావంతులైన ముస్లిములు, అక్కడి సమాజ అభివృద్ధికి పాటుపడుతూ ఆర్థిక, సామాజిక, సాంకేతిక సహాయ, సహకారాలు అందిస్తున్నారు. తాము నివసిస్తున్న దేశ ప్రగతికి వారు అహర్నిశలు పాటుపడుతున్నారు.

**అరబ్బుల్లోనూ ఇతర మతాల వారు**

**ఎవరైతే ఇస్లాం బోధనల్లో, ఇస్లాం ధర్మమార్గాలలో విశ్వాసం కలిగి వాటి ప్రకారం నడుచుకుంటారో వారే "ముస్లిములు". ఒక్క బిలియన్ - 100 కోట్లకు మించి ఉన్న ముస్లింలు ప్రపంచం అంతటా అన్ని దేశాలలో నివసిస్తున్నారు. ముస్లిములంటే అరబ్బులు అని చాలామంది అపోహపడతారు. నిజానికి అరబ్బులు అందరూ ముస్లిములు కారు. అరబ్బులు అధిక శాతం మంది ముస్లిములు అయినప్పటికీ, వారిలో కూడా కొంతమంది క్రైస్తవులు, యూదులు, అగ్ని పూజారులు, ఇతర మతాలకు చెందినవారు ఉన్నారు.**



మహమ్మదీయ మతమే (Mohammadanism) ఇస్లాం మతము అనే అపోహను ముస్లిములు నిర్ద్వంద్వముగా ఖండిస్తారు. అనేక అపార్థాలకు అవకాశమిచ్చే ఇటువంటి మారుపేరును ప్రపంచంలోని ఏ ముస్లిము కూడా ఇష్టపడదు. అల్లాహ్‌కు స్వయం సమర్పణ చేసుకొని, అల్లాహ్ నిర్దేశించిన రుజుమార్గంలో నడిచేవారినే ముస్లిములంటారు.

దివ్యఖుర్ఆన్‌లో కూడా కొన్ని చోట్ల-అల్లాహ్ పట్ల విశ్వాసం కలిగి వుండి, ఆయన ఆజ్ఞలను, సందేశములను మనస్ఫూర్తిగా విశ్వసించి తనను తాను అల్లాహ్‌కు సమర్పించుకున్న విశ్వాసులను సూచించటానికి "ముస్లిం" అన్న పదం వాడబడింది. ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారికి ముందు కూడా విశ్వాసులను సూచించటానికి "ముస్లిం" అన్న పదం వాడబడింది. కాబట్టి ముస్లిములను 'ముహమ్మదీయులు' అని పిలవటం సమంజసం కాదు.

ఖుర్ఆన్‌లో ముహమ్మద్ (సఅసం)కు పూర్వం అవతరించిన చాలా మంది ప్రవక్తలను, అనగా నూహ్ అలైహిస్సలాం (నోవహు)ను, ఇబ్రాహీం అలైహిస్సలాం (అబ్రహాము)ను, మూసా అలైహిస్సలాం (మోషే)ను మరియు ఈసా అలైహిస్సలాం (యేసు)ను కూడా ముస్లిములుగా సంబోధించడం జరిగింది.

## 2:5. దివ్య ఖుర్ఆన్ (Quran)

ఇస్లామీయ ధర్మగ్రంథాన్ని "ఖుర్ఆన్" అంటారు. ఇది అల్లాహ్ సందేశములతో కూడివున్న దివ్యగ్రంథం. ఈ సందేశములు (ఖుర్ఆన్) అల్లాహ్ నుండి ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారికి దైవదూత జిబ్రాయీల్ (గాబ్రియేలు) ద్వారా - 23 ఏళ్ళపాటు నిరంతరాయంగా అందచేయ బడింది. ప్రపంచంలో ఒకే ఒక్క ఖుర్ఆన్ అవతరించింది మరియు అది అరబిక్ భాషలో ఉన్నది. పవిత్ర గ్రంథం ఒకే ఒక్క పాఠ్య గ్రంథం, ఒకటే భాష (అరబిక్), ఒకటే శైలిలో అవతరించింది. ప్రతి నిత్యము

https://teluguislam.net

కోట్లమంది ముస్లిములు తమ ప్రార్థనలలో ఖుర్‌ఆన్‌ను స్మరించు కుంటారు.

పవిత్ర గ్రంథం ఖుర్‌ఆన్ 114 సూరాలుగా (అధ్యాయాలుగా) కూర్చ బడింది. ఖుర్‌ఆన్ చదివేటప్పుడు, తిరిగి ఖుర్‌ఆన్‌ను బోధించునపుడు నిర్ణయించిన కొన్ని ఆదేశాలను తప్పక పాటించాలి. పరిశుద్ధంగా, పరిశుభ్రంగా ఉన్న సమయములలోనే ఖుర్‌ఆన్‌ను ముట్టుకోవటంగాని, చదవటంగాని, బోధించటం గాని చేయాలి.

## 100 శాతం అనువాదం అసాధ్యం

**పవిత్ర గ్రంథం ఖుర్‌ఆన్‌ను అరబిక్ నుండి ఇతర భాషలలోనికి అనువాదం చేయటం చాలా కష్టం. ఎందుకంటే ఖుర్‌ఆన్‌లోని ప్రతి వాక్యమూ అల్లాహ్‌చే పలుకబడ్డ వాక్యము. అల్లాహ్ నోటి వెంట వచ్చిన పవిత్ర వాక్యములను యథాతథంగా అన్య భాషల లోకి మార్చటం అసాధ్యం. ఎవరైనా చాలా శ్రద్ధతో ఖుర్‌ఆన్‌ను ఇతర భాషలలోకి అనువదించినా వారు కేవలము ఆ వాక్యముల (ఆయత్) అర్థాన్నే వివరించగలరు గాని, ఖుర్‌ఆన్ యొక్క భావ గాంభీర్యతను, ఖుర్‌ఆన్ వాక్యముల పొందికను, శైలిని ప్రస్ఫు టింపజేయలేరు.**

ఖుర్‌ఆన్ ప్రామాణికత, సంపూర్ణత గ్రంథ రూపంలో నిక్షిప్తమై ఇస్లాం ధర్మ అధికారిక పార్య గ్రంథంగా గుర్తింపు పొందింది.

పవిత్ర గ్రంథం ఖుర్‌ఆన్ అత్యున్నత సాహితీ విలువలు కలిగిన సమగ్రమైన గ్రంథం. సమాజంలోని స్త్రీ – పురుషుల జీవన సరళిని సూచించుటయే గాక వారు ఎదుర్కొనే ఎన్నో సమస్యలకు పరిష్కారం సూచిస్తుంది. దివ్య ఖుర్‌ఆన్ ప్రజలందరికి మార్గదర్శనము చేయటానికి



అన్ని విషయాలలో అనగా ధార్మిక, సామాజిక, ఇతర వ్యవహారములలో కూడా సరియైన సూచనలు ఇచ్చి, పరిష్కార మార్గం చూపేందుకు ఖుర్‌ఆన్ సర్వదా దోహదపడుతుంది.

పవిత్ర గ్రంథం ఖుర్‌ఆన్‌కు దాని ప్రాశస్త్యం తెలిపే పేర్లు చాలా ఉన్నాయి. అందులో కొన్ని ఇక్కడ పేర్కొనటం జరిగింది.

1. అల్ కితాబ్ = గ్రంథం
2. అల్ బయాన్ = వివరణ
3. అల్ ముబారక్ = శుభదాయకం
4. అల్ ముసద్దిక్ = సత్యాన్ని ధృవపరిచేది
5. అన్ నూర్ = కాంతి
6. అల్ బసాయిర్ = జ్ఞాన ప్రకాశం
7. అల్ రహమత్ = కారుణ్యం
8. అల్ హుక్మ్ = న్యాయ శాసనం
9. అల్ హఖ్ = సత్యము
10. అల్ ఫుర్ఖాన్ = గీటురాయి
11. అల్ జిక్ర్ = జ్ఞాపిక
12. అల్ అజీజ్ = శక్తివంతమైనది
13. అల్ మజీద్ = గౌరవనీయమైనది
14. అల్ కరీమ్ = ఘనత గలది
15. అల్ మర్ఫూఅ = ఉన్నతమైనది
16. అల్ ముతహ్హర్ = పరిశుద్ధమైనది
17. అల్ నీమత్ = గొప్ప వరం

పవిత్ర గ్రంథం ఖుర్‌ఆన్ అల్లాహ్ సందేశములను విశదీకరించింది. మంచీ చెడుల మధ్యనున్న భేదం, జ్ఞాపిక, హెచ్చరిక, న్యాయం, తీర్పు, విజ్ఞానం, మార్గదర్శనం, సందేశము, దయాకారుణ్యాలు, ఉత్సాహం,

https://teluguislam.net

మంచితనం, విషయబోధిని, అల్లాహ్ మనకు సమకూర్చిన ప్రసాదితాలు, అల్లాహ్ పాలన, పోషణ, జ్ఞాన కాంతి, నీతీ నిజాయితీ, అల్లాహ్‌తో మానవుల ఆత్మలు చేసుకొన్న ఒడంబడిక మొదలగు అనేక విషయాల గురించి విస్తారంగా వివరంగా విపులీకరించింది.

ఔదార్యం, ఔన్నత్యం, సర్వోన్నతమైన, కల్మషం లేని, పవిత్రమైన, అద్భుతమైన, ఆశీర్వదించబడిన గ్రంథరాజంగా దివ్య గ్రంథం ఖుర్‌ఆన్ పేర్కొనబడింది. ఆది నుండి మానవులకు అల్లాహ్ అందజేసిన సందేశము లను, బోధనలను ఖుర్‌ఆన్ ధ్రువీకరిస్తుంది. ఖుర్‌ఆన్‌కు ఆపాదించిన గుణాలు, ప్రత్యేకతలు కాలపరీక్షకు తట్టుకొని అవన్నీ యదార్థములని రుజువు చేయబడ్డాయి. ఖుర్‌ఆన్ బోధనలను ఆకళింపు చేసుకొని వాటిని మనస్ఫూర్తిగా, విశ్వాసముతో ఆచరించినవారే నిజమైన విశ్వాసులు (ముస్లిములు).

**మానవులందరి ఉమ్మడి సంపద**

**దివ్య ఖుర్‌ఆన్ ఏ ఒక్క జాతికోసమో లేక ఏ మతం కోసమో అవతరించిన గ్రంథం కాదు. అది విశ్వమానవాళి కొరకు అవత రించిన గ్రంథం. మానవుల రంగు, జాతి, ప్రాంతం, ధర్మం, భౌగోళిక సరిహద్దులకు అతీతంగా దివ్యఖుర్‌ఆన్ అందరి ఉమ్మడి సొత్తు.**

ఖుర్‌ఆన్ మానవ జీవన లక్ష్యాన్ని సరిగ్గా నిర్దేశించింది. మనలను సృష్టించిన సర్వోన్నతుడైన అల్లాహ్ సూచించిన రుజుమార్గంలోనే నడుస్తూ, ఏకైక దేవుడైన అల్లాహ్‌నే ఆరాధిస్తూ, ఆయన ఆజ్ఞలను శిరసావహిస్తూ మనం జీవించాలి. అల్లాహ్ ఈ పవిత్ర జీవన విధానాన్ని నిర్దేశించింది మన మేలుకొరకే. మనలను నరక బాధల నుండి తప్పించి,



స్వర్గలోక ప్రవేశానికి అర్హులు చేయటానికే ఆయన మనకు నీతివంతమైన జీవిత విధానం సూచించాడు. ఒక వ్యక్తి విజయం సాధించాడు అంటే ఇహలోకంలోని విజయాలు కాదు. ఒక వ్యక్తి విఫలమయ్యాడు అంటే ఇహలోకంలోని ఓటములు కాదు. పరలోకంలో స్వర్గప్రవేశానికి అర్హుడు కావడమే నిజమైన విజయం. నరకానికి పోయినవాడే వాస్తవంగా విఫలుడు అని ఖుర్‌ఆన్ స్పష్టంగా బోధిస్తున్నది.

మహోన్నతుడైన అల్లాహ్ సూచించిన నీతివంతమైన, ధార్మిక జీవి తాన్ని విడనాడి, తమ సంపద, తమ భోగభాగ్యాల్లో నిత్యం తేలియాడుతూ తమ జీవితాన్ని వృధాగా గడిపినవారు పశువులుగా, పశువులకంటే కూడా హీనమైనవారుగా పరిగణింపబడతారు. అల్లాహ్ సందేశములను, ఆయన ఆజ్ఞలను పాటించకుండా అవిధేయతతో మసలినవారు, “చనిపోయినవారు, చెవిటివారు, మూగవారు మరియు గుడ్డివారు” వంటి వారని ఖుర్‌ఆన్ పలుమార్లు ప్రస్తావించింది. అల్లాహ్ యెడల అపార విశ్వాసం కలిగి, మనస్ఫూర్తిగా ఆయన ఆదేశములను ఆచరించే వారే “నిజంగా జీవించి ఉన్నవారు, నిజంగా వినగలుగు తున్నవారు. నిజంగా మాట్లాడగలుగు తున్నవారు. నిజమైన చూపు కలిగినవారు.” మానవుడు బ్రతకటానికి అతడు శ్వాసించే గాలి, నీరు, ఆహారం మొదలగు భౌతిక అవసరాలకంటే పవిత్ర ఖుర్‌ఆన్‌ను నేర్చుకోవటం, చదవటం, ఆచరిం చడం మొదలగు వాటికి మొట్టమొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. ఎందుకంటే అవి లేకుండా జీవితం వ్యర్థం, పరలోకంలో శిక్ష ఖాయం.

## 2:6. హదీసు (Hadith)

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి ఉపదేశ ములు, సాంప్రదాయములు మొదలగు వాటిని “హదీసు” (Hadith) లంటారు. పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రవక్త ముహమ్మద్

https://teluguislam.net

(సఅసం)గారి నిజ వివరణలు, మాటల అర్థాలు, ఉదాహరణలు మొదలగు విషయాలే హదీసులలో పొందుపర్చబడినవి. ప్రవక్త (స)గారి బోధనలను గ్రంథరూపంలో హదీసులుగా భద్రపరచటం జరిగింది.

ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి హదీసు సంకలన గ్రంథాల్లో ప్రఖ్యాతిగాంచినవి ఇవి : ఇమామ్ అల్ బుఖారీ గారి హదీసు గ్రంథం, ఇమామ్ ముస్లిమ్, ఇమామ్ నసాయి, ఇమామ్ అబూదావూద్, ఇమామ్ తిర్మిజీ మరియు ఇమామ్ ఇబ్నెమాజ హదీసు గ్రంథాలు.

## 2:7. సున్నత్ (Sunnah)

ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి అలవాట్లు, దినచర్యలు, సాంప్రదాయకమైన వస్త్రధారణ, వారి మాట ఉచ్చారణ, శైలి, వారి నడక, వారి నిద్ర, వారి ప్రార్థనా పద్ధతులు, వారి జీవిత విధానములను "సున్నత్" అంటారు. ఎక్కడైనా "సున్నత్" అనేమాట వాడబడిందీ అంటే అది పూర్తిగా ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారికే అన్వయించబడినదనీ, ఆయననే సూచిస్తున్నదనీ అర్థం. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి మాటలు, ఆచరణలు మరియు ఆయన జీవిత విధానాన్నే "సున్నత్" అంటారు. వారి హదీసులు కూడా "సున్నత్"లో ఒక భాగమే.

**రెండు ఆధారాలు**

**ఇస్లాం రాజ్యాంగంలో, న్యాయ పరిధికి ఆధారాలు రెండు. వాటిలో ఒకటి: పవిత్ర గ్రంథం ఖుర్‌ఆన్, రెండవది : "సున్నత్".**

పవిత్ర గ్రంథం ఖుర్‌ఆన్ బోధనలను "సున్నత్" ధృవపరుస్తుంది. దానిలోని విషయాలను స్పష్టంగా, వివరంగా వివరిస్తుంది. కొన్ని వాక్యములను ఉదాహరణలతో సహా అన్వయింపజేస్తుంది. కొన్ని వాక్యములకు



గల గూఢార్థములు తెలుపుతుంది. ఇంకా ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడని విషయాలలో ఆదేశములతో కూడిన సూచనలిస్తుంది.

ఇస్లాం రాజ్యాంగంలో, పరిపాలనలో అత్యున్నత స్థానం, అధికారిక స్థానం కలిగిన వస్తువు "సున్నత్". ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ అనేక సందర్భాలలో ముస్లిములను ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి బోధనలను పాటించమని ఆజ్ఞాపించి వున్నాడు.

## 2:8. సీరత్ (Sirah)

ప్రవక్త ముహమ్మద్ (సఅసం)గారి గురించి, వారి ఔన్నత్యాన్ని గురించి, వారి జీవిత చరిత్ర గురించి, కఠినాతి కఠిన సమస్యలు ఎదురైనపుడు ప్రవక్త ముహమ్మద్ (సఅసం) వాటిని ఎదుర్కొని సామరస్యపూర్వకంగా వాటిని పరిష్కరించిన పద్ధతుల గురించి ప్రవక్త గారి సహచరులు (సహాబీలు) వివరంగా వ్రాసిన గ్రంథములనే "సీరత్" (Sirah) అంటారు. ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి జీవిత చరిత్ర వ్రాసిన సీరత్‌లలో అత్-తబరి, ఇబ్నె ఇస్‌హాఖ్ మరియు ఇబ్నె హిషామ్ వ్రాసిన గ్రంథములు ఉన్నతమైనవిగా, ఉత్తమమైనవిగా పరిగణించబడతాయి.

ముస్లిములు తమ దైనందిన కార్యక్రమాలలో ఎదుర్కొనే అనేక సమస్యలకు, విపత్కర పరిస్థితులకు ఉత్తమ పరిష్కార మార్గం ఈ సీరత్‌ల ద్వారా పొందవచ్చు.

## 2:9. "ఫిక్‌హ్" (Fiqh)

'ఫిక్‌హ్' అంటే-ఇస్లాం ధర్మం గురించి మంచి అవగాహన, జ్ఞానం, ఇస్లాం ధర్మ శాస్త్రములలో విశేష ప్రాముఖ్యత కలిగి వుండటం అని అర్థం. వీటిలో బాగా ప్రావీణ్యత కలిగియున్న వ్యక్తిని ఫకీహ్ (Fakih)

https://teluguislam.net

అని అంటారు. ఫకీహ్ ఇస్లామిక్ న్యాయశాస్త్రంలో కూడా విశేష ప్రతిభ కలిగి వుంటారు.

'ఫకీహ్' అని పిలువబడే విద్వాంసులు ఇస్లామీయ న్యాయచట్టం-షరియత్ పరిధిలో కొన్ని న్యాయమైన తీర్పులు ఇచ్చే అధికారం కలిగి యుంటారు.

ముస్లిముల చరిత్రను పరిశీలిస్తే 'ఫిఖహ్'లో మంచి పండితులు, విద్యా వేత్తలు చాలామంది ఉన్నారు. వారిలో నలుగురికి వారి బోధనల కారణంగా మంచి ప్రజాదరణ లభించింది. వీరు నాలుగు గొప్ప విద్యా సంస్థలు స్థాపించి ముస్లిములకు ఇస్లాం గురించి బోధించారు. వారి పేర్లు ఇమామ్ అబూ హనీఫా, ఇమామ్ మాలిక్, ఇమాం షాఫయి, మరియు ఇమామ్ అహ్మద్.

ఇస్లామీయ ఆదేశాలు, కార్యాలు, ఆజ్ఞలు అన్నీ ఈ దిగువలో తెలిపిన ఐదు రకాల్లో నుండి ఏదో ఒకటి అయి ఉంటాయి.

### (1) ఫర్జ్ (విధిగా చేయవలసినది)

ప్రతి ముస్లిము ప్రతీ రోజూ తప్పనిసరిగా 5 పూటలు నమాజు ఆచరించాలి. ఫర్జ్‌కు చెందిన ఈ ఆజ్ఞ పాటించినట్లయితే మంచి పని (పుణ్య కార్యం) గానూ, ఆచరణలో విఫలమైతే చెడ్డకార్యం (పాపం) గానూ పరిగణించబడుతుంది.

అబూ హనీఫా "వాజిబ్" (Wajib) అనే ప్రత్యేకమైన రకమునకు చెందిన ఆదేశము కూడా పరిచయం చేశారు. వాజిబ్ అనునది "ఫర్జ్"కు "ముబాహ్" (అనుమతించబడినది)కు మధ్యస్తంగా ఉండే ఆదేశం.

### (2) సిఫారసు చేయబడింది - లేక సూచించబడింది-Mandub - Recommended

ఫిక్హ్‌కు చెందిన ఈ రకమునకు చెందిన ఆదేశములను ముస్లిములు



అదనముగా చేయవలసినదిగా ఆదేశించటమైనది. ఉదాహరణకు "జుహ్ర్" (Midday) నమాజు, మగ్‌రిబ్ (Sunset) నమాజులలో అదనముగా కొన్ని నమాజులు నిర్దేశింపబడ్డాయి. ఈ ఆదేశములు పాటించి అదనపు నమాజులు నిర్వహిస్తే అది మంచికార్యం (పుణ్యం)గా భావించబడుతుంది కాని పాటించకపోతే అది చెడు కార్యం (పాపం)గా మాత్రం పరిగణించబడదు.

### (3) అనుమతించబడినవి (Mubah - Allowed)

ఫిక్హ్‌కు చెందిన ఈ రకము ఆదేశములు ప్రజల అభీష్టానికి వదలివేయబడ్డాయి. ఉదాహరణకు ఆపిల్ లేక బత్తాయి వంటి ఫలములు తినటం. ఈ ఆదేశములను అమలుపర్చటంలో ఎటువంటి పుణ్యంగాని, ఆచరించనట్లయితే ఎటువంటి పాపం గాని ఉండదు.

ఎవరైనా ముబాహ్‌కు చెందిన ఆదేశములను ముబాహ్ నుండి ఫర్జ్, మందూబ్, మక్రూహ్, హరామ్‌లకు మార్చుకోవచ్చు. కొన్ని ఇతర కారణములు కూడా ముబాహ్ స్థితిని మార్చవచ్చు. ఉదాహరణకు ముబాహ్‌ను ఆచరిస్తే, హాని జరుగుతుంది అని భావించినపుడు అది "హరామ్"గా మారవచ్చు. ముబాహ్ ఆదేశములను పాటిస్తే "ఫర్జ్" అవుతుంది అని భావించినపుడు అది ఫర్జ్‌గా కూడా మారవచ్చు.

### (4) అసహ్యం కలుగచేసేది (Makruh-Hated)

ఫిక్హ్‌కు చెందిన ఈ ఆదేశములు అనగా గోళ్ళు పెంచుట, కడుపుమీద భారం వేసి బోర్లాపండుకొనుట మొదలగునవి. అసహ్యం కలుగజేసే ఇటువంటి పనులు చేయకపోవటం మంచి పనిగా భావించబడుతుంది. ఒకవేళ చేసినా పాపంగా మాత్రం భావించబడదు. అవాంఛనీయ కార్యం అంతే.

https://teluguislam.net

## (5) నిషేధితాలు - నిషేధించబడ్డ పనులు (Haram, Prohibited)

ఫిక్హ్‌కు చెందిన ఈ రకము ఆదేశాలు అనగా అబద్ధం చెప్పటం, దొంగతనము చేయటం మొదలగునవి ముస్లిములకు నిషిద్ధ కార్యములుగా నిర్దేశించబడ్డాయి. నిషేధిత కార్యములు చేస్తే మహా పాపంగానూ, చేయకపోతే మంచి కార్యములుగానూ భావించబడుతుంది.

ఇమామ్ అబూ హనీఫాగారు, హరాంకు మక్రూహ్‌కు మధ్యస్థమైన ఇంకో రకానికి చెందిన "కరాహత్ తహ్రీమియ్యాహ్" అనే ఆదేశములను పరిచయం చేశారు. "కరాహత్" అనే ఈ ఆదేశము కూడా మక్రూహ్‌కు చెందినది. హరామ్‌కు సమానమైనది.

## 2:10. షరీయత్ - ఇస్లామీయ శాసనాంగం (Shariah)

షరీయత్ (ఇస్లామిక్ రాజ్యాంగము/చట్టం) అనే పద మూలాలు, మరి దానికి సంబంధించిన మరికొన్ని మాటలు అరబ్బీ పదాలు షర్అ, షిరాత్ మరియు తష్రా నుండి ఏర్పడ్డాయి. షరీయత్ అనునది ఇస్లామీయ ధార్మిక చట్టాన్ని అనుసరించి రూపొందించి అంగీకరించబడిన ఇస్లామిక్ రాజ్యాంగము.

చట్టాలను, ధర్మశాస్త్రాన్ని సక్రమంగా అమలుచేసే అధికారం ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధుల ప్రభుత్వం చేతిలో ఉంటుంది. ఈ ప్రజా ప్రతినిధులు "ఖుర్ఆన్" మరియు ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి "సున్నత్"ల పరిధిలో, వాటి ఆధారంగా మాత్రమే ఎన్నుకోబడతారు. ఇలా రూపొందింపబడిన ఇస్లామిక్ రాజ్యాంగము చట్టములనే "షరియత్" అంటారు.



## 2:11. నబి-ప్రవక్త (Nabi)

"నబి" అన్న మాటకు ప్రవక్త అని అర్థం. అల్లాహ్ నుండి ఎవరికైతే సందేశములు, ఆజ్ఞలు అందచేయబడతాయో అటువంటి వ్యక్తిని "నబి" (ప్రవక్త) అంటారు. అయితే ఆ సందేశములు అన్నీ వ్రాత పూర్వక గ్రంథంగా ఉండనవసరం లేదు. అల్లాహ్ తన సందేశములు, ఆజ్ఞలు అందచేసి, తమ ప్రజలకు వాటిని బోధించమని నిర్దేశిస్తే అటువంటి ప్రవక్తను "సందేశహరుడు" (రసూల్) అని అంటారు. కాబట్టి ప్రతి సందేశహరుడు ప్రవక్తయేగాని, ప్రతి ప్రవక్త సందేశహరుడు కాదు.

### ముహమ్మద్ (స) అంతిమ దైవప్రవక్త

ప్రవక్త ముహమ్మద్ (సఅసం) తరువాత మరి వేరే ప్రవక్త లేక సందేశహరుడిని పంపటం జరుగదని, ప్రవక్త ముహమ్మద్ (సఅసం) వారే అంతిమ దైవప్రవక్త మరియు సందేశహరులు అని స్పష్టపర్చబడింది.

## 2:12. రసూల్ - సందేశహరుడు (Rasool)

"రసూల్" అన్న మాటకు అర్థం "సందేశహరుడు" అని అర్థం. అల్లాహ్ విశ్వమానవాళికి తన సందేశములను, ఆదేశాలను అందించటానికి అనేకమంది ప్రవక్తలను పంపించాడు. కాని వారిలో కేవలం 25 మంది ప్రవక్తల పేర్లు మాత్రమే పవిత్ర గ్రంథం ఖుర్ఆన్‌లో పేర్కొనబడ్డాయి. ఖుర్ఆన్‌లో పేర్కొన్న 25 మంది ప్రవక్తలలో ఐదుగురు దృఢ చిత్తులు (ఉలుల్ అజ్మ్ మినర్రుసుల్)గా పేరుమోశారు. వీరి పేర్లు నూహ్ అలైహిస్సలాం (నోవహూ), ఇబ్రాహీమ్ అలైహిస్సలాం (అబ్రహాము), మూసా అలైహిస్సలాం (మోషే), ఈసా అలైహిస్సలాం (యేసు) మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్).

https://teluguislam.net

## 2:13. ఖలీఫా - ప్రతినిధి (Khalifh)

"ఖలీఫ్" అన్న మాటకు ఒకరి వెనుక వచ్చేవాడు అని అర్థం. మానవుడు భూలోకంలో సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క ఖలీఫా. అంటే అల్లాహ్ ప్రవక్తల ద్వారా తనకు లభించిన ఆదేశాలను తరతరాలుగా అమలు చేస్తూ పోతాడు. అందులో తన ముక్తిని వెతుక్కుంటాడు. అమీర్ అల్ మామినీన్ (Amir Al-Muiminin) అన్నది "ఖలీఫా"అనే పదానికి మరొక పర్యాయపదం. 'ఖలీఫా' అన్నా, 'అమీర్ అల్ మూమినీన్' అన్నా అర్థం ఒకటే. ప్రవక్త ముహమ్మద్ (స) పరమపదించాక, ఆయన స్థానంలో

### మార్గదర్శక ఖుర్ఆన్

**ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి తరువాత విశ్వాసుల, ప్రజల నాయకత్వ బాధ్యతలు నిర్వహించిన వారిని 'ఖలీఫా'లు అంటారు. వారు ముస్లిమ్ ప్రజలకు నాయకులుగా ఎన్నుకోబడతారు. విశ్వాసుల, ప్రజల నాయకుడిగా అధికారం కలిగి వుండటమే కాకుండా, ప్రజలకు సరియైన దిశానిర్దేశం చేస్తూ, వారిని అల్లాహ్ సూచించిన రుజుమార్గంలో నడిపే బాధ్యత కూడా ఖలీఫాలకే కల్పించబడింది.**

రాజ్యపాలనా బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకొని, ప్రవక్త (స)గారి ఆశయాల మేరకు నీతి నిజాయితిలకు కట్టుబడి పాలన చేసిన వ్యక్తి, "విశ్వాసుల నాయకుడు" అని అర్థం.

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తరువాత ఖలీఫాలుగా గురుతరమైన బాధ్యతలు నిర్వహించి, ముస్లిము ప్రజలను అభివృద్ధి పథంలోకి నడిపిన ఖలీఫాలు, అబూ బకర్ సిద్దీఖ్, ఒమర్ ఇబ్నె ఖత్తాబ్, ఉస్మాన్ ఇబ్నె అఫ్ఫాన్ మరియు అలీ ఇబ్నె అబూతాలిబ్ (ర.అన్హుమ్). ఈ నలుగురికీ "అల్ ఖులఫా అర్ రాషిదూన్" అన్న



బిరుదు ముస్లిములు వీరికి కల్పించారు. "మార్గ నిర్దేశకం చేసిన ఖలీఫాలు" అని దీనికి అర్థం.

## 2:14. ఇమాం - నాయకుడు (Imam)

"ఇమామ్" అంటే ధర్మ పెద్ద లేక నాయకుడు. ప్రజలకు నాయకత్వం వహించి సామూహికంగా నమాజు నిర్వహించే వ్యక్తిని "ఇమామ్" అంటారు. కేవలము ప్రార్థనలకే పరిమితం కాకుండా తన ప్రజలను,

### ఇమామ్ దోషరహితులు కారు

**ఇమామ్ అంటే ఏ తప్పు చేయని వ్యక్తి అనీ,దోషరహితుడు అని భావించరాదు. ఎవరూ తప్పు చేయకుండా ఉండలేరు. ఇమామ్ కూడా తప్పులకు అతీతమైన వ్యక్తి ఏమీ కాదు. ఇమామ్ తాను చేసే తప్పులకు స్వయం బాధ్యుడు. అతడు తన సంఘం వారికి కూడా బాధ్యుడు. అంతకు మించి అతడు అల్లాహ్‌కు పూర్తిగా బాధ్యుడు.**

తన జాతి వారికి నాయకత్వం వహించి రాజకీయంగా కూడా ముందుకు నడిపే వ్యక్తినే "ఇమామ్" అనీ, "అమీర్" అనీ లేక "ఖలీఫా" అని పిలుస్తారు.

## 2:15. షేక్ (Shaikh)

ముస్లిము కుటుంబములోని పెద్దవారిని, ఇస్లామీయ నేతను గౌరవంగా "షేక్" అనే బిరుదుతో పిలుస్తుంటారు. సమాజంలో మంచి తెలివితేటలు, వివేకం కలిగిన వ్యక్తిని కూడా "షేక్" అని పిలుస్తారు.

https://teluguislam.net

### "షేక్" అనేది ఇంటి పేరు కాదు

**పై మాటలను సరిగ్గా అర్థం చేసుకోలేని, మాస్ మీడియా సరియైన జ్ఞానంలేని ప్రసార ప్రచార సాధనాలు "షేక్" అనే మాటకు ఉన్న వాస్తవ అర్థాన్ని సమూలంగా మార్చివేశారు. అపోహలు/అపార్థాలు పెరిగేటట్లుగా, ఆ మాట అర్థాన్నే పూర్తిగా తారుమారు చేసేశారు.**

## 2:16. సలాహ్ - నమాజు (Salah)

"సలాహ్" అంటే సృష్టి యావత్తూ తమ సృష్టికర్త, విశ్వలోక ప్రభువైన అల్లాహ్‌తో కొనసాగించే నైతిక, ధార్మిక, ప్రార్థనా బంధం అని అర్థం. ఇస్లాం ధర్మ 5 (ఐదు) మూలస్తంభాలలో సలాహ్ (నమాజు) కూడా ఒకటి. ప్రతి ముస్లిము రోజూ 5 సార్లు సలాహ్ (నమాజు) చేసి అల్లాహ్‌ను ప్రార్థిస్తాడు. ఈ ప్రార్థనా వేళలు ఇవి : 1. ఫజ్ర్ (Dawn) 2. జుహ్ర్ (Noon) 3. అస్ర్ (After Noon) 4. మగ్‌రిబ్ (Sunset) 5. ఇషా (Late Night)

### నమాజు - ప్రార్థన

**సలాహ్ / నమాజు అనేది ప్రత్యేక క్రియ. దీనిని ప్రార్థన / దుఆగా భావించకూడదు.**

అల్లాహ్ ప్రీతి కొరకు జరిపే ఈ సలాహ్ (నమాజు) మానసిక శ్రద్ధాసక్తులు, నోటితో ఆయత్‌ల ఉచ్చారణ, మరియు నిర్దేశించిన శారీరక కదలికలతో కూడి ఉంటుంది. ఆత్మ వికాసానికి, శాంతి, సౌభాగ్యాల సుహృద్భావం, సమైక్యతల కొరకు మానసికంగా శారీరకంగా లీనమై పోయి సలాహ్ (నమాజు) సలపాలి. శుక్రవారం నాడు మస్జిద్‌లో సామూహికంగా జరిగే నమాజును "సలాతుల్ జుమా" అని అంటారు. శుక్ర వారం నాడు జరిగే ఈ నమాజు ముస్లిములకు మరెంతో ముఖ్యమైనది.



ఈ నమాజులో ఇమాం గారు ఖుత్‌బా (ధార్మిక ప్రసంగం) చేస్తారు. తర్వాత ముస్లిములందరూ ఆయన నాయకత్వంలో "జుమా నమాజు" ను ఆచరిస్తారు.

సలాహ్ (నమాజు)ను ఆచరించే ముందు ప్రతి ముస్లిము విధిగా "వుజూ" చేయాలి. నిర్దేశించిన పద్ధతి ప్రకారము ముఖము, చేతులు, కాళ్ళు మొదలగు అవయవాలను శుభ్రంగా నీటితో కడుక్కోవటాన్ని "వుజూ" అంటారు. శుభ్రమైన దుస్తులు ధరించి, పరిశుభ్రముగా నున్న ప్రదేశములో నమాజు ఆచరించాలి.

## 2:17. ఉపవాసం (Fasting - Sawm)

"సౌమ్" లేక "సియామ్" అంటే - ఉషోదయానికి ముందు నుండి ప్రారంభమయి, సూర్యాస్తమయం వరకు ముస్లిములు ఆచరించే

### ఉపవాసం నుంచి మినహాయింపు

**అయితే "రమజాన్" నెలలో కొందరికి, కొన్ని కారణాల వల్ల ఉపవాసం ఆచరించకుండా ఉండగల వీలు కల్పిస్తున్నది ఇస్లాం. స్వస్థలం నుండి 50 మైళ్ళ దూరానికి మించి ప్రయాణంలో ఉన్న వ్యక్తి, జబ్బుగా ఉన్నవారు, గర్భవతియైన స్త్రీ, చిన్నపిల్లలకు పాలు తాగిస్తున్న స్త్రీ, బహిష్టు కాలంలో ఉన్న స్త్రీ మొదలగు వారికి ఉపవాసం నుండి 'మినహాయింపు' ఇవ్వబడింది. వీరు తమ 'ఉపవాసం'ను ఆ తరువాత తమకు వీలు దొరికిన సమయములో ఆచరించవచ్చు. బాగా వృద్ధులై 'ఉపవాసం' ఆచరించలేని ముస్లిములకు, రోగులకు మేలుచేసే మరొక అవకాశం కూడా ఇస్లాం కల్పిస్తున్నది. అటువంటి వ్యక్తి ఒక బీదవానికి రమజాన్ నెలంతా భోజనం ఏర్పాటు చేయాలి.**

https://teluguislam.net

'ఉపవాసం' అన్నమాట. సంవత్సరంలో ఒకసారి ప్రతి ముస్లిము నెల రోజుల పాటు ఈ ఉపవాసం పాటిస్తాడు. వివాహిత స్త్రీ - పురుషులు తాము ఉపవాసం పాటించే సమయంలో లైంగిక సంబంధానికి కూడా దూరంగా ఉంటారు.

చంద్రకళల ఆధారంగా తయారు చేయబడ్డ క్యాలెండర్ (Lunar Calendar) లోని 9వ నెల అనగా "పవిత్రమైన రమజాన్" నెలంతా ముస్లిములు విధిగా ఈ ఉపవాసం ఆచరిస్తారు. "ఉపవాసం" ఉండటం అనేది కూడా ఇస్లాం ధర్మ 5 మూలస్తంభాలలో ఒకటి.

"ఉపవాసం" ఉండటం అనేది ఒక శిక్షణగా కూడా ఉపయోగపడు తుంది. ఉపవాసం ఉండటం ద్వారా ప్రతి వ్యక్తి తనను తానే స్వయముగా నియంత్రించు కొనటం, తనను తానే అదుపులో ఉంచుకొనగలగటం, తనను తాను క్రమశిక్షణలో ఉంచుకొనగలగటం, విధేయతతో, వినయంతో ఉండగలగటం, స్వయంగా విద్యార్జన చేయటం, ఆత్మ పరిశీలన చేసుకోగలగటం, తన నిగ్రహశక్తిని స్వయముగా గ్రహించటం మొదలగు అనేక సద్గుణాలు పొందగలడు. సుగుణాలు పెంపొందించుకోగలడు.

## 2:18. జకాత్ - బీదల హక్కు (Zakah)

ఇస్లాం మూలస్తంభాలలో మరొకటి 'జకాత్'. తన ఆర్థిక మూలాలను స్వచ్ఛముగా చేయుటకు ఆర్థికాభివృద్ధి కోసం ప్రతి ముస్లిమ్ జకాత్ ఇవ్వాలి.

నిర్దేశించిన మొత్తానికంటే అధిక ధన సంపత్తి, ఆస్తిపాస్తులు కలిగిన ప్రతి ముస్లిమ్ జకాత్ చెల్లించాలి. ఈ జకాత్ పేదవారికి, అవసరంలో ఉన్నవారికి చెల్లించవలసిన హక్కు.

"జకాత్" సొమ్ము ఎంత ఇవ్వాలి అన్నది, ముస్లిములు సంపాదించిన ఆస్తి, నగలు, బంగారంల విలువపై ఆధారపడి నిర్ణయించబడుతుంది. అది 2.5%, 5%, లేక 10% గా సంపాదించిన పద్ధతులపై ఆధారపడి



**జకాత్ సొమ్ముకు అర్హులు వీరే**

**ఖుర్ఆన్‌లో నిర్దేశించిన ప్రకారం, ఎనిమిది రకాలైన వ్యక్తులు ఈ జకాత్ పొందుటకు అర్హులు: 1. పేదవారు 2. ఆర్థిక అవసరము / (ఆర్థిక ఇబ్బందులలో ఉన్నవారు). 3. తాలీఫె ఖులూబ్ (హృదయాలను జయించటానికి, సత్యధర్మంపై నిలదొక్కుకునేలా సాయపడటం) 4. బందీలుగా ఉన్నవారు (బానిసల రుణ విముక్తికి). 5. రుణగ్రస్తుల రుణభారం తగ్గించటానికి 6. అల్లాహ్ మార్గంలో (ఫీ సబీలిల్లాహ్). 7. నిర్ధనులైన బాటసారులు 8. జకాత్ వసూలు చేసే ఉద్యోగులు.**

నిర్ణయించబడుతుంది. ఉదాహరణకు ఒక ముస్లిమ్ సంవత్సర కాలంలో తన వద్ద కలిగియున్న నగల నగదు విలువపై 2.5%, రైతు తాను కష్టపడి వ్యవసాయం చేసి పండించిన పంట విలువపై (గోధుమలు మొదలగునవి) 5%, ఒకవేళ కేవలము వర్షం ఆధారంగానే పంట పండితే అందులోని విలువలో 10% జకాత్ చెల్లించాలి.

## 2:19. పవిత్రమైన 'హజ్' యాత్ర (Hajj)

"హజ్" అనే అరబీ మాటకు, ముస్లిములు అరేబియాలోని మక్కాకు పవిత్ర యాత్ర చేయటం అని అర్థం. ఇస్లాం ధర్మ 5 మూలస్తంభాలలో "హజ్" కూడా ఒకటి. ఆర్థిక స్థోమత, ఆరోగ్యం కలిగియున్న ప్రతి ముస్లిమ్ జీవితంలో కనీసం ఒక్కసారైనా "హజ్" యాత్ర విధిగా చేయాలి అని ఇస్లాం నిర్దేశిస్తున్నది.

హజ్ యాత్ర చేసేటప్పుడు పాటించవలసిన ఆదేశములు, ఆజ్ఞలు, ధరించవలసిన దుస్తులు మొదలగు వాటి గురించి, అందరూ హజ్ యాత్రికులు ఆచరించి తీరవలసిన కొన్ని నిబంధనల గురించి, నిర్దేశిత

https://teluguislam.net

సూచనలున్నాయి. చంద్రకళల ఆధారంగా తయారు చేయబడ్డ క్యాలెండర్ చివరి నెల అయిన జుల్ హిజ్జా (Zul Hijjah) నెలలో పవిత్రమైన హజ్ యాత్ర చేయాలని నిర్దేశించబడింది.

## 2:20. జిహాద్ - సంఘర్షణ (Jihad)

"జహద" అనే అరబ్బీ పదం నుండి పుట్టినదే "జిహాద్" అనే పదం. జిహాద్ అంటే, సాధన చేయటం, ఫాటుపడటం, పోరాడటం (Strive) అని అర్థం. ఏదైనా సాధించటానికి విశ్వ ప్రయత్నం చేయటం అనే అర్థం ఈ పేరుకు ఉన్నది. జిహాద్ అనే మాటకు ఇతర అర్థాలు: 1. ప్రయత్నము 2. కఠోర పరిశ్రమ 3. శక్తినీ, నైపుణ్యాన్ని ప్రదర్శించటం 4. విగత ప్రయత్నము 5. మనసు లగ్నం చేసే ప్రయత్నం, 6. ఒకరి ప్రాణాన్ని, దేశాన్ని, ధర్మాన్ని రక్షించటానికి చేసే పోరాటం అనే అర్థాలు ఉన్నాయి.

### జిహాద్ అంటే 'పవిత్ర యుద్ధం' కాదు

**"జిహాద్" అంటే "పవిత్ర యుద్ధం" అనే అపోహ ఉండకూడదు. ఇస్లాం దీనిని సమర్థించదు. "పవిత్ర యుద్ధం" అనే మాట ఇస్లాంకు సంబంధించినది కాదు. క్రైస్తవులు కొనసాగించిన పవిత్ర యుద్ధాల (Crusades) లోనే ఈ పదం విరివిగా వాడబడింది.**

జిహాద్ చాలామంది ప్రజలు అపోహపడుతున్నట్లుగా ఒకరి మత విశ్వాసాలను మరొకరిపై బలవంతంగా రుద్దడానికి చేసే దౌర్జన్య క్రియకాదు. ఒకరిని బలవంతం చేసిగాని, దౌర్జన్యం చేసిగాని, మత విశ్వాసాలను పాటించవలసినదిగా ఇస్లాం ఎన్నటికీ ఆదేశించదు. ఖుర్ఆన్‌లో పై మాటలను ధ్రువపరుస్తూ ఉటంకించిన వాక్యము పరిశీలించండి :



**"ధర్మస్వీకరణలో ఎలాంటి బలవంతం, బలాత్కారాలు లేవు."**
***(ఖుర్ఆన్ - 2.అల్ బఖర : 256)***

జిహాద్ అనేది ఆత్మ రక్షణకు చేసే యుద్ధం మాత్రమే కాదు. అది అన్యాయం, పీడనకు వ్యతిరేకంగా చేసే యుద్ధం కూడా. ఎక్కడైనా అన్యాయం, అక్రమం హద్దు మీరితే, పాలకులకు వ్యతిరేకంగా జిహాద్ జరుపబడుతుంది. అన్యాయానికి, అక్రమానికి వ్యతిరేకంగా జరిపే ఆ యుద్ధం పాలకులకు వ్యతిరేకంగా జరిపే యుద్ధమేగాని, ఆ దేశ ప్రజలకు వ్యతిరేకంగా జరిపే యుద్ధం కాదు. ఆ దేశ పాలకులు జరిపే అన్యాయ, అక్రమ పాలనలకు ఆ దేశ ప్రజలను బాధ్యులుగా చేయకూడదు. పాలకులు తమ ప్రజలను వారికిష్టమైన రీతిలో అల్లాహ్ యెడల విశ్వాసం ప్రకటించుకునే స్వేచ్ఛ ఇవ్వాలి.

### ఇస్లాం బలప్రయోగంతో వ్యాపించలేదు

**ఇస్లాం ధర్మం యుద్ధం ద్వారా, బలప్రయోగం ద్వారా వ్యాపించలేదు. ప్రపంచవ్యాప్తంగా ఇస్లాం ఆదరణకు కారణం ఇస్లాం ధర్మ సత్యతే గాని మరొక విషయం కాదు. ఉదాహరణకు ఇండోనేషియా దేశాన్నే తీసుకోండి. ఈ దేశానికి ఇస్లాం సైన్యాలు వెళ్ళినట్లు చరిత్రలో దాఖలాలే లేవు. అయినప్పటికీ ఆ దేశ జనాభాలో 90 శాతం మంది ముస్లింలే ఉన్నారు.**

శాంతి సమయాల్లో, యుద్ధ సమయాలలో కూడా శత్రు దేశాల ప్రజలను ఇక్కట్లపాలు చేయటానికి, వారిపై తీవ్రవాద చర్యలు జరపటానికి, వారిపై దౌర్జన్యం జరపటానికి, వారిని అపహరించటానికి, వారి విమానాలు లేక వారు ప్రయాణిస్తున్న వాహనములను దారి మళ్ళించటం (Hijacking) మొదలగు తీవ్రవాద చర్యలను ఇస్లాం పూర్తిగా వ్యతిరేకిస్తు

https://teluguislam.net

**ఇస్లాం అనాగరికతను సమర్థించదు**

**పౌరులకు, స్త్రీలకు, పిల్లలకు, వృద్ధులకు, మత బోధకులకు, మత గురువులకు మరియు యూదులకు, వారి మత బోధకులకు కూడా లేశమాత్రం హాని కూడా కల్గించరాదని ముస్లిములను ఇస్లాం తీవ్రంగా హెచ్చరిస్తుంది. శత్రుదేశాల చెట్లు, చేమలూ నరికివేయటం, వారి పొలాలు, తోటలు, భవనాలు, కట్టడములు మొదలగు వాటిని ధ్వంసం చేయరాదని స్పష్టంగా బోధిస్తున్నది. అటువంటి అనాగరిక చర్యలను ఇస్లాం ఎన్నటికీ సమర్థించదు.**

న్నది. అటువంటి హేయమైన చర్యలకు పాల్పడరాదని ముస్లింలను గట్టిగా వారిస్తున్నది. అటువంటి హేయమైన, దౌర్జన్యకర చర్యలు ఎవరినైనా ఇస్లాం "హంతకులు"గా తీర్మానించి, వారికి కఠినాతి కఠిన మైన శిక్ష విధించవలసినదిగా ఇస్లాం ఆదేశిస్తుంది. ఆ విధంగానే అటువంటి దౌర్జన్యకరమైన, తీవ్రవాద చర్యలకు పాల్పడ్డవారిని ఇస్లాం రాజ్యాంగం అతితీవ్రంగా శిక్షించమని ఆదేశిస్తుంది.

## 2:21. ధర్మ సమ్మతమైనవి, నిషిద్ధమైనవి (Halal and Haram)

"హలాల్" మరియు "హరామ్"అనే రెండు అరబిక్ పదాలకు "ధర్మ సమ్మతమైనవి", "ధర్మసమ్మతంకానివి" (నిషిద్ధమైనవి) అని అర్థం. ఖుర్ఆన్-హదీసుల బోధనల, ఆదేశాల ఆధారంగా వీటి నిర్ధారణ జరుగుతుంది. ప్రతి ముస్లిమ్ వీటిని ఖచ్చితంగా పాటించి తీరాల్సిందే! తన జీవితంలో ఎదురయ్యే ప్రతి విషయమునూ హలాల్, హరామ్‌ల గురించి నిర్ణయం ఖుర్ఆన్, హదీస్‌ల ఆదేశాలకు అనుగుణంగా ఉండి తీరవలసిందే.



**హలాలా? హరామా?**

**ముస్లిములు తమ సంభాషణలలో పై రెండు మాటలు తరుచుగా వాడుతుంటారు. వాటి కనుగుణంగా తమ పనులు నిర్వర్తిస్తుంటారు. ఉదాహరణకు, ముస్లిములు మాంసం గురించి మాట్లాడేటపుడు జంతువు సరియైన పద్ధతిలో "జిబహ్" చేయబడిందా లేదా అని స్పష్టంగా తెలుసుకొని, అప్పుడు మాత్రమే అది హలాల్ ఆహారం అని, తినదగింది అని నిర్ణయిస్తారు.**

నీతి, న్యాయం, శారీరకం, ఆధ్యాత్మికం, వైద్యం, జంతుజాలాలు, పశుపక్ష్యాదులు-ఆహార పదార్థాలు మొదలగు విషయాలు ఏవి ప్రస్తావనకొచ్చినా, హలాల్-హరామ్ అనే పై రెండు మాటల ప్రాధాన్యం గుర్తుంచుకోవాలి.

ముస్లిములు జిబహ్ చేయబడకుండా చచ్చిన పశువుల మాంసాన్ని హరామ్‌గా భావించి, అటువంటి మాంసం తినటానికి నిరాకరిస్తారు. అలాగే మరికొన్ని నిషిద్ధ జంతువుల మాంసం తినరు.

## 2:22. - పండుగ (Eid-Festival)

"Eid" "ఈద్" అనే అరబీ పదానికి పండుగ అనీ, ప్రత్యేక కార్యక్రమము అనీ, సంతోషంతో గడపవలసినదనీ, విందులు చేసుకొనే రోజనీ అర్థం.

**రెండే రెండు పండుగలు**

**ఇస్లాంలో రెండు అతి పెద్ద మరియు ముఖ్యమైన ఈద్‌లు ఉన్నాయి. అందులో ఒకటి: ఈదుల్ ఫితర్ (రమజాన్ పండుగ), రెండవది: త్యాగనిరతికి గుర్తుగా జరుపుకొనే ఈదుల్ అజ్‌హా (ఖుర్బానీ పండుగ).**

https://teluguislam.net

రమజాన్ నెలలో 30 రోజులు ఉపవాసముండి, ఉపవాస విరమణ చేసే రోజున ఈదుల్ ఫితర్ (రమజాన్ పండుగ) జరుపుకుంటారు. సర్వోన్నతుడు, సర్వశక్తి మంతుడూ, పాలకుడూ, పోషకుడూ అయిన అల్లాహ్ తమకు నెల రోజుల పాటు ఉపవాసముండి, అల్లాహ్ ప్రార్థనలో గడిపేందుకు అవకాశం ఒనగూర్చినందుకు కృతజ్ఞతలు చెల్లించుకునేందుకు ఆచరిస్తారు. 'ఈదుల్ ఫితర్' అనే ఈ పండుగ చంద్రమాన క్యాలెండర్ 10వ నెల-అనగా షవ్వాల్ - మొదటి రోజున జరుపబడుతుంది. రెండవ ముఖ్యమైన పండుగ అయిన ఈదుల్ అజ్హా - ప్రవక్త ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) తన పెద్ద కుమారుడైన ఇస్మాయీల్ (అలైహిస్సలాం)ను అల్లాహ్‌కు ఖుర్బానీ (బలి) ఇచ్చేటందుకు చేసిన త్యాగనిరతిని జ్ఞాపకం చేసుకుంటూ ఆచరిస్తారు. జిల్ హజ్జా నెల అనగా చంద్రమాన క్యాలెండర్‌లోని 12వ నెలలో - 10 నుండి 13 తారీఖు వరకు అనగా నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవం జరుపబడుతుంది.

## 2:23. ఇతర పండుగలు, శుభ సందర్భములు - (Festivities)

పైన పేర్కొన్న రెండు ముఖ్యమైన పండుగలతో పాటు ముస్లిములు ఆనందోత్సాహములతో, విందు వినోదములతో జరుపుకునే మరికొన్ని పండుగలు, శుభ సందర్భములు ఉన్నాయి. వైవిధ్యమైన ఈ పండుగలు కొన్ని ప్రత్యేక సందర్భాలలో జరుపుకుంటారు. వాటిలోనివి కొన్ని ఇక్కడ వివరించబడ్డాయి.

### అకీఖా (Aqiqah)

ముస్లిములకు సంతానము కలిగినపుడు బంధుమిత్రులను, స్నేహితులను, ఇరుగుపొరుగువారిని పిలిచి వారికి విందు వినోదములు ఏర్పాటు చేసి తమ ఆనందోత్సాహాన్ని వారితో కలసి పంచుకుంటారు. ఆ రోజున తమ శిశువుకు శిరోముండనం చేసి, దేవుడు తమకు ప్రసాదించిన సంతాన భాగ్యానికి కృతజ్ఞతా సూచకంగా పొట్టేలును జిబహ్ చేసి నామకరణము మొదలగు పనులు పూర్తి చేస్తారు. దీనినే "అకీఖా" (Aqiqah) అంటారు.



### వలీమా (పెండ్లి విందు) - Walimah

ముస్లిములలో ఎవరికైనా వివాహము జరిగినట్లయితే వివాహం జరిగిన తరువాత నూతన వధూవరులు మమేకమైన సంతోషంలో జరిపే విందు కార్యక్రమాన్నే "వలీమా" అంటారు. నూతన వధూవరులు గాని లేక వారి తల్లిదండ్రులుగాని తమ బంధుమిత్రులను, స్నేహితులను, ఇరుగు పొరుగుగారిని అందరినీ ఆహ్వానించి వారికి విందు భోజనములు ఏర్పాటు చేసి తమ ఆనందోత్సాహాన్ని వారితో కలసి పంచుకుంటారు.

## 2:24. చంద్రకళల ఆధారంగా తయారు చేయబడ్డ క్యాలెండర్ (Lunar Calendar)

సోలార్ క్యాలెండర్ కంటే లూనార్ క్యాలెండర్‌లో 1 సంవత్సరానికి 12 రోజులు తక్కువగా ఉంటాయి. పవిత్రమైన రమజాన్ నెలను లెక్కించి,

**చంద్రమాన క్యాలెండర్‌లోని 12 నెలల పేర్లు**

**1.** ముహర్రం **2.** సఫర్ **3.** రబి ఉల్ అవ్వల్ **4.** రబి ఉల్ ఆఖర్ (రబీ వుస్సానీ) **5.** జుమాదా అల్ ఊలా **6.** జుమాదా అల్ ఆఖిరహ్ **7.** రజబ్ **8.** షాబాన్ **9.** రమజాన్ **10.** షవ్వాల్ **11.** జుల్ ఖాదా **12.** జుల్ హిజ్జా

ఉపవాసం ఆచరించటం, ఉపవాసానంతరం "రమజాన్" (Eid Al Fitr) పండుగ జరుపుకోవటం, పవిత్రమైన హజ్ యాత్ర కొరకు మక్కాకు బయలుదేరటం, బక్రీద్ (Eid Al Adhha) పండుగ జరుపుకోవటం చంద్రమాన క్యాలెండర్ ఆధారంగానే ముస్లిములు ఆచరిస్తారు.

https://teluguislam.net

ముస్లిములు నిత్యం ఆచరించే 5 నమాజుల వేళలు సూర్యోదయ-సూర్యాస్తమయ సమయాలపై ఆధారపడి ఉంటాయి.

## 2:25. మస్జిద్ (Masjid)

ముస్లిములు సామూహికంగా నమాజులు ఆచరించే పవిత్ర ప్రదేశాన్నే "మస్జిద్" (Masjid) అంటారు. మస్జిదుల సముదాయాన్ని "మసాజిద్" (Masajid) అంటారు. మస్జిద్‌ను ఇంగ్లీషులో "Mosque" అని అంటారు. ముస్లిములు ఎక్కడైనా తమ నమాజులు జరుపుకోవచ్చు. అల్లాహ్‌కు తమ ప్రార్థనలు సమర్పించుకోవచ్చు. కాని ముస్లిములందరూ సామూహికంగా ఒక ప్రదేశములో చేరి నమాజులు ఆచరించటానికి

**సందర్శించదగిన ప్రదేశాలు**

**ప్రపంచంలో ఉన్న ఈ మూడు మస్జిదులను సందర్శించి, వాటిలో నమాజులు ఆచరించవలసినదిగా ముస్లిములను నిర్దేశించటమైనది. ఆ పవిత్రమైన మస్జిదులు 1. మక్కాలోగల అల్ మస్జిద్ అల్ హరామ్ (అరేబియా) 2. మదీనాలో గల అల్ మస్జిద్ అన్ నబవి (అరేబియా) 3. జెరూసలేంలో గల అల్ మస్జిద్ అల్ అక్సా (పాలస్తీనా)**

తాము నివసిస్తున్న ప్రాంతం సమీపములో ఒక మస్జిద్‌ను నిర్మించుకోవాలి. 5 పూటల నమాజులు, శుక్రవారం (జుమా) నమాజును సామూహికంగా జరుపుకొనుటకు ముస్లిములకు మస్జిద్ ఎంతో అవసరము.

మొట్టమొదటి మస్జిద్ అయిన 'మస్జిద్ అల్ హరామ్' పవిత్ర కాబాలో ఉన్నది. రెండవది అయిన 'మస్జిద్ అన్ నబవి' మదీనాలో ఉంది. 'మస్జిదె నబవీ' అంటే 'ప్రవక్త మస్జిద్' అని అర్థం. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిది అని భావం.



ఇక మూడవ మస్జిద్ అయిన అల్ అక్సా, పాలస్తీనాలోని జెరూసలేంలో ఉన్నది. ముస్లిములు పూర్వము తమ నమాజులు ఈ మస్జిద్ వైపు తిరిగి చేసేవారు. ఆ తరువాత ముస్లిములు తమ ప్రార్థనా దిశ (ఖిబ్లా)ను మక్కాలోని పవిత్రమైన "కాబా" వైపు మార్చుకోవాలని అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ (సఅసం)కు ఆదేశించటం జరిగింది. అల్లాహ్ ఆదేశం అందిన వెంటనే ప్రవక్త ముహమ్మద్ (సఅసం) తన సహచరులకు మక్కాలోని కాబా వైపు ప్రార్థనా దిశ - ఖిబ్లాగా నిర్దేశించారు.

ప్రవక్త ముహమ్మద్ (సఅసం) మేరాజ్ యాత్ర సందర్భంగా, అక్కడి నుండే సశరీరంగా స్వర్గానికి తీసుకొని వెళ్ళబడ్డారు. స్వర్గ విహారము తర్వాత మళ్ళీ అదే ప్రదేశములో దించబడ్డారు. ఎంతో అద్భుతమైన ఈ యాత్ర అంతా ఒక రాత్రిలోనే జరిగింది. ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారు నిర్యాణం చెందిన కొద్ది కాలం తరువాత జెరూసలేంలోని మస్జిదు శిఖర భాగం నిర్మించబడింది.

## 2:26. అజాన్ - (నమాజు కొరకు పిలుపు) - Azan

నమాజు ఆచరించే సమయం ఆసన్నమైనదని, ముస్లిములు అందరూ వెంటనే 'నమాజు' ఆచరించేందుకు రావాలని ఇచ్చే పిలుపునే "అజాన్"

**అజాన్ పిలుపుతో పనులకు విరామం**

**"ముఅజ్జిన్" ఇచ్చే అజాన్ కొన్ని నిర్ధారిత అరబిక్ పదములు - వాక్య సముదాయములతో కూడి ఉంటుంది. ప్రపంచంలోని ఏ ప్రాంతము లోనైనా "అజాన్" ఒకే రకంగా ఉంటుంది. ఒకే రకంగా పెద్ద శబ్దముతో ఇవ్వబడిన అజాన్ వినగానే ఆ ప్రాంతములలో నివశించే ముస్లిములందరికీ ప్రార్థనా సమయం అయిందని తెలుస్తుంది. అజాన్ వినగానే వారు తమ దైనందిన కార్యక్రమములు నిలిపివేసి నమాజు ఆచరిస్తారు.**

https://teluguislam.net

అంటారు. అజాన్ ఇచ్చే వ్యక్తిని "ముఅజ్జిన్" (Muazzin) అని అంటారు. ముఅజ్జిన్ ప్రతిరోజూ 5సార్లు ఎలుగెత్తి పెద్ద గొంతుతో "అజాన్" ఇస్తాడు. 'అజాన్' విన్న వెంటనే ఇతర కార్యక్రమములలో మునిగి ఉన్న ముస్లిములు నమాజు వేళ అయినదని గ్రహించి తమ సలాహ్ (నమాజు)ను వెంటనే ఆరంభిస్తారు.

## 2:27. ఇఖామా (Iqamat)

"ఇఖామత్" అనేది ఒక అరబిక్ పదము. "అజాన్" ఇచ్చిన కొంత సమయం తరువాత ఇఖామత్ ఇవ్వబడుతుంది. మొదటి పిలుపు అయిన అజాన్‌కు కొనసాగింపుగా ఇఖామా ఇవ్వబడుతుంది. "ఇఖామత్" అంటే సలాహ్ (నమాజు) ప్రారంభం కాబోతున్నదని అర్థం. ఇఖామా ఇచ్చిన వెంటనే "నమాజు" ప్రారంభమవుతుంది.

**ఇఖామత్‌లో ఒక వాక్యం అదనం**

**అజాన్‌లో ఇచ్చినట్లుగానే ఇఖామత్ కూడా అవే నిర్ణీత అరబిక్ పదాలు, వాక్య సముదాయాలు ఉంటాయి. కాకపోతే "ఖద్ ఖామతిస్సలాహ్" (నమాజ్ స్థాపించబడింది) అనే ఒక వాక్యం అదనంగా ఉంటుంది.**

ప్రపంచంలోని ఏ ప్రాంతం వారైనా, ఏ భాష మాట్లాడేవారికైనా అజాన్, ఇఖామత్‌లోని వాక్యాలు సులభంగా అర్థమౌతాయి. ఎందుకంటే ఇవి నిర్ణీత అరబిక్ పదాలు, వాక్య సముదాయాలతో కూడి ఉంటాయి కాబట్టి.

## 2:28. రుకూ (మోకాళ్ళమీద వంగటం) - Ruku

"రకా" అనే అరబిక్ పదం నుండి "రుకూ" అనే ఈ పదం ఏర్పడింది.



"రుకూ" అంటే మోకాళ్ళమీద వంగటం (Bow Down). నమాజు ఆచరించేటప్పుడు ప్రతి ముస్లిము "రుకూ" చేసి, అల్లాహ్ యెడల తన భక్తిశ్రద్ధలను, విధేయతను ప్రకటిస్తాడు.

"రుకూ"లో కొన్ని క్షణాలు ఉన్న స్థితిలో ముస్లిములు కనీసం మూడుసార్లు సర్వోన్నతుడైన అల్లాహ్‌ను స్తుతిస్తారు.

## 2:29. సజ్దాలు (ప్రణామం చేయుటం) - Sujud

"సజ్దా" అనే అరబిక్ పదమునుండి సుజూద్ అనే ఈ పదం ఆవిర్భవించింది. "సజ్దా" అంటే ముస్లిములు నమాజు ఆచరిస్తున్నప్పుడు అల్లాహ్ సమక్షంలో సాష్టాంగ ప్రణామం చేయటం అని అర్థం. సజ్దా చేసినపుడు సజ్దాలో ఉన్న కొన్ని క్షణాలు ముస్లిములు విశ్వప్రభువైన అల్లాహ్‌ను స్తుతిస్తారు.

**సజ్దా సక్రమంగా చేయాలి**

**"సజ్దా" ఆచరించేటప్పుడు ప్రతి ముస్లిము తన తల-నుదురు, ముక్కు, రెండు చేతులు, రెండు మోకాళ్ళు, బొటనవ్రేళ్ళు, అన్నీ సక్రమంగా భూమికి ఆన్చబడినవా లేదా అని పరిశీలించుకోవాలి.**

## 2:30. సూరా (అధ్యాయము) - Surah

పవిత్ర గ్రంథం ఖుర్ఆన్ మొత్తం 114 అధ్యాయాలుగా కూర్చబడింది. ఈ అధ్యాయములనే "సూరాలు" అంటారు. ఒక్కొక్క సూరాకు ఒక్కొక్క ప్రత్యేకమైన పేరు ఇవ్వబడినది. ఉదా: అల్ ఫాతిహా (ప్రారంభం), అల్ బఖర (ఆవు), అన్ నిసా (స్త్రీలు).

https://teluguislam.net

## 2:31. ఆయత్ (వాక్యము) - Ayah

"ఆయహ్" అనే అరబిక్ పదానికి అద్భుతం మరియు గొప్ప సూచన అని అర్థం. పవిత్ర గ్రంథం అద్భుతాలలో కెల్లా "మహాద్భుతం" అని పరిగణించబడుతుంది. ఇందులోని ప్రతి వాక్యాన్ని ఆయహ్ లేక అద్భుతం అని పిలుస్తారు. ఆయహ్‌ల సముదాయాన్ని "ఆయాత్" (వాక్యములు) అంటారు. అంటే అద్భుతాల సమ్మేళనము.

## 2:32. హిఫ్జ్ - Hifz

'హాఫిజా' అనే అరబిక్ పద మూలం నుండి ఉద్భవించిన పదమే హిఫ్జ్. ఈ మాటకు అర్థం జ్ఞాపకం ఉండేవిధంగా కంఠస్తం చేయటం. ముస్లిములు ఖుర్ఆన్‌లో వీలైనంత ఎక్కువ భాగం జ్ఞాపకం ఉంచుకొన వలసిన అవసరం ఉంది.

### ఖుర్ఆన్ సంస్మర్త (హాఫిజ్)

**114 సూరాలతో కూర్చి ఉన్న ఖుర్ఆన్‌ను ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా జ్ఞాపకం ఉంచుకోలేరు. అయితే ఎంతో కష్టతరమైన ఈ మహత్తర కార్యాన్ని పూర్తి చేసి ఖుర్ఆన్ ఆసాంతం జ్ఞాపకముంచుకున్న పండితుడ్నే "హాఫిజ్" అని పిలుస్తారు.**

ముస్లిమ్ సమాజంలో "హాఫిజ్"కు అత్యధిక గౌరవం, ఆదరణ లభిస్తుంది. అనేక సదుపాయాలు వారికి ఏర్పాటు చేయబడతాయి. కష్టతరమైనప్పటికినీ ఖుర్ఆన్‌ను సంపూర్ణంగా జ్ఞాపకం ఉంచుకొని, కంఠస్తం చేసిన ముస్లిములు (హాఫిజ్‌లు) విశ్వవ్యాప్తంగా లక్షలాది మంది ఉన్నారు.



## 2:33. సల్లల్లాహు అలైహి వ సల్లమ్ - (స.అ.సం)

(స.అ.సం) అనే ఈ తెలుగు సంక్షిప్త పదాలను సల్లల్లాహు అలైహి వ సల్లమ్ అనే పదాలకు గుర్తుగా, సంక్షిప్త పదాలుగా వాడతారు. ఈ వాక్యానికి అర్థము "అల్లాహ్ ఆయన మీద శాంతి, కరుణా కటాక్షాలు కురిపించుగాక" అని.

ప్రవక్త ముహమ్మద్ గారి పేరు ప్రస్తావించబడవలసి వచ్చినపుడల్లా ప్రతి ముస్లిమ్ "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్" అని కలిపి ప్రస్తావించాలి. అల్లాహ్ కరుణా కటాక్షాలు, శాంతి వారిపై కురిపించుగాక అని ప్రతిసారి పలుకుతూ ప్రవక్త గారి యెడల గౌరవాభిమానాలు ప్రదర్శించాలి.

## 2:34. అలైహిస్సలామ్ - (అ) లేక (అలైహి)

అ లేక అలైహి అనేవి "అలైహిస్సలాం" - అనే మాటకు సంక్షిప్త పదములుగా వాడతారు. "అలైహిస్సలాం" అంటే 'అల్లాహ్ ఆయన మీద శాంతి కురిపించుగాక' అని అర్థం. ముస్లిములు ఎవరైనా ప్రవక్త పేరు ఉచ్చరించ వలసినపుడల్లా వారి పేరుతో పాటుగా "అలైహిస్సలాం" అన్న పదాన్ని కూడా కలిపి వాడతారు. ఉదా: ప్రవక్త మూసా అలైహిస్సలాం.

### గౌరవార్థం తప్పక పలకాలి

**నోటితో ప్రవక్త ముహమ్మద్ గారి పేరు ఉచ్చరించవలసి వచ్చినపుడు "ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్" అని ఉచ్చరించాలి. ఇతర ప్రవక్తల పేర్లు ఉచ్చరించవలసి వచ్చినపుడు, ప్రవక్త ఈసా అలైహిస్సలాం లేక ప్రవక్త మూసా అలైహిస్సలాం అని పలకాలి.**

https://teluguislam.net

ప్రపంచ వ్యాప్తముగా ఉన్న తెలుగు భాష మాట్లాడే ముస్లిములు "అ లేక అలైహి" అన్న సంక్షిప్త పదాలను ప్రవక్త పేరుతో కలిపి ప్రస్తావిస్తారు. అన్య భాషలు మాట్లాడే ముస్లిములు ప్రవక్త పేరుతో పాటుగా అలైహిస్సలాం అని తప్పనిసరిగా కలిపి ప్రస్తావిస్తారు.

ముస్లిములు అంతిమ ప్రవక్త ముహమ్మద్ గారి పేరు ప్రస్తావించ వలసి వచ్చినపుడు మాత్రం "అలైహిస్సలాం" అని కాకుండా సల్లల్లాహు అలైహి వ సల్లమ్" అని కలిపి ప్రస్తావించాలి. ప్రవక్త ముహమ్మద్ గారి పేరు వ్రాయవలసి వచ్చినపుడు ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) అనియూ ఇతర ప్రవక్తల పేర్లు వ్రాయవలసి వచ్చినపుడు ప్రవక్త మూసా (అ లేక అలైహి) అని సంక్షిప్త పదాలు వాడవచ్చు.

## 2:35. - సుబ్‌హానహు వతాలా (పరమ పవిత్రుడు అయిన అల్లాహ్)

(సు.తా) అనేది "సుబ్‌హానహు వతాలా" అనే పదానికి సంక్షిప్తంగా వాడేది. సర్వశక్తిమంతుడూ, సర్వోన్నతుడైన అల్లాహ్ పేరు నోటితో

> **సృష్టి బలహీనతలు లేనివాడు**
> **ఈ వాక్యానికి అర్థం, "అల్లాహ్ పరమ పవిత్రుడు, ఆయనకు భాగస్వాములు ఎవరూ లేరు, ఆయనకు కుమారులెవరూ లేరు."**

ఉచ్చరించవలసి వచ్చినపుడు ముస్లిములు విశ్వప్రభువైన అల్లాహ్ పట్ల తమ గౌరవాన్ని, భక్తిభావాల్ని, విధేయతను ప్రస్ఫుటింపజేస్తూ అల్లాహ్ పేరుతో పాటుగా సుబ్‌హానహు వతాలా (Subhanahu Watala) కలిపి "అల్లాహ్ సుబ్‌హానహు వతాలా" అని పలుకుతారు.



## 2:36. మలాయిక (దైవదూతలు)

అల్లాహ్ యొక్క దూతలను "మలాయికా" అంటారు. ఉర్దూలో వీరిని "ఫరిస్తె" అని పిలుస్తారు. వీరు అల్లాహ్ ఆజ్ఞలను అత్యంత విధేయంగా పాటిస్తూ ఉంటారు. ఎల్లప్పుడూ అల్లాహ్ ఆరాధనలో లీనమై ఉంటారు. వీరికి కొన్ని ప్రత్యేకమైన పనులు కేటాయించబడ్డాయి. అల్లాహ్ తమకు కేటాయించిన విధులను నిర్వర్తిస్తూ వీరు "నిర్దోషులు"గా మనుగడ సాగిస్తుంటారు. కొంతమంది అన్య మతస్థులు, అవిశ్వాసులు భావిస్తున్న ట్లుగా వీరు "స్త్రీలు" కారు. అల్లాహ్ దైవదూతలను "కాంతితో" సృష్టిం చాడు.

## 2:37. జిన్నులు లేక అదృశ్య ప్రాణులు (Jinn)

అల్లాహ్ (సుబ్‌హానహు వతాలా) సృష్టించిన మరొక రకానికి చెందిన ప్రాణులే జిన్నులు. వీరు ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించి యున్నారు. వీరు అల్లాహ్ యెడల వినయ విధేయతలతో మసలుతూ, తాము చేసే సత్కర్మ, దుష్కర్మలకు అల్లాహ్‌కు సమాధానం చెప్పుకోవలసి యున్నది అనే భావన కలిగి ఉంటారు. అయితే మానవులలో వలె వీరిలో కూడా మంచివారు, చెడ్డవారు ఉన్నారు. "జిన్" అనే అరబిక్ పదానికి "దాగి యున్న లేక కంటికి కనబడని అదృశ్య రూపులైన ప్రాణులు" అని అర్థం. అల్లాహ్ వీరిని "అగ్ని" నుండి సృష్టించాడు.

## 2:38. షైతాన్ లేక సాతాను (Shaitan)

ప్రపంచంలోని అన్ని పాపాలకు, దుష్టకార్యములకు కేంద్రం - మూల ఆధారం అయిన పేరే షైతాన్ లేక సాతాను. ఈ షైతాన్ ఎల్లప్పుడూ మానవులను ధర్మమార్గం నుంచి భ్రష్టు పట్టించటానికి తీవ్రంగా ప్రయత్ని స్తుంటాడు. షైతాన్ దైవదూతల జాతికి చెందినవాడు కాదు. ఇతడు

https://teluguislam.net

"జిన్ను" జాతికి చెందిన వాడు. షైతాన్‌కు "ఇబ్లీస్" అనే మరో పేరు కూడా ఉన్నది.

అల్లాహ్ (సుబ్‌హానహువతాలా) ఆది మానవుడైన ఆదం (అలైహిస్సలాం)ను సృష్టించినపుడు దైవదూతలను మరియు ఇబ్లీసును కూడా ఆదం (అలైహిస్సలాం)కు గౌరవ సూచకంగా అభివాదం లేక ప్రణామం చేయమని ఆదేశించాడు. దైవదూతలందరూ అల్లాహ్ ఆదేశాన్ని పాటించారు. కాని ఇబ్లీస్ అల్లాహ్ ఆదేశాన్ని పాటించలేదు. తాను అగ్నితో సృష్టించబడ్డానని, మానవుడు కేవలం మట్టితో సృష్టించబడ్డాడని, కాబట్టి తాను మానవుడికంటే సర్వ శ్రేష్ఠుడ్ని అని భావించి, అల్లాహ్‌కు అవిధేయత చూపి, ఆయన ఆదేశాల్ని ధిక్కరించాడు. అందుకే తాను ఆదం (అలైహిస్సలాం)కు అభివాదం లేక ప్రణామం చేయలేదని వాదించాడు. అపుడు అల్లాహ్ ఇబ్లీస్‌ను - నరక బాధలకు గురిచేస్తాను అని హెచ్చరించాడు. అయితే ప్రళయం వరకూ తనకు అవకాశం ఇమ్మని ఇబ్లీస్ అల్లాహ్‌ను కోరాడు. అల్లాహ్ అందుకు సమ్మతించి "ప్రళయం సంభవించే రోజు వరకు" ఇబ్లీస్‌కు గడువు ఇచ్చాడు. అపుడు ఇబ్లీస్ అల్లాహ్ ముందర ప్రతిజ్ఞ చేసి చెప్పాడు, "మానవులందర్నీ ధర్మమార్గం నుండి మళ్ళింపచేసి అల్లాహ్‌కు అవిశ్వాసులుగా మారుస్తాను" అని శపథం చేశాడు. అల్లాహ్ ఇబ్లీస్ శపథం విని "కేవలం ధర్మభ్రష్టత్వం చెందినవారే నీ దారికి మళ్ళుతారు. విశ్వాసులు నేను చూపించిన రుజుమార్గాన్ని ఎన్నటికీ వీడరు. నీ మాటలకు భ్రమించి, నా రుజుమార్గాన్ని వీడి ధర్మ భ్రష్టులైన వారినందరినీ నీతోపాటుగా నరకంలో పడవేసి శిక్షిస్తాను" అని అల్లాహ్ ఇబ్లీస్‌ను హెచ్చరించాడు.

## 2:39. యవ్వన దశ (Sin Al Bulugh)

బాల్య దశ దాటి పరిపక్వత (పరిపూర్ణ జ్ఞానం) సాధించే వయస్సుకు చేరుకోవటాన్నే యవ్వనదశ అంటారు. ఈ దశకు చేరుకున్న వ్యక్తిని పెద్ద వ్యక్తి (Adult)గా ఇస్లాం గుర్తిస్తుంది. ఆ వయస్సుకు చేరిన ప్రతి వ్యక్తి చేసే సత్కార్యం, దుష్కార్యాలకు అతడినే బాధ్యుడుగా చేస్తుంది. అయితే యవ్వనదశలోకి ప్రవేశించటం అన్నదానికి ఒక వయస్సు అని నిర్ధారించలేదు.



**యవ్వన దశ లక్షణాలు**

**కాని గుర్తులు, లక్షణాల వల్ల, వ్యక్తి యొక్క యవ్వన దశను గుర్తించవచ్చు. బాలికలకైతే, రుతుస్రావం మొదలగునవి కలిగి, గర్భమును ధరించుటకు యోగ్యురాలయినపుడు, బాలలైతే శారీరకంగా ఎదిగి 15 సంవత్సరాల వయస్సుకు చేరినప్పుడుగాని వారు యవ్వన దశకు చేరుకున్నారని పరిగణించవచ్చు.**

## 2:40. తమీజ్ - సంస్కారం (Sin At Tamyiz)

మంచీ-చెడు, సంస్కారం, మర్యాద మొదలగు రెండింటి మధ్య తేడాను గుర్తించగల వయస్సునే బాల్యదశ అంటారు. తన భర్త నుండి విడాకులు తీసుకున్న ఒక స్త్రీ, ఆ భర్త ద్వారా తనకు కలిగిన సంతానాన్ని తన వద్ద ఉంచుకొనటానికి ఇస్లామీయ చట్టం నిర్దేశించిన వయస్సు. ఈ నిర్ధారిత వయస్సు వ్యక్తి వ్యక్తికీ వివిధంగా ఉండవచ్చు. పెద్దవారి సహాయం లేకుండా తన అవసరాలన్నీ తానే తీర్చుకోగలగటం, అనగా స్నానం చేయటం, బట్టలు ధరించటం, ఆహారం తీసుకోవటం, శుభ్రతను పాటించటం మొదలగునవి స్వయముగా ఆచరించగల వయస్సుకు చేరుకునేటంత వరకూ - విడాకులు పొందిన స్త్రీ తన సంతానాన్ని తన వద్దే ఉంచుకొనవచ్చును. అబూహనీఫా గారి ఉద్దేశం ప్రకారం, బాలురకు ఏడేండ్లుగా, బాలికలకు తొమ్మిది ఏండ్లుగా భావించబడింది. బాలికలకు ఎక్కువ వయస్సు వరకు అనగా తొమ్మిది ఏండ్ల వరకూ, తన తల్లితో పాటే ఉండటానికి ఎందుకు అనుమతించారంటే, ఆ బాలిక తన తల్లి

https://teluguislam.net

వద్ద నుండి స్త్రీల అలవాట్లు, వారి అవసరాలు మొదలగు వాటిలో సరియైన శిక్షణ పొందటానికే.

## 2:41. నిషిద్ధ బాంధవ్యాలు (Mahram)

"మహ్‌రమ్" అన్న అరబ్బీ పదానికి, 'నిషిద్ధ లేక గౌరవప్రద బాంధవ్యాలు' అని అర్థం. ఒక స్త్రీ ఎటువంటి పరిస్థితులలోనూ తన తండ్రిని గానీ, లేక తన సోదరుని కానీ వివాహం చేసుకోరాదు. అవి నిషిద్ధ బాంధవ్యాలు.

### ఈ వివాహాలు ధర్మసమ్మతమే

ఇస్లాం ధర్మ సూత్రాల ప్రకారం "బావ" (అనగా సోదరి భర్త)ది నిషిద్ధ బాంధవ్యంకాదు. సోదరి మరణానంతరం లేక వారిరు వురూ విడాకులు పొందిన అనంతరం ఏ స్త్రీ అయినా తన సోదరి భర్త (బావ)ను వివాహమాడవచ్చు. అలాగే ఏ పురుషు డైనా తన భార్య సోదరిని తన భార్య మరణానంతరం కాని, విడాకుల తర్వాత గాని వివాహమాడవచ్చు. తన సోదరుని మరణా నంతరం కాని విడాకులు తీసుకొన్న తర్వాత గాని - సోదరుని భార్యను కూడా ఏ పురుషుడైనా వివాహమాడవచ్చు. ఇవి నిషిద్ధ బాంధవ్యాలు కావు.



# CHAPTER - 3

# ఇస్లామీయ

# భావ వ్యక్తీకరణ పదాలు - వాక్యములు

# ISLAMIC EXPRESSIONS

https://teluguislam.net

ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించియున్న ముస్లిములు తమ చిన్నతనం నుండే, తమ దైనందిన జీవితములో తమ భావవ్యక్తీకరణకు కొన్ని నిర్ణీత పదములు, వాక్య సముదాయాలు ఉపయోగిస్తుంటారు. ఈ నిర్ణీత భావ వ్యక్తీకరణ పదాలు, వాక్యములు, పవిత్ర గ్రంథం ఖుర్ఆన్ నుండి మరియు సున్నత్ గ్రంథముల నుండి సేకరించబడినవి. ప్రపంచంలోని ముస్లిములందరూ తమ జాతి, దేశము, తెగ, భాషా భేదములకు అతీతంగా వారు ఎక్కడ ఉన్నా తమ భావవ్యక్తీకరణకు ఒకే రకమైన - ఇవే పదాలు, వాక్యములు ఉపయోగిస్తారు.

దీనివల్ల అరేబియా దేశం మక్కాలో నివశిస్తున్న అరబ్‌లు తమ మాతృ దేశాన్ని వదలి ప్రపంచంలోని ఏ ప్రాంతముకైననూ వెళ్ళినపుడు తమ ప్రత్యేక భావవ్యక్తీకరణ పదాలు, వాక్యములు వాడటం ద్వారా లేక వినటం, మాట్లాడటం ద్వారా, అక్కడి స్థానిక ముస్లిములతో కలివిడిగా కలసిపోతారు. కొత్త ప్రాంతముకు వచ్చామన్న భావం ఏమాత్రం వారిలో ఏర్పడదు. ధర్మ సంబంధపరంగా తాము నిత్యం ఉపయోగించే భావవ్యక్తీకరణ పదాలు, వాక్యాలే వాడటంలో లేక అర్థం చేసుకోవటంలో వారికి ఎటువంటి ఇబ్బందీ తలెత్తదు. ఎందుకంటే ప్రపంచంలోని ముస్లిములు అందరూ ఇవే మాటలు మాట్లాడతారు కాబట్టి.

ఇస్లామీయ నిర్దేశిత భావ వ్యక్తీకరణ పదాలు, వాక్యములు యధేచ్ఛగా తమ సంభాషణలలో, వ్రాత పూర్వకమైన వాటిలో ముస్లిములు ఉపయోగిస్తుంటారు. ఈ పదాలను, వాక్యములను తమ సంభాషణలలో విరివిగా ఉపయోగించటం ద్వారా ముస్లిములు తమ ధర్మం (ఇస్లాం) గొప్పదనాన్ని, ఇస్లాం బోధనలను, ఔన్నత్యాన్ని ఎల్లప్పుడూ స్మరించుకుంటారు. ముస్లిములు చాలా సులభంగా తమ భావ వ్యక్తీకరణలను ఈ చిన్న చిన్న



## ఒకరినొకరు అర్థం చేసుకోవటానికి

ఒకరి భాష మరొకరికి పూర్తిగా అర్థమయినపుడే ఒకరిపై మరొకరికి మంచి అవగాహన ఏర్పడుతుంది. ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకోవటానికి, ఒకరినొకరు స్నేహపూర్వకంగా పలకరించుకోవటానికి, గౌరవించుకోవడానికి వీలవుతుంది. ఇస్లామీయ భావవ్యక్తీకరణ పదాలు కొన్నిటిని ఇక్కడ వివరించడం జరిగింది.

పదాలు వాడటం ద్వారా చేయగలుగుతారు. ఈ నిర్దేశిత భావ వ్యక్తీకరణ పదాలు వాడకుండా ఎదుటి వారికి తమ ఉద్దేశం తెలియజేయాలంటే చాలా వాక్యముల సముదాయము వాడవలసి వస్తుంది. కొన్ని మాటలకు అనువాద (తర్జుమా) పదాలు కూడా లేవు. అంటే ఒక ముస్లిం ఎదుటి వ్యక్తికి కొన్ని వాక్యముల ద్వారా తెలియజేయాలనుకొన్న భావవ్యక్తీకరణ, ఇస్లాం నిర్దేశిత భావ వ్యక్తీకరణ పదాల్లో కేవలం ఒక్క పదం ఉపయోగించటం ద్వారా చేయగలడన్నమాట.

అయితే ముస్లిములతో సహజీవనం చేస్తున్న ముస్లిమేతరులు కొన్ని సందర్భాలలో ముస్లిములు తరచుగా వాడే ఈ మాటల అర్థాలు తెలుసుకోవటానికి చాలా ఇబ్బంది పడతారు. చాలా సందర్భాల్లో సరియైన అవగాహన లేనందువల్ల ఇరువురి సంభాషణల్లో అంతరాయం ఏర్పడుతుంది.

కాబట్టి, ముస్లిమేతరులకు - ముస్లిములు తరచుగా వాడే ఈ మాటల అర్థాలు, సులభమైన భాషలో వారికి అర్థమయ్యే రీతిలో ఈ పుస్తకంలో వివరించటం జరిగింది.

https://teluguislam.net

## 3:1. అవూజుబిల్లాహి మినష్షయితా నిర్రజీమ్ (శాపగ్రస్తు డైన షైతాన్ బారి నుండి నేను అల్లాహ్ శరణు వేడుకుంటున్నాను)

ముస్లిములు కొన్ని ప్రత్యేక పనులు ప్రారంభించే ముందు - ఖుర్ఆన్ చదవటం ఆరంభించక ముందు, మాట్లాడే ముందు, ఏదైనా అర్థించే ముందు, స్నానం చేసే ముందు, స్నానాల గదిలోనికి వెళ్ళే ముందు, మరి తమ దైనందిన కార్యక్రమములు ఏవైనా ఆచరించే ముందు

### షైతాన్ దైవదూత కాడు

**అన్ని దుష్ట కార్యములకు, చెడు తలంపులకు మూలాధారం షైతాన్ (Satan). ఇతడు ఎల్లప్పుడూ మానవులను ప్రలోభపెట్టి చెడు మార్గం వైపు, చెడు కార్యముల వైపు మరలిస్తుంటాడు. అల్లాహ్‌చే సృష్టింపబడ్డ ప్రాణికోటిలో ఒకరైన 'జిన్ను' జాతికే చెందినవాడు ఈ షైతాన్. ఇతడు దైవదూత కాడు. ఖుర్ఆన్‌లో ఇతడి గురించి స్పష్టంగా వివరంగా ప్రస్తావించబడింది. షైతాన్ బహిష్కరింప బడిన ఒక దైవదూతయే అన్న అభిప్రాయాన్ని ఇస్లాం నిర్ద్వం ద్వంగా ఖండిస్తున్నది.**

"అవూజు బిల్లాహి మినష్షయితా నిర్రజీమ్" అనే భావ వ్యక్తీకరణ పదం తప్పకుండా ఉచ్చరిస్తారు. లేదా మనసులో అయినా స్మరించుకుంటారు. దీనికి అర్థం, "నేను అల్లాహ్‌ను, షైతాన్ చెడు కార్యముల నుండి రక్షించ మని వేడుకొంటున్నాను" అని.

## 3:2. బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ (అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభం)

ప్రతి ముస్లిము ఖుర్ఆన్‌ను చదవటానికి ముందుగా "బిస్మిల్లా



### శుభారంభం

**ముస్లిములు ఏ పని ప్రారంభించే ముందు అయినా ఈ పదాన్ని లేక వాక్యాన్ని ఉచ్చరించి లేక స్మరించుకొని మాత్రమే మొదలు పెడతారు. దీని అర్థం "అనంత కరుణామయుడు, అపార కృపా శీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను" అని.**

హిర్రహ్మా నిర్రహీమ్" అనే భావవ్యక్తీకరణ వాక్యమును తప్పకుండా స్మరించుకొని మొదలుపెడతాడు. "అవూజు బిల్లాహి మినష్షయితా నిర్రజీమ్" అనే ఖుర్ఆన్ వాక్యమును ముందుగా చదివి, వెంటనే "బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్" అని స్మరించుకొని చదవటం లేక వ్రాయటం ఆరంభిస్తాడు.

## 3:3. అల్‌హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ (స్తోత్రాలన్నీ సకల లోక ప్రభువైన అల్లాహ్‌కే)

ముస్లిములు ఖుర్ఆన్‌లోని "అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్" అనే వాక్యాన్ని ప్రతి రోజూ ఎన్నోసార్లు ఉచ్చరిస్తారు. కేవలము నమాజు లలోనే కాక, తాము చేసే ప్రతి దైనందిన కార్యక్రమము ప్రారంభించే ముందు ఖుర్ఆన్‌లోని ఈ వాక్యాన్ని మరల మరల స్మరించుకుంటారు. దీని అర్థం, "సమస్త లోకాలకు ప్రభువు అయిన అల్లాహ్‌కే సకల విధాల ప్రశంసలు శోభిస్తాయి" అని.

ముస్లిములు ఏ పనైనా ప్రారంభించే ముందు తప్పకుండా అల్లాహ్‌ను ఘనంగా కీర్తించి మాత్రమే మొదలుపెడతారు. తాను ఆరంభించిన కార్యం పూర్తి కాగానే ప్రతి ముస్లిము, తన అపార కరుణా కటాక్షాలు ప్రసాదించి, తన కార్యం పూర్తి కావటానికి తోడ్పడిన అల్లాహ్‌కు కృతజ్ఞ తలు తెల్పుకుంటాడు. నిరంతరమూ తనను ఆశీర్వదిస్తూ, రక్షిస్తున్న సర్వోన్నతుడైన అల్లాహ్‌కు ప్రతి ముస్లిము విధేయుడయి ఉంటాడు.

https://teluguislam.net

ఇస్లామ్ నిర్దేశించిన ఈ భావ వ్యక్తీకరణ వాక్యము ద్వారా ఒక ముస్లిమ్ సర్వలోక సృష్టికర్త అయిన అల్లాహ్‌ను కీర్తిస్తూ, ఆయనకు తన కృతజ్ఞతలు, భక్తి, గౌరవాలు, విశ్వాసం తెల్పుకుంటూ ఆయనను స్మరించుకుంటాడు.

## 3:4. "లా ఇలాహ ఇల్లల్లాహ్" (అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యుడు లేడు)

**"లా ఇలాహ ఇల్లల్లాహ్"**– ఖుర్‌ఆన్‌లోని ఈ భావ వ్యక్తీకరణ వాక్యం ఇస్లాంలో చాలా ప్రాముఖ్యం గలది. ఒక వ్యక్తి ముస్లిముగా పరిగణించబడాలంటే అతడు తప్పక పై వాక్యమునందు అచంచల విశ్వాసము కలిగివుండాలి. ఇస్లాం ధర్మంలో ఇది మొట్టమొదటి మూలస్తంభం. ఎంతో పవిత్రమైన ఈ వాక్యానికి అర్థం "అల్లాహ్ తప్ప వేరే దేవుళ్ళు లేరు" (వేరెవ్వరూ ప్రార్థనకు అర్హులు లేరు – అల్లాహ్ తప్ప).

ఇస్లాం ధర్మ నిర్మాణంలోని మొట్టమొదటి మూల స్తంభం – **"లా ఇలాహ ఇల్లల్లాహ్"** అన్న వాక్యంలో రెండవ భాగం **"ముహమ్మదుర్ రసూలుల్లాహ్"** (ముహమ్మద్ అల్లాహ్ యొక్క సందేశహరుడు) అనగా పూర్తి వాక్యం **"లా ఇలాహ ఇల్లల్లాహు, ముహమ్మదుర్ రసూలుల్లాహ్"** (అల్లాహ్ తప్ప ప్రార్థనకు అర్హులు వేరెవ్వరూ లేరు మరియు ముహమ్మద్ అల్లాహ్ యొక్క సందేశహరుడు).

## 3:5. ముహమ్మదుర్ రసూలుల్లాహ్ (ముహమ్మద్ -స- అల్లాహ్ యొక్క సందేశహరులు)

ఇస్లాం ధర్మ నిర్మాణంలోని మొట్టమొదటి మూల స్తంభములోని రెండవ భాగం ఇది. **"ముహమ్మదుర్ రసూలుల్లాహ్"** అంటే ముహమ్మద్ అల్లాహ్ యొక్క సందేశహరులు అని భావం.

ఇస్లాం ధర్మ నిర్మాణంలోని మొట్టమొదటి మూల స్తంభములోని



**ఇస్లామీయ నినాదం**

**ప్రతి ముస్లిము ఈ వాక్యాన్ని – ప్రతి రోజూ అనేకసార్లు స్మరించుకుంటాడు.**

**"లా ఇలాహ ఇల్లల్లాహ్ – ముహమ్మదుర్ రసూలుల్లాహ్"**

**అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త.**

మొదటి భాగం **"లా ఇలాహ ఇల్లల్లాహ్"** (అల్లాహ్ తప్ప వేరెవ్వరూ ప్రార్థనకు అర్హులు లేరు).

ఈ రెండవ భాగానికి అర్థం, విశ్వమానవాళి వద్దకు అల్లాహ్ ద్వారా పంపబడిన చిట్టచివరి దైవప్రవక్త, అంతిమ దైవ సందేశహరుడు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్). అల్లాహ్ ద్వారా విశ్వ మానవుల కొరకు పంపబడిన గత ప్రవక్తల బోధనలను, సందేశములను ధృవపర్చటానికి, వాటిని తిరిగి మననం చేయించటానికి, మానవాళిని రుజుమార్గంలోనికి నడిపించటానికి వచ్చిన అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం).

### 3:6. అల్లాహు అక్బర్ (అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు)

ముస్లిములు–ప్రతి రోజూ ఎక్కువగా "అల్లాహు అక్బర్" అనే మాట ద్వారా తమ భావాన్ని వ్యక్తీకరిస్తుంటారు. నమాజు కొరకు పిలుపు అనగా "అజాన్"లో, ఏదైనా సంతోషకరమైన వార్త విన్నప్పుడు లేక ఏవైనా బోధనలు, సూచనలు విని వాటికి తమ అంగీకారం తెల్పుటకు, జంతువులను వధించునపుడు, ఎవరైనా బోధకుడిని పొగడదలచినపుడు మొదలగు సందర్భాలలో ముస్లిములు చాలా ఎక్కువసార్లు **"అల్లాహు అక్బర్"** అనే నిర్దేశిత భావవ్యక్తీకరణ పదాన్ని వాడతారు.

https://teluguislam.net

### అల్లాహ్ అందరికంటే గొప్పవాడు

ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి ఉన్న ముస్లిం సముదాయంలో "అల్లాహు అక్బర్" అనేమాట, ఇతర మాటలకంటే ఎక్కువగా వాడబడుతుంది. "అల్లాహు అక్బర్" అనే మాటకు అర్థం, అల్లాహ్ సర్వశ్రేష్టుడు, అల్లాహ్ సర్వోన్నతుడు, అల్లాహ్ చాలా గొప్పవాడు అని. ముస్లిములు తమ జీవితంలో ఎదురయ్యే ప్రతి సంఘటన లోనూ, తమ దైనందిన కార్యక్రమాలలోనూ అల్లాహ్‌ను కీర్తిస్తుంటారు. అందుకే వారు "అల్లాహు అక్బర్" అన్న పదాన్ని విరివిగా ఉచ్ఛరిస్తారు.

## 3:7. అల్లాహ్ సుబ్‌హానహు వ తాలా (పరమ పవిత్రుడు, పరమోన్నతుడైన అల్లాహ్)

ముస్లిములు అల్లాహ్ పేరు పలికేటపుడు మరియు అల్లాహ్ పేరు వ్రాసేటప్పుడు "అల్లాహ్ సుబ్‌హానహు వతాలా" అనే భావవ్యక్తీకరణ పదంతో కలిపి వాడతారు.

అల్లాహ్ సుబ్‌హానహు వతాలా (సు.తా) అన్న పదానికి అర్థం "అల్లాహ్ పరమ పవిత్రుడు. ఆయనకు భాగస్వాములు ఎవరూ లేరు. ఆయన కుమారులెవరూ లేరు."

సర్వోన్నతుడు, మహా శక్తిమంతుడూ, సర్వలోక సృష్టికర్త, సర్వసృష్టి పాలకుడూ, సర్వ సృష్టిరాసి ఉపాధి ప్రదాత అయిన "అల్లాహ్"యే ఏకైక దేవుడు (God) అనీ, ఆయన తప్ప వేరెవరూ ప్రార్థనకు అర్హులు లేరనీ ముస్లిములు మనస్ఫూర్తిగా విశ్వసిస్తారు. ఆయనకు భాగస్వాములు గాని, సహాయకులుగాని, సంతానంగాని లేరని నమ్ముతారు.



### గౌరవ నామాలు

జుల్ జలాలి వల్ ఇక్రామ్ (మహా ఘనత గలవాడు, అత్యంత గౌరవ నీయుడు).
అల్ ఖబీర్ (సర్వ విషయములు తెలిసిన మహా జ్ఞాన సంపన్నుడు).
అస్ సలామ్ (సమస్త ఆపదల నుండి కాపాడి శాంతిని ప్రసాదించే వాడు).
అల్ అజీజ్ (అందరికంటే అధికుడు, ప్రియమైనవాడు).
అల్ కరీమ్ (కోరకుండానే అన్నీ ప్రసాదించేవాడు).
అల్ గఫ్ఫార్ (పాపాలను క్షమించేవాడు).

కొన్ని సందర్భాలలో అల్లాహ్ పేరు ఉచ్ఛరించవలసి వచ్చినపుడు, మరియు వ్రాయవలసి వచ్చినపుడు ముస్లిములు ఇంకొన్ని భావవ్యక్తీకరణ పదాలు కూడా వాడుతుంటారు. వాటిలో కొన్ని ఇక్కడ ఉదహరించటం జరిగింది.

https://teluguislam.net

### 3:9. సల్లల్లాహు అలైహి వ సల్లమ్ (ఆయనపై శాంతికారుణ్యాలు వర్షించు గాక)

ముస్లిములు ప్రవక్త ముహమ్మద్ గారి పేరు ప్రస్తావించేటప్పుడు, లేక వ్రాసేటపుడు వారి పేరుతో **సల్లల్లాహు అలైహి వ సల్లమ్** అని కలిపి ప్రస్తావిస్తారు లేక వ్రాస్తారు. "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్" అనే భావ వ్యక్తీకరణ పదాలు వాడతారు. దీనికి అర్థం "అల్లాహ్ ఆయన మీద శాంతి మరియు కరుణా కటాక్షాలు కురిపించుగాక!"

**పది పుణ్యాలు**

**పవిత్ర గ్రంథం ఖుర్ఆన్‌లో అల్లాహ్ స్వయముగా ఈ విషయం తెలిపాడు. ముస్లిములు తమ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్)ను గౌరవిస్తూ ఒక్కసారి పైవిధంగా భావవ్యక్తీకరణ చేస్తే అల్లాహ్ వారికి పది (10) పుణ్యాలు చేసిన ప్రతిఫలం ప్రసాదిస్తాడు అని ముస్లిములకు బోధించటం జరిగింది.**

కొంతమంది ముస్లిములు తమ భావాన్ని ఇలా కూడా పలుకుతారు. "అలైహిస్సలాతు వ స్సలామ్" ఈ పదానికి అర్థం, "ప్రవక్త ముహమ్మద్ గారికి అల్లాహ్ తన అనుగ్రహం, శాంతి ప్రసాదించుగాక!"

### 3:9:1. అలైహిస్సలాం (ఆయనపై అల్లాహ్‌శాంతి కలుగుగాక)

ముస్లిములు ఇతర ప్రవక్తలు, ప్రవక్త ఇబ్రాహీమ్, ప్రవక్త మూసా, ప్రవక్త ఈసా మొదలగు వారి పేర్లు ప్రస్తావించవలసి వచ్చినా లేక వ్రాయవలసి వచ్చినా ప్రవక్త పేరుతో పాటుగా "అలైహిస్సలాం" అని కలిపి ప్రస్తావిస్తారు. ఉదా : ఇబ్రాహీం అలైహిస్సలాం.

"అలైహిస్సలాం" అన్న భావ వ్యక్తీకరణ పదానికి "అల్లాహ్ ఆయన మీద శాంతి కురిపించుగాక!" అని అర్థం. ముస్లిములు ప్రవక్తలందరినీ సమానంగా గౌరవిస్తారు. వారిలో భేదభావం చూపరు.



### 3:10. రజియల్లాహు అన్‌హు (అల్లాహ్ ఆయన పట్ల ప్రసన్నుడగుగాక!)

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి సహచరుల గురించి ప్రస్తావించవలసి వచ్చినపుడు లేక వారి పేర్లు వ్రాయవలసి వచ్చినపుడు ముస్లిములు-సహచరుని పేరు తర్వాత "రజియల్లాహు అన్‌హు" అనే భావాన్ని వ్యక్తపరుస్తారు. ఉదా: ప్రవక్తగారి సహచరుని పేరు, ఉమర్. ముస్లిములు ఆయన పేరు పలకవలసి వచ్చినప్పుడు "ఉమర్ రజియల్లాహు అన్‌హు" అని కలిపి పలుకుతారు. వ్రాసేటప్పుడు ఇదే మాటను పొడి అక్షరాలలో "రజి" లేక "ర" అని వ్రాస్తారు. ఈ భావ వ్యక్తీకరణ పదానికి అర్థం "అల్లాహ్ ఆయన పట్ల ప్రసన్నుడగుగాక" అని.

ఇస్లాం వ్యాప్తికోసం, ఇస్లాం ధర్మబోధనలను విశ్వవ్యాప్తంగా అందించటం కోసం, ఇస్లాం విజయం కోసం అహర్నిశలూ పాటుబడ్డ మహానుభావులను, నాయకులను మొదలగువారిని గౌరవించమని ముస్లిములను ఆదేశించటం జరిగింది. ముస్లిములకు నాయకత్వం వహించి ఎన్నో త్యాగాలు చేసి ఎన్నో కష్టాలకు ఓర్చి తమ అమూల్య సేవలతో ఇస్లాం వ్యాప్తికి పాటుబడ్డ అటువంటి మహానుభావులకు ముస్లి ములు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలనీ స్పష్టముగా ఆదేశించడం జరిగింది. కాబట్టి ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి సహచరుల పేర్లు ప్రస్తావించినపుడు గానీ లేక వారి పేర్లు వ్రాసేటపుడుగానీ, "రజియల్లాహు అన్‌హు" అనే భావాన్ని ఉపయోగించవలసి నదిగా ముస్లిములకు సూచించడం జరిగింది. ప్రవక్తగారి సహచరులలో స్త్రీల పేర్లు ప్రస్తావించేటప్పుడు **"రజియల్లాహు అన్‌హా"** అని కలిపి ప్రస్తావిస్తారు. ఈ మాటకు అర్థం, "అల్లాహ్ ఆమె పట్ల ప్రసన్నుడగుగాక!" అని.

https://teluguislam.net

**3:11. అస్సలాము అలైకుం (మీపై అల్లాహ్‌శాంతి కలుగుగాక!)**

విశ్వ మానవాళికి శాంతి, శుభాలు కలగాలనీ ఆశిస్తూ ముస్లిములు స్నేహపూర్వకంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ భావాన్ని వ్యక్తపరుస్తారు. ఈ భావాన్నే ఇలా కూడా వ్యక్తీకరించవచ్చు. **"అస్సలాము అలైకుం వ రహ్మాతుల్లాహ్"**-దీనికి అర్థం, "మీపై అల్లాహ్ శాంతికరుణలు వర్షించును గాక!" అని.

**ప్రేమైక పలకరింత**

**ఒక ముస్లిము మరొక ముస్లిమ్‌ను కలిసినపుడు "అస్సలాము అలైకుం" అనే భావాన్ని వ్యక్తీకరిస్తూ పలకరిస్తారు. ఇలా పలకరించటం ద్వారా ఎదుటి వ్యక్తికి శాంతి, సంతోషాలు కలగాలనీ ఆశిస్తారు. "అస్సలాము అలైకుం" అనే అరబ్బీ పదానికి అర్థం, "మీకు శాంతి కలుగుగాక" అని.**

"అస్సలాము అలైకుం వ రహ్మాతుల్లాహి వ బరకాతుహు" - ఈ వాక్యానికి అర్థం, "అల్లాహ్ నీకు శాంతి కరుణాకటాక్షాలు ప్రసాదించి ఆశీర్వదించుగాక!" అని.

**3:12. వ అలైకుముస్సలామ్ (మీపై కూడా శాంతికలుగు గాక!)**

తమకు **"అస్సలాము అలైకుం"** అని స్నేహపూర్వకంగా అభివాదం చేసిన వ్యక్తికి ముస్లిములు **"వ అలైకుముస్సలామ్"** అని ప్రత్యభివాదం చేస్తారు. అనగా జవాబు ఇస్తారు. ఎవరైనా ఒక వ్యక్తి శాంతి, శుభాలు కోరుతూ గౌరవంగా, స్నేహపూర్వకంగా అభివాదం చేస్తే, వారికి జవాబుగా, తాము కూడా వారికి శాంతి శ్రేయోశుభాలు కలుగుగాక! అని కోరుకుంటూ ముస్లిములు ప్రత్యభివాదం చేస్తారు. **"వ అలైకుముస్సలామ్"** అనే ఈ భావ వ్యక్తీకరణ పదానికి అర్థం, "మీపై కూడా శాంతి కలుగుగాక!" అని.



ఇదే భావాన్ని ఈ మాటలలో కూడా ముస్లిములు వ్యక్తపరుస్తూ ఉంటారు. **"వ అలైకుముస్సలాం వ రహ్మాతుల్లాహి"** - అర్థం : అల్లాహ్ మీకు కూడా శాంతికరుణలు ప్రసాదించుగాక!

**"వ అలైకుముస్సలామ్ వ రహ్మాతుల్లాహి వ బరకాతుహు"** అర్థం : అల్లాహ్ మీకు కూడా శాంతి, కరుణాకటాక్షాలు, శుభాలు ప్రసాదించి ఆశీర్వదించుగాక!

**3:13. జజాకల్లాహు ఖైరన్ (అల్లాహ్ నీకు మంచి ప్రతిఫలం ఇవ్వాలి!)**

తమకు ఏదైనా ఉపకారం చేసిన వ్యక్తికి కృతజ్ఞతలు తెల్పుకుంటూ, ముస్లిములు గౌరవంగా "జజాకల్లాహు ఖైరన్" అనే భావాన్ని వ్యక్తపరుస్తారు. ఇంగ్లీషులో Thanks లేక తెలుగులో కృతజ్ఞతలు లేక ఉర్దూలో షుక్రియా మొదలగు మాటలకు బదులుగా వాడవలసిన, ఇస్లాం నిర్దేశించిన అరబిక్ భాషా పదమే "జజకల్లాహు ఖైరన్". దీనికి అర్థం: "నీవు చేసిన ఈ మంచి పనికి (సహాయానికి) అల్లాహ్ నీకు ఉత్తమ ప్రతిఫలం ప్రసాదించుగాక."

**సహాయం చేసిన వారికోసం ప్రార్థన**

**తమకు సహాయం చేసిన వ్యక్తికి లేక వ్యక్తులకూ తిరిగి సహాయం చేసే అవకాశం మానవులకు తిరిగి లభించవచ్చు లేక లభించక పోవచ్చు. కాబట్టి మానవులమైన మనం ఎవరి ద్వారానైనా ఏదైనా సహాయం పొందితే ఆ సహాయం (మంచిపని) చేసిన వ్యక్తికీ మంచి ప్రతిఫలాన్ని ప్రసాదించమని సర్వోన్నతుడైన అల్లాహ్‌ను ప్రార్థించటం ఉత్తమం అని ఇస్లాం ముస్లిములకు బోధిస్తున్నది.**

https://teluguislam.net

## 3:14. ఇన్షాఅల్లాహ్ (అల్లాహ్ తలిస్తే)

భవిష్యత్తులో చేయబోయే ఏదైనా కార్యం గురించి ఆలోచన చేస్తున్నప్పుడు, ఏదైనా వాగ్దానం చేసేటప్పుడు, తీర్మానాలు చేసేటప్పుడు ముస్లిములు "అల్లాహ్ తలిస్తే అలా చేస్తాం, అల్లాహ్ ఇష్ట ప్రకారమే జరుగుతుంది" అన్న భావం వ్యక్తీకరిస్తారు.

ముస్లిములు ఏ విషయములోనైనా తాము చేయగలిగినంత మేరకు శాయశక్తులా ప్రయత్నించి బాగా కష్టపడి ఆ పని పూర్తి చేయటానికి ప్రయత్నించాలి. అల్లాహ్ యెడల విశ్వాసం ప్రదర్శించాలి. ఫలితం అల్లాహ్ నిర్ణయానికి వదలివేయాలి. సర్వజ్ఞాని అయిన అల్లాహ్ తలచినట్లుగానే ఫలితం ఉంటుంది.

**అల్లాహ్ తలిస్తే**

**అందుకే ముస్లిములు, భవిష్యత్తులో తాము చేయబోయే ఏ కార్యమునైనా "చేస్తాము" అని చెప్పేటప్పుడు ముందుగా ఖుర్ఆన్ నిర్దేశించిన అరబిక్ పదం "ఇన్షాఅల్లాహ్" వాడతారు. దీనికి అర్థం, "అల్లాహ్ చిత్తమైతే, అల్లాహ్‌కు ఇష్టమైతే" అని.**

## 3:15. మాషాఅల్లాహ్ (అల్లాహ్ కోరినది)

ముస్లిములు ఎప్పుడైనా ఆనంద ఉద్వేగాలకు, ఆశ్చర్యానికి లోనయినపుడు ఇస్లాం నిర్దేశిత భావ వ్యక్తీకరణ పదం "మాషాఅల్లాహ్" వాడతారు. తమ సంతోషాన్ని, ఆనందోత్సాహాలను, సంభ్రమాశ్చర్యాల్ని బహిర్గతం చేసేందుకు ఈ పదాన్ని ఉపయోగిస్తారు. "మాషాఅల్లాహ్" అనే అరబిక్ పదానికి అర్థం, "అల్లాహ్ తలచినట్లుగానే" లేక "అల్లాహ్ తాను ఏమి ప్రసాదించాలనుకొన్నాడో అదే ఇస్తాడు" అని.



అందువల్లనే, ముస్లిములు, భవంతి, ఇల్లు, ఆఫీసు మొదలగు కట్టడములు నిర్మించినపుడు, మెయిన్‌గేటు వద్ద, గోడమీద "మాషా అల్లాహ్" అనే బోర్డు వ్రేలాడదీస్తారు. అల్లాహ్ తాను తలచిన విధంగానే ఎవరి కోసం ఇవ్వాలో నిర్ణయించుకొని, ఆ విధంగానే ప్రసాదించాడు అన్న భావం వ్యక్తీకరిస్తూ ముస్లిములు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుకుంటారు.

**కేవలం అల్లాహ్ అనుగ్రహంతోనే**

**అల్లాహ్ కరుణా కటాక్షాల వల్ల ఏదైనా లాభం లేక అద్భుతమైన మేలు జరిగినపుడు లేక ఆశీర్వదించబడినపుడు లేక విజయ పథం వైపుగా దూసుకుపోవటానికి, వ్యాపారంలో అనూహ్యంగా లాభాలు ఆర్జించటానికి అల్లాహ్ మార్గం చూపించినపుడు మొదలగు సందర్భాలలో ముస్లిములు కేవలము అల్లాహ్ అనుగ్రహం, కరుణాకటాక్షాల వల్లనే తాము ఉన్నత స్థితికి చేరాము అని భావిస్తూ "మాషా అల్లాహ్" అనే భావం వ్యక్తీకరిస్తారు.**

## 3:16. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ (మనం అల్లాహ్ వారము, ఆయన దగ్గరికి మరలి వెళ్ళవలసినవారము)

ప్రకృతి బీభత్సాలు, భూకంపాలు, వరదలు, తుఫాన్ లాంటి విపత్కర ప్రమాదాలలో నష్టపోయినపుడూ, తమ ప్రియమైన బంధువులు గాని, స్నేహితులు గాని మరణించినపుడూ, తీవ్రంగా నష్టానికి లోనయినపుడు, లేక దోపిడికి గురైనపుడు, వ్యాపారంలో పూర్తిగా దివాళా తీసినటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ఓర్పు వహించాలనీ ఇస్లాం బోధిస్తున్నది. అటువంటి పరిస్థితులు సంభవించినపుడు ముస్లిములు **"ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్"** అనే అరబిక్ భావ వ్యక్తీకరణ పదం ఉపయోగించటం ద్వారా తమ రుజువర్తనను వ్యక్తీకరిస్తారు. ఈ

https://teluguislam.net

మాటకు అర్థం "మనం అల్లాహ్‌కు చెందినవారము, మరల మనం ఆయన వద్దకే వెళ్ళవలసి యున్నది."

కాబట్టి ముస్లిములు తమ బంధువులు, స్నేహితులు ఎవరైనా చనిపోయారనే వార్త విన్న వెంటనే **"ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్"** అని ఉచ్చరిస్తారు.

### ఇచ్చేది ఆయనే, తీసుకునేది ఆయనే

**అల్లాహ్‌యే అన్ని ప్రసాదించేవాడు. ఆయనే తిరిగి తీసుకొనేవాడు అనే ఇస్లాం ధర్మసూత్రాన్ని ముస్లిములు ప్రగాఢంగా విశ్వసిస్తారు. కష్టాలు, నష్టాలు కలిగించటం ద్వారా అల్లాహ్ మనలను పరీక్షిస్తున్నాడు. కాబట్టి ప్రతి ముస్లిమ్ తనను తాను అల్లాహ్‌కు సమర్పించుకోవాలి. అల్లాహ్ తనకు ఏం ప్రసాదించాడో వాటితో తృప్తిపడి నిరంతరమూ ఆయనకు కృతజ్ఞతలు చెల్లించుకుంటూ, విధేయుడిగా మెలగాలి. విపత్కర పరిస్థితులలో, సంక్షోభ, విషమ ఘడియలలో ఏమి పోగొట్టుకున్ననూ, నిరాశ చెందకుండా, ఓర్పు వహించి, అల్లాహ్ పట్ల అధిక విశ్వాసం ప్రకటించవలసినదిగా ఇస్లాం ముస్లిములకు బోధిస్తున్నది.**

**3:17. లా హౌలా వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్ (శక్తిసామర్థ్యాలు అల్లాహ్ తరఫుననే)**

ముస్లిములు తరచుగా ఉపయోగించే ఈ భావవ్యక్తీకరణ పదానికి అర్థం, "మంచి పనులు చేసే శక్తి, చెడు పనుల నుంచి కాపాడుకునే సామర్థ్యం అల్లాహ్ ప్రసాదిస్తేనేగాని ప్రాప్తించదు"అని.

ముస్లిములు ఏదైనా ఆపద లేక ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు గాని, తన వశంలో లేని పరిస్థితులలోకి నెట్టివేయబడినపుడు గాని, తమ



రక్షణ కొరకు **"లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్"** అనే భావం వ్యక్త పరుస్తారు. ముస్లిములు తమను తాము పూర్తిగా అల్లాహ్‌కు సమర్పించుకొని, తమ రక్షణ భారాన్ని అల్లాహ్‌కే వదలివేస్తారు.

**3:18. అస్తగ్‌ఫిరుల్లాహ్ (క్షమాపణకై అల్లాహ్‌ను వేడుకుంటున్నాను)**

ముస్లిములు తమ క్షమాపణ కొరకు అల్లాహ్‌ను అర్థించటానికి "అస్తగ్ ఫిరుల్లాహ్" అనే భావ వ్యక్తీకరణ పదప్రయోగం చేస్తారు. "అస్తగ్‌ఫిరుల్లాహ్" అనే ఈ అరబిక్ పదానికి "క్షమాపణ కొరకు నేను అల్లాహ్‌ను వేడుకొంటున్నాను" అని అర్థం.

కేవలము తమ అజ్ఞానం వల్లనే లేక అమాయకత్వం వల్లనే అటువంటి చెడు కార్యతలంపు కలిగినదనీ, అందువల్ల తమను క్షమించవలసినదిగా అల్లాహ్‌ను మనస్ఫూర్తిగా క్షమాపణ వేడుకోవటానికి **"అస్తగ్‌ఫిరుల్లాహ్"** అనే భావం వ్యక్తీకరిస్తారు. నమాజు ముగించిన తరువాత ముస్లిములు నమాజులో తమకు తెలియకుండా ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే **"అస్తగ్‌ఫిరుల్లాహ్"** అని కనీసము మూడుసార్లు ఉచ్చరించి, తమ పొరపాట్లు క్షమించవలసినదిగా అల్లాహ్‌ను ప్రార్థిస్తారు.

### పశ్చాత్తాప భావం

**తమ దైనందిన కార్యక్రమములలో ముస్లిములు ఈ భావాన్ని చాలా తరుచుగా ఉపయోగిస్తారు. ఇతరులతో సంభాషణ జరిపేటప్పుడు కూడా ఎక్కువగా ఈ పదం ఉపయోగిస్తారు. తెలిసి తెలియక చెడు కార్యములు చేస్తున్నపుడూ, అటువంటివి చేయకుండా తాము నిరోధించబడినపుడు వెంటనే పశ్చాత్తాపంతో అల్లాహ్‌ను క్షమాపణ కోరుకుంటారు.**

https://teluguislam.net

## 3:19. బారకల్లాహ్ (శుభం కలుగుగాక!)

**"బారకల్లాహ్"** అనే ఈ అరబిక్ పదానికి అర్థం, "అల్లాహ్ నీపై శుభాన్ని అవతరింపజేయుగాక!"

ముస్లిములు తమకు ఏదైనా సహాయం చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుకోవటానికి చాలా రకాలైన పద ప్రయోగాలు చేస్తారు. అందులో ఒకటి, "బారకల్లాహ్". ఈ పద ప్రయోగం ద్వారా ముస్లిములు తమకు సహాయం చేసినవారికి కృతజ్ఞతలు చెల్లించటానికి, తమ అభివందనలను, తమ గౌరవమర్యాదలు ప్రదర్శించటానికి ఈ పదాన్ని వాడతారు.

## 3:20. ఆమీన్ (తథాస్తు)

ముస్లిములు తరుచుగా ఉపయోగించే మరొక భావ వ్యక్తీకరణ పదం **"ఆమీన్".** "ఆమీన్" అనే అరబిక్ పదానికి "అల్లాహ్ ఆమోదించుగాక" అని అర్థం.

ఇమాంగారు నమాజు చేయించేటపుడు **"సూరె ఫాతిహా"** ముగింపులో 'ఆమీన్' అంటారు. వెంటనే ఆయన వెనుక నిలబడి నమాజుచేస్తున్న ముస్లిములు కూడా "ఆమీన్" అని ఉచ్చరిస్తారు.

ఎవరైనా ముస్లిములు – అల్లాహ్‌ను వేడుకుంటూ ఏదైనా విషయము గురించి కోరుకున్నప్పుడు, సమీపములో ఉన్న ముస్లిములు "ఆమీన్" అని పలుకుతారు. అంటే "అల్లాహ్ నెరవేర్చుగాక! అట్లే అగుగాక" అని భావం.

https://teluguislam.net

# Introducing Islam (Telugu)



నేడు ప్రపంచంలో అత్యధిక మంది ప్రజలకు ఏ విషయంలో అతి ఎక్కువగా అపోహలు ఉన్నాయి? అని అడిగితే, “ఇస్లాం మరియు ముస్లింల గురించి” అని సమాధానం వస్తుంది. మరి ఆ అపోహలు, అపార్థాలు కూడా చాలా చిన్నవి. వాటిని దూరం చేయటానికి పెద్ద పెద్ద గ్రంథాలు రాయవలసిన అవసరం లేదు. ఒక చిన్న పని చేస్తే చాలు, ముస్లింలు తరచూ తమ సంభాషణల్లో వ్యవహరించే భావ వ్యక్తీకరణ పదాల, వాక్యాల అర్థాన్ని, పరమార్థాన్ని క్షుణ్ణంగా వివరించాలి. అంతే వారి అపోహలు, అపార్థాలు వాటంతట అవే తొలగిపోతాయి. పైగా ఇస్లాం ధర్మం పట్ల అభిమానమూ జనిస్తుంది. ఆ విధంగా ముస్లింలకు - ముస్లిమేతరులకు మధ్య పరస్పర అవగాహనాపూరిత వాతావరణాన్ని ఏర్పరచటానికి, ముస్లింలకు, ముస్లిమేతర సోదరులకు ఇరువురికి ఇస్లాం ధర్మ సత్యతను బోధించటానికి రూపొందించినదే ఈ చిరు పుస్తకం.

https://teluguislam.net